తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-8-2017 బుధవారం సంపుటి :23 సంచిక : 203 పేజీలు :12 వెల : 5.00

తలాక్ రాజ్యాంగ విరుద్ధం





సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు

ముస్లిం మహిళల ప్రాథమిక హక్కులను అది కాలరాస్తున్నదని వ్యాఖ్య

6 నెలల్లో కేంద్రం తగిన చట్టం రూపొందించాలని ఆదేశం

ఐదుగురు జడ్జిల ధర్మాసనంలో భిన్నాభిప్రాయాలు.. తలాక్‌కు ముగ్గురు వ్యతిరేకం.. ఇద్దరు అనుకూలం

న్యూఢిల్లీ, అగస్టు 22: దేశంలో ట్రిపుల్ తలాక్ పేరుతో ముస్లిం మైనార్టీ వర్గాలలో జరుగుతున్న విడాకుల పద్ధతిని నిలిపివేస్తున్నట్లు సుప్రీం ధర్మాసనం ప్రకటించింది. తలాక్ వ్యవహారంపై వివిధ స్వచ్ఛంధ సంస్థలు, ముస్లిం మహిళలు దాఖలు చేసిన పిటీషన్లపై మంగళవారం విచారణ ప్రారంభించిన ఛీఫ్ జస్టిస్ ఖేహాన్ ≫2



పళనికి మళ్లీ పరీక్ష!

తమిళ రాజకీయం కొత్త మలుపు

19 మంది ఎమ్మెల్యేలతో గవర్నర్ విద్యాసాగర్‌ను కలిసిన దినకరన్

పళని సర్కార్‌కు మద్దతు ఉపసంహారణ

చక్రం తిప్పుతున్న విపక్షనేత స్టాలిన్

దినకరన్ ఎమ్మెల్యేలు 'క్యాంప్'కు తరలింపు

ముసలం తెచ్చిన పన్నీర్, పళని మైత్రి!





చెన్నై, అగస్టు 22: అన్నాడిఎంకెలోని విలీన ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందనుకున్న తరుణంలో ఆ పార్టీలోని సభ్యులే ప్రభుత్వాన్ని కూల్చేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి పళనిసామి, పన్నీరు సెల్వంను పార్టీలో చేర్చుకోవవటంతో పాటు ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు అప్పగించడంపై గుర్రుగాఉన్న పార్టీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దినకరన్ నేతృతంలోని సభ్యులు పళనిస్వామిపై తిరుగుబాటు జెండా ఎగరేసారు. ఈమేరకు మంగళవారం దినకరన్‌తో పాటుగా 19 మంది అన్నాడిఎంకె శాసనసభ్యులు గవర్నర్ విద్యాసాగర్‌రావుని కలుసుకున్నారు. పార్టీలో జరిగిన విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, పళనిస్వామి ప్రజల విశ్వాసాన్ని ≫2



మంగళవారం బుద్వేల్‌లో వెంకటరామిరెడ్డిఎడ్యుకేషనల్ సొసైటీకి శంకుస్థాపన చేస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రులు నాయిని, మహేందర్‌రెడ్డి తదితరులు

రెడ్డి హాస్టల్ గొప్ప విజ్ఞాన కేంద్రం

బుద్వేల్‌లో వెంకటరామిరెడ్డి ఎడ్యుకేషన్ సొసైటీ భవన సముదాయానికి శంకుస్థాపన చేసిన సిఎం కెసిఆర్

మరో 5 ఎకరాలు, మరో రూ.10 కోట్లు కూడా ఇస్తాం: సిఎం

తెలంగాణ చారిత్రక సంపదకు పునరుజ్జీవమని వ్యాఖ్య

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు22: ఒకటిన్నర శతాబ్దం క్రితం తెలంగాణలో ఉద్భవించిన కుసుమం రాజాబహద్దూర్ వెంకటరామిరెడ్డి అని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కొనియాడారు. ఆయన గొప్ప మహనీయుడని,రాజా బహదూర్ ప్రాతఃస్మరణీయులని, పొద్దున లేచి తలచుకోవాల్సిన వ్యక్తి అని అన్నారు. రెడ్డిహాస్టల్ శతాబ్దిఉత్సవాల సందర్భంగా వెంకటరామిరెడ్డి పేరుతో రంగారెడ్డి జిల్లా బుద్వేల్‌లో ఏర్పాటు చేస్తున్న ఎడ్యుకేషనల్ సొసైటీ భవన సముదాయం నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసినసభలో ఆయన మాట్లాడారు. ఒక మంచి కార్యక్రమానికి ఈ రోజు శ్రీకారం చుట్టుకున్నామని, రెడ్డి హాస్టల్‌కు శంకుస్థాపన చేయడం సంతోషకరమని సిఎం కెసిఆర్ అన్నారు. తెలంగాణ చారిత్రక సంపదను పునరుజ్జీవం చేసుకునే సందర్భమిది అని చెప్పారు. తెలంగాణ ప్రాంతంలో ఎంతో మంది మహానుభావులు ఎన్నో గొప్ప పనులు చేసినా సమైక్య రాష్ట్రంలో వారి ప్రస్తావన ఎక్కడా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో మనకు సంబంధం లేని చాలా మంది పేర్లతో గుర్తింపు చిహ్నాలు ఉన్నాయని కనుమరుగైన మన వాళ్ల పేర్లు పెట్టుకుందామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన రెండో వారంలోనే హైదరాబాద్‌లో అప్పా పేరుతో ఉన్న పోలీస్ అకాడమీకి రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి పేరు పెట్టారని చెప్పారు. రాజా బహద్దూర్ వెంకటరామిరెడ్డి పుట్టుకతోనే శ్రీమంతుడని, చిన్నతనంలోనే తల్లి చనిపోయినా కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి కొత్వాల్ పదవిని అలంకరించారని సిఎం కెసిఆర్ వివరించారు. నిజాం ప్రభుత్వంలో 14ఏళ్లపాటు కొత్వాల్‌గా పనిచేశారని, అది డిజిపి లాంటి పోస్ట్ అని, ఆయన నిజాం వద్ద ఉండి కూడా వ్యక్తిగతంగా విద్యాభివృద్ధికి ఎనలేని సేవ చేశారని చెప్పారు. ప్రజలు, పేదలు, అవకాశాలు లేని వారి కోసం ఆయన ఆలోచించారని అన్నారు. రెడ్డి ఆధ్వర్యంలో 14 విద్యా సంస్థలు ఏర్పాటు చేశారని కొనియాడారు. ఆయన స్థాపించిన పాఠశాలలో అందరికీ విద్యను అందించి విద్యావ్యాప్తికి దన్నుగా నిలిచారన్నారు.

హైదరాబాద్‌లో ఆయన ప్రారంభించిన రెడ్డిహాస్టల్ ఆ కులానికే కాకుండా ఇతర కులాల వాళ్లకు కూడా ఆశ్రయం కల్పించడం వెంకటరామిరెడ్డి మానవతా విలువలకు నిదర్శనమని చెప్పారు.ఎడ్యుకేషనల్ సొసైటీకి ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన పదెకరాల స్థలం,రూ.10కోట్లకు తోడు తాజాగా మరో రూ.10కోట్లు, 10ఎకరాలకు తోడు మరో ఐదెకరాల స్థలం మంజూరు చేస్తున్నట్లు సిఎం సభలో ప్రకటించారు. నారాయణగూడలోని బాలికల హాస్టల్ విస్తరణ కోసం పక్కనే ఉన్న ఐపిఎం ఆవర ణలోని ఖాళీ స్థలం 1500 గజాలను కేటాయిస్తామని, దీనికి వైద్యఆరోగ్య శాఖమంత్రి లక్ష్మారెడ్డి చొరవ తీసుకోవాలని ఆదేశించారు. రెడ్డి హాస్టల్‌లో గొప్ప ఎడ్యుకేషనల్ టవర్ ఏర్పాటు కావాలని, అద్భుతమైన విద్యాసంస్థల సదుపాయం రావాలని సిఎం కెసిఆర్ ఆకాంక్షించారు.అందులో ప్రత్యేకమైన కోర్సులు అందించాలని దానికి అవసరమైతే ప్రభుత్వం తరఫున ఎంతైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సురవరం ప్రతాప్‌రెడ్డి ఆనాడు రాజా బహుదూర్ గురించి పుస్తకం రాసి ఆయన గొప్పతనం గురించి తెలియజెప్పారని కెసిఆర్ అన్నారు. లేకపోతే అంతటి మహనీయుడి గురించి భవిష్యత్తు తరాలకు తెలిసేది కాదన్నారు. పుట్టుకతోనే శ్రీమంతుడు అయిన రాజా బహుదూర్ వెంకటరామిరెడ్డి చిన్నప్పుడే తల్లి చని పోయినా కష్టపడి చదువుకున్నారని అన్నారు. అంతేకాకుండా ≫2



అంతర్జాతీయ టెర్రరిస్టు

షఫీ హతం

సిరియాలో అమెరికా సైన్యం డ్రోన్ దాడులు

హైదరాబాద్ విధ్వంసానికి కుట్రపన్నిన ఉగ్రవాది

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: సిరియాలో మారణహోమం సృష్టిస్తున్న ఇస్లామిక్ స్టేట్స్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఐసిస్ టాప్ కమాండర్లలో ఒకడుగా గుర్తింపు పొందిన కర్నాటకలోని బత్కల్ గ్రామానికి చెందిన అబూ ≫2



సిబ్బంది సమ్మెతో మంగళవారం హైదరాబాద్‌లో మూతపడిన బ్యాంకులు

స్తంభించిన బ్యాంకులు 2లో

వృత్తి విద్యకు కొత్తరూపు



మంగళవారం ఇంటర్ బోర్డు సమావేశంలో డిప్యూటీ సిఎం కడియం

ఇంటర్ కాలేజీల అనుబంధ గుర్తింపు కఠినతరం

రూ.324 కోట్లతో 404 కాలేజీల్లో వసతుల కల్పన, భవనాల నిర్మాణం

ఇంటర్‌బోర్డు సమావేశంలో డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణలో ఇంటర్ విద్యలో చేపట్టిన పలుసంస్కరణలవల్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగిందని..మూడేళ్ల క్రితం ఈకాలేజీల్లో 1.23 లక్షల మంది విద్యార్థుల నమోదు ఉంటే..ఈఏడాది ఈసంఖ్య 1.80 లక్షలకు పెరిగిందని డిప్యూటీ సిఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఈసంఖ్య మరింత పెరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కాలేజీలు పటిష్టమవుతోనన నేపథ్యంలో వీటికి డిమాండ్ పెరుగుతోందన్నారు. మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు 2వ సమావేశంలో ఆయన పాల్గొని బోర్డు ప్రవేశపెట్టిన పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమవేశంలో కడియం మాట్లాడుతూ వృత్తివిదాయ కోర్సులను పటిష్టంచేసి కోర్సు పూర్తయిన వారికి జాబ్ వచ్చేవిధంగా కోర్సులనుడిజైన్ చేస్తామన్నారు. ఇందుకోసం జేఎన్‌టియూ, వైద్య, ఆరోగ్యశాఖ, నేషనల్ అకాడమీ ఆఫ్ కనస్ట్రక్చన్ ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే రెండేళ్లలో ఈ కమిటీ తన నివేదిక ఇవ్వాలని, దానికి అనుగుణంగా కోర్సులు రూపొందించి వచ్చే విద్యా సంవత్సరం నుంచి అమల్లోకి తీసుకొస్తామన్నారు. అదే సమయంలో ఆదరణలేని వృత్తివిద్యా కోర్సులను కూడా తొలగిస్తామని మంత్రి ప్రకటించారు. బోర్డు పరిధిలో 403 ప్రభుత్వ జూనియర్ కాలేజీలున్నాయనీ వీటన్నింటిలో ఉన్న వసతులు, అధ్యాపకులు, సిబ్బంది వివరాలతో ఒక్కో కాలేజీకి ఒక్కో ప్రొఫైల్ తయారు చేయిస్తామన్నారు. వాటిని ఇంటర్ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తాని, తద్వారా తల్లిదండ్రులు, విద్యార్థులు ఏయే కాలేజీల్లో ఎలాంటి కోర్సులు వసతులు ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. ఇకనుంచి ప్రైవేటు జూనియర్ కాలేజీల అనుమతుల్లో బోర్డు కఠినంగా ఉటుందని కడియం స్పష్టం చేశారు. సరైన వసతుల్లేని కాలేజీలకు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. ఈక్రమంలో బోర్డులపై అనేక అరోపణలు కూడా వస్తున్నాయన్నారు. ఇప్పుడు నిబంధనల మేరకు నడవని ప్రైవేటు కాలేజీల నుంచి భారీఎత్తున పెనాల్టీలు కూడా వసూలు చేశామన్నారు.

ఇంటర్మీడియట్ బోర్డును దేశంలోనే ఉత్తమమైన బోర్డును తయారు చేస్తామని మంత్రి కడియం పేర్కొన్నారు. ఇప్పటికే దేశంలో బెస్ట్ డిజిటలైజ్డ్ బోర్డుగా వరల్డ్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌లో తెలంగాణ ఇంటర్‌బోర్డుకు అవార్డు వచ్చిందని గుర్తుచేశారు. అయితే ఇంతటితో సంతృప్తి చెందకుండా మరింత కష్టపడాలని అధికారులకు ఆయన సూచించారు. తెలంగాణ ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు ≫2

2017 క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

దేవేంద్ర, సర్దార్‌లకు రాజీవ్ ఖేల్‌రత్నాలు



ఆగస్టు 29న రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల అందజేత

క్రిమినల్ కేసుతో పురస్కారం కోల్పోయిన సత్యనారాయణ

17 మందికి అర్జున, ముగ్గురికి ధ్యాన్‌చంద్, ఏడుగురికి ద్రోణాచార్య అవార్డులు

ఆటలో

తలాక్‌పై సుప్రీం తీర్పు ముస్లిం మహిళల విజయం

-కేంద్రమంత్రి దత్తాత్రేయ

హైదరాబాద్, ఆగస్టు22 ప్రభాతవార్త: ట్రిపుల్ తలాక్ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని.. ఇది ముస్లిం మహిళలు సాధించిన ఘన విజయమని కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ వ్యాఖ్యానించారు. ఈ తీర్పును తాను స్వాగతిస్తున్నాననీ.. ముస్లిం మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఏ మతంలోనైనా మహిళలకు అన్యాయం జరగకూడదనేదే తమ అభిమతమని ఆయన పేర్కొన్నారు. ఈ తీర్పు ముస్లిం మహిళల ఆత్మభిమానం.. స్వాభిమానం పెంపునకు దోహదపడుతుందనిదత్తాత్రేయ తెలిపారు.మహిళలకు ఎంతో అన్యాయం జరిగే ట్రిపుల్ తలాక్ విధానం సరైందికాదని.. దీన్ని అందరూ వ్యతిరేకించి.. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని ఆయన కోరారు. ఈ చారిత్రాత్మకమైన తీర్పును ముస్లిం సోదరులు కూడా స్వాగతించాలని కేంద్రమంత్రి దత్తాత్రేయ ఈసందర్భంగా విజ్ఞప్తి చేశారు. అలాగే పార్టీలకు అతీతంగా..రాజకీయ ఉద్దేశాలను పక్కనపెట్టిన సుప్రీం కోర్టుకు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ముస్లిం మహిళలకు ఎన్నో కష్టాలకు గురి చేసే ఈ ట్రిపుల్ తలాక్ చెల్లదని చెప్పటం సంతోషకరమని..ఇది ముస్లిం మహిళ జీవితాల్లో కొత్త వెలుగులను తెస్తుందని దత్తాత్రేయ పేర్కొన్నారు.

గురుకుల స్కూల్ పీడీ ప్రధాన పరీక్ష రద్దు

సెప్టెంబర్ 7న మళ్లీ పరీక్ష

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షలో మరో సారి తప్పు దొర్లింది. జూలై 18వ తేదీన నిర్వహించిన గురుకుల పాఠశాల పీడీ ప్రధాన (పీడీ మెయిన్స్) పరీక్షను రద్దుచేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ మంగళవారం ప్రకటించింది. ఒక సిరీస్ ప్రశ్నపత్రంలో ఒక పేజీ లేకుండానే పరీక్ష నిర్వహించినట్లు ఆలస్యంగా గుర్తించిన టీఎస్‌పీఎస్సీ ఈమేరకు పరీక్షను తిరిగి నిర్వహించాలని నిర్ణయించింది. సెప్టెంబరు 7న ఈ పీడీప్రధాన పరీక్షను తిరిగి నిర్వహించాలని టీఎస్‌పీఎస్సీ తాజాగా నిర్ణయించింది.

ఆసిఫాబాద్‌లో రోడ్డు ప్రమాదం

ఆరుగురి దుర్మరణం

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఆసిఫాబాద్‌లో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు దుర్మరణం చెందారు. వేగంగా వచ్చిన లారీ ఆటోను ఢీకొన్న ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ఆరుగురు చనిపోయారు. ఈ ఘటనలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. ప్రమాదానికి కారణమైన లారీని పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్‌ను అరెస్టు చేశారు.

వారం - వర్జ్యం

23-8-2017 బుధవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, భాద్రపదమాసం
శుక్లపక్షం
విదియ రా. 9.49
పుబ్బ సా. 4.00
రా. మ. 12.00-1.30
వ. రా, 11.14-12.50

యాసంగికి విత్తన ధరలు ఖరారు

మంత్రి పోచారం

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: వచ్చే యాసంగి సీజను సంబంధించి వ్యవసాయ శాఖ విత్తన ధరలను ఖరారు చేసింది. దీనికి సంబంధించి హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పోచారం మాట్లాడుతూ రాబోయే యాసంగిసీజనులో మొత్తం 5.82 లక్షల క్వింటాళ్లవిత్తనాలను వ్యవసాయ శాఖ సరఫరాచేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.



మంగళవారం హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యకు వీడ్కోలు చెబుతున్న గవర్నర్ నరసింహన్

బేగంపేట విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యకు వీడ్కోలు

బేగంపేట ఆగస్టు 22 ప్రభాతవార్త: బేగంపేట విమానాశ్రయంలో మంగళవారం ఉదయం భారత ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు ఘనంగా వీడ్కోలు పలికారు. శాసన మండలి ఛైర్మన్ స్వామిగౌడ్, ఉప ముఖ్య మంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, ఈటెల రాజేందర్, తలసాని శ్రీనివాస్‌యాదవ్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తదితర మంత్రులు బేగంపేట విమానాశ్రయంలో ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా తెలంగాణా డిజిపి అనురాగ్ శర్మ, హైదరాబాద్ పోలీస్ కమీషనర్ మహేందర్‌రెడ్డి తదితరులు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. సోమవారం ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలు దేరి హైదరాబాద్ వచ్చిన ఉపరాష్ట్రపతికి రాజ్‌భవన్ లో పౌర సన్మానం నిర్వహించారు. మంగళవారం ఉదయం ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీకి బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా బేగంపేట ఎయిర్ పోర్ట్‌తో పాటు ఉప రాష్ట్రపతి ప్రయాణించే మార్గంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసారు.

స్తంభించిన బ్యాంకులు

రూ.20వేల కోట్ల లావాదేవీలు బంద్

ముంబయి,ఆగస్టు 22: దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల యునైటెడ్‌ఫోరం నిర్వహించిన ఒక్కరోజు సమ్మెతో మొత్తం రూ.20వేల కోట్లకుపైబడిన లావాదేవీలు స్తంభించిపోయాయి. దేశవ్యాప్తంగా 1.30 లక్షలశాఖలునేడు సమ్మెలో ఉన్నాయి. నెఫ్ట్, ఆర్‌టిజిఎస్‌వంటి లావాదేవీలు సైతం విఘాతం కలిగింది. చెక్కు క్లియరెన్సులు నిలిచిపోయాయి. మొత్తం 12లక్షలమంది ప్రాతినిధ్యం వహిస్తున్న యూనియన్ ఒకరోజు సమ్మెకు పిలుపునివ్వడంతోప్రభుత్వరంగ బ్యాంకుల లావాదేవీలన్నీ నిలిచిపోయాయి. ప్రభుత్వం తలపెట్టిన పునరేకరణ కార్యాచరణకు వ్యతిరేకంగాను, ఇతరత్రా మరికొన్ని డిమాండ్లతో వీరు సమ్మెకుదిగారు. డిపాజిట్లు, విత్‌డ్రాలు వంటివి బ్యాంకుశాఖల్లో నిలిచిపోయాయి. చెక్కు క్లియరెన్సులు కూడా కాలేదు. అయితేప్రైవేటు బ్యాంకులు ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్‌బ్యాంకు, కోటక్ మహీంద్ర బ్యాంకులు సాధారణంగానే కార్యకలాపాలు కొనసాగించాయి.ఇండియన్‌బ్యాంక్స్ అసోసియేషన్ ఇప్పటికే తమ కస్టమర్లకు సమ్మె ప్రభావం ఉంటుందని అప్రమత్తంచేసింది.ఒక్క తమిళనాడులోనే 55వేల బ్యాంకర్లు తమ డిమాండ్లసాధనకోసం సమ్మెకు దిగినట్లు అంచనా. ప్రభుత్వం తన సరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఫోరం ఉద్యమిస్తోందని, 10,300శాఖల్లో పనివిధానం నిలిచిపోయిందని ఆలిండియా బ్యాంకుఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి సిహెచ్‌వెంకటాచలం పేర్కొన్నారు. 12లక్షలకుపైగా ఆర్థిక స్కీంలు సుమారు 7300 కోట్ల విలువైనవి నిలిచిపోయాయి. బ్రాంచ్‌ల లావాదేవీలు నిలిచిపోయినా ఆటోమెటిక్ టెల్లర్ మెషిన్లు మూగబోయాయి. సాధారణంగానే ఎప్పుడూ నగదు లేదని దర్శనమిచ్చే ఎటిఎంలు సమ్మెరోజుల్లో స్తంభించిపోయాయని చెప్పారు. విదేశీ మారకద్రవ్య లావాదేవీలు, ఎగుమతిదిగుమతుల బిలు లలావాదేవీలు, రుణాల మంజూరు వంటివి పూర్తిగా దెబ్బతిన్నాయి. సాధారణంగా క్లియరింగ్‌గ్రిడ్స్‌గా మూడు చోట్ల పనిచేస్తాయి. చెన్నై, ముంబై, ఢిల్లీప్రాంతాల్లో పనిచేసే ఈగ్రిడ్లు మొత్తంగదా 40 లక్షల చెక్కులు వివిధ లావాదేవీలురూ.20కోట్ల విలువైనవి నిలిచిపోయాయి యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్‌యూనియన్స్ ఆధ్వర్యంలో ఈసమ్మెజరిగింది. నిరర్థక ఆస్తులను రద్దుచేయకూడదని, కార్పొరేట్‌రుణాలను రికవరీ పెంచాలని, ఉద్దేశ్యపూర్వక ఎగవేత దారులపై క్రిమినల్ చర్యలకు దిగాలని, పార్లమెంటరీ స్థాయి సంఘం సిఫారసులు తక్షణమే అమలుచేయాలని యుఎఫ్‌బియు డిమాండ్‌చేసింది.

అంతర్జాతీయ టెర్రరిస్టు షఫీ హాతం

యూసుఫ్ అలియాస్ షఫీ అర్మార్ (30) సిరియాలోని రక్కాలో అమెరికా సైన్యం చేబట్టిన డ్రోన్ దాడిలో హాతమయ్యాడు. ఈ విషయాన్ని ఐసిస్ అధికారికంగా ప్రకటించినా దాడి ఎప్పుడు జరిగిందనేది వెల్లడికాలేదు. అమెరికా సహా పలు దేశాలు మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టుగా ప్రకటించిన షఫీ అర్మార్ ఐసిస్‌కు ఇండియాలో చీఫ్‌గా వ్యవహరిస్తూ ఇక్కడి యువతను చాలా మందిని ఐసిస్‌లో చేర్చడంలో కీలక భూమిక వహించాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన షఫీ అర్మార్‌కు ఇద్దరు సోదరులు వున్నారు. కర్నాటకలోని బత్కల్ గ్రామానికే చెందిన ఇండియన్ ముజహిదీన్ ఉగ్రవాది రియాజ్ బత్కల్ ప్రేరణతో ఆ సంస్థలో పదేళ్ల క్రితం చేరిన ఇతను కొంత కాలం ఆ సంస్థలో పనిచేశాడు. ఆ తరువాత తన ఆలోచనలను మార్చుకుని సోదరుడు సుల్తాన్ అర్మార్‌తో కలిసి అల్‌ఖైదా ఉగ్రవాద సంస్థ లో చేరేందుకు పాకిస్తాన్‌కు వెళ్లి అక్కడి నుంచి పలు గల్ఫ్ దేశాలకు మకాం మార్చాడు. చివరగా ఏడేళ్ల క్రితం ఐసిస్‌లో చేరి సిరియాలో ఆ సంస్థ టాప్ కమాండర్లలో ఒకడిగా గుర్తింపు పొందాడు. ఇదే సమయంలో 2015 నుంచి ఇండియాలో ఐసిస్ చీఫ్‌గా వ్యవహరించసాగాడు. ఈ క్రమంలో నే ఇండియా నుంచి పలువురిని ఐసిస్‌లో చేర్పడంలతో విజయం సాధించాడు. వందలాది మంది యువతను సోషల్ మీడియా ద్వారా ఉగ్రవాదం వైపు ఆకర్షించడంలో సఫలమయ్యాడు. ఇండియా నుంచి ఐసిస్‌లో చేరిన అనేక మంది షఫీ అర్మార్ ప్రేరణతోనే వెళ్లినట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (నియా)తో పాటు కేంద్ర నిఘా సంస్థలు గుర్తించాయి. షఫీ అర్మార్ కోసం రెండేళ్లుగా భారత్‌తో పాటు అమెరికా దేశాలు గాలిస్తున్నాయి కూడా. అయితే 2015 మార్చి నెలలో అమెరికా సైన్యం నిర్వహించిన దాడిలో షఫీ అర్మార్ సోదరుడు సుల్తాన్ అర్మార్ హతమయ్యాడు. ఈ విషయాన్ని చాలా నెలల పాటు వెల్లడించకుండా ఐసిస్ గోప్యత పాటించింది. ఆరు నెలల తరు వాత కానీ ఇతని మృతిని ఐసిస్ వెల్లడించలేదు. కాగా గడచిన కొన్ని నెలలుగా సిరియాలోని ఐసిస్ స్థావరాలపై అమెరికాతో పాటు దాని మిత్ర దేశాలు నిర్వహిస్తున్న దాడుల్లో పెద్ద సంఖ్యలో ఐసిస్ ఉగ్రవాదులు హతమవుతుండడం తెలిసిందే. ఐసిస్ చీఫ్ అల్ బగ్దాదితో పాటు పలువురు ముఖ్యనేతలు కూడా హతమైన వారిలో వు న్నారు. కాగా తాజాగా అమెరికా నిర్వహించినద డ్రోన్ దాడిలో షఫీ అర్మార్ హతమయ్యాడు. ఈ విషయాన్ని ఐసిస్ కూడా అంగీకరించింది.

తలాక్ రాజ్యాంగ విరుద్ధం

నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తలాక్‌పై పార్లమెంటులో 6నెలలలోగా చట్టాన్ని తీసుకురావాలని కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. అప్పటి వరకు దేశంలో తలాక్ విధానంతో ఇచ్చే విడాకులు చెల్లుబాటు కావాలని స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసే ముందు షరియా చట్టాలను పరిగణలోనికి తీసుకోవాలని, అలాగే ముస్లిం పెద్దలు, సంఘాలు, సంస్థల అభిప్రాయాన్ని సేకరించాలని సూచనలు చేసింది. చట్టం తయారీలో కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలని తేల్చి చెప్పింది. కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన చట్టం ఆధారంగానే తదుపరి విచారణలు జరుపుతామని, ఈ ఆరునెలలు తలాక్ వ్యవహారంపై తమకు అందే పిటీషన్లపై ఎలాంటి విచారణలు జరగబోవనిని పేర్కొంది.

ధర్మాసనంలో భిన్నస్వరాలు

విచారణల సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి తన తీర్పు వెలువరిస్తూ, రాజ్యాంగ నిబంధన 25కు విరుద్ధంగా తలాక్ వ్యవహారం లేదని, దీనిలో కలుగ జేసుకోవటం మతస్వేచ్ఛని ఆటంకం కలిగించడమేనని అభిప్రాయ పడ్డారు. వెయ్యి సంవత్సరాలుగా సాగుతున్న ఈ అంశంపై పార్లమెంట్ తగిన నిర్ణయం తీసుకునేలా వదిలివేయాలన్నారు. ఖేహర్ వాదనని జస్టిస్ నజీర్ సమర్ధిస్తూ , పార్లమెంటు మాత్రమే ఈ దురాచారానికి ముగింపు పలుకగలదని అన్నారు. అయితే ఇందుకు విరుద్ధంగా జస్టిస్ నారిమన్, జస్టిస్ లలిత్, జస్టిస్ కురియన్ జోసఫ్ స్పందించారు. తలాక్ రాజ్యాంగబద్దం కాదని, ఈ విధానాన్ని ఖురాన్, వేద శాస్త్రాలు సైతం సమ్మతించబోవని, ప్రపంచ వ్యాప్తంగా కీలక ముస్లిం దేశాలలోనే ఈ ఆచారం అమలులో లేనప్పుడు ఈ దేశంలో మాత్రం ఎందుకు అమలు చేయాలని నిలదీసారు. దేశంలో సమానత్వ హక్కుకు భగంవాటిల్లేలా తలాక్ వ్యవహారం ఉందని, ఈ క్రమంలో విడాకులు పొందుతున్న మహిళ ఆవేదన అనుభవిస్తున్నారని అభిప్రాయం వ్యక్తం చేసారు. ముస్లిం మైనార్టీ మహిళలకు సమాన హక్కుల్ని కల్పించేలా తలాక్ విధానం రద్దుకు సుప్రీం తీర్పు ఇవ్వడాన్ని ప్రధాని నరేంద్ర మోడీ స్వాగతించారు. ఇది మహిళాసాధికారికతలో వారికి మద్దతునిచ్చే అత్యంత శక్తివంతమైన చర్యగా అభివర్ణిస్తూ ట్వీట్ చేసారు.

తీర్పు అమలుకు రాష్ట్రాలకు లేఖలు

ముమ్మారు తలాక్ పదంతో విడాకులు తీసుకునే విధానానికి సుప్రీం కోర్టు స్వస్తి చెప్తూ ఇచ్చిన ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మత పరమైన అంశాలు ఉన్నప్పటికి సుప్రీం ఆదేశాల అమలే లక్ష్యంగా ముందుకుసాగాలని నిర్ణయించిన కేంద్ర చట్టం తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తునే, తీర్పు అమలుకు వీలుగా రాష్ట్రాలన్నిటికీ లేఖలు పంపాలని, నిర్ణయించినట్లు ప్రభుత్వ వర్గాలు మీడియాకు వివరించాయి. ఈ మేరకు సుప్రీం తీర్పు నకళ్లు అందిన వెంటనే పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి స్పష్టమైన ఆదేశాలను రెండు మూడు రోజులలో పంపుతామని తెలిపాయి.

బిజెపి హార్షం

ట్రిపుల్ తలాక్‌లో సుప్రీం ధర్మాసనం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని వ్యాఖ్యానించారు బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా. సుప్రీం తీర్పుతో దేశంలోని కోట్లాది మంది ముస్లిం మహిళలకు గౌరవం దక్కిందని, తమ హక్కుల కోసం పోరాడిన ముస్లిం మహిళలందరికీ అభినందనలు తెలిపారాయన.

స్వాగతించిన కాంగ్రెస్

తలాక్ రద్దుకు సుప్రీం ధర్మాసనం నిర్ణయించడం పట్ల కాంగ్రెస్ పార్టీ హర్షం ప్రకటించింది. ఆ పార్టీ నేత మనిష్ తివారి మాట్లాడుతూ, దేశంలోని ముస్లిం మహిళలు సంపూర్ణ మద్దతు లభించేలా ధర్మాసనం తీర్పు ఉందని, సభ్య సమాజం తలాక్ విధానంపై పునరాలోచన చేయాలని సూచించారాయన.

పిటిషనర్ ఆనందం

ట్రిపుల్‌తలాక్‌పై సుప్రీంలో పిటీషన్ దాఖలు చేసిన షాయరాబాను సుప్రీం నిర్ణయాన్ని స్వాగతించారు. తను కూడా తలాక్ బాధితురాలినేనని ముస్లిం మహిళా సమాజంలో జరుగుతున్న ఆగడాలకు అడ్డుకట్ట పడేంత వరకు తన పోరాటం ఆపబోనని అన్నారు. సుప్రీం ఆదేశాల మేరకు తలాక్ విడాకుల విధానంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని కోరారామె. మరోవైపు తలాక్ బాధిత మహిళలంతా ఓ చోట చేరి సుప్రీం తీర్పుపై హర్షాతిరేకాలు తెలియ జేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు అధ్యక్షురాలు షాయిస్తా అంబర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.

10న భవిష్య కార్యాచరణ

తలక్‌పై సుప్రీం ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలపై చర్చించేందుకు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు సెప్టెంబర్ 10న భోపాల్‌లో సమావేశం కావాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కమిటీ సభ్యుడు, సీనియర్ న్యాయవాది జాఫర్‌యాబ్ జిలానీ మీడియాకు వివరిస్తూ, సుప్రిం జారీ చేసిన ఆదేశాలను పూర్తిగా అధ్యయనం చేస్తున్నట్లు చెప్పారు. దీనితో పాటు అయోధ్య-బాబ్రీ మసీదు తీర్పుపైన కూడా బోర్డు సమీక్షించి భవిష్య కార్యాచరణను ప్రకటిస్తుందని ఆయన చెప్పారు.





వెంకట్రామిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిఎం కెసిఆర్. కార్యక్రమానికి హాజరైన అశేష ప్రజానీకాన్ని చిత్రంలో చూడవచ్చు

గొప్ప విజ్ఞాన కేంద్రం

నిజాంకాలంలో కొత్వాల్‌గా పనిచేస్తూనే అనేక సేవా కార్యక్ర మాలు చేపట్టారని కొనియాడారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం ఆలోచించిన మహామనిషి అని అన్నారు. నిజాం రాజు వద్ద ఉద్యోగంలో ఉన్నా ఏమాత్రం బెదరకుండా తెలుగు మీడియం పాఠశాలలు స్థాపించి విద్యా వ్యాప్తికి కృషి చేశారని అన్నారు. తెలంగాణ ప్రముఖుల పేర్లు చరిత్రలో నిలిచిపోయేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ రోజు తాను చేసిన పని చంద్రునికో నూలుపోగు లాంటిదని చెప్పారు. ఇది తెలంగాణ చారిత్రక సంపదను పునరుద్దరించే అంశమని అన్నారు. హాస్టల్ సముదాయం నిర్మాణానికి సహాయం అందించేందుకు దేశ విదేశాల నుంచి కూడా ఎందరో ముందుకు వస్తున్నారని తెలిపారు.

కెపిహెచ్‌బి సృష్టికర్త ధర్మారెడ్డియే

దళితుల కోసం పాత బస్తీలో విద్యాసంస్థ స్థాపించారని, వెంకటరామిరెడ్డి అమ్మాయిల కోసం విద్యాలయాలు నిర్మించారని సిఎం కెసిఆర్ తెలిపారు. పేదవాళ్ల కోసం నిరంతరం పరితపించి పోయేవారని కొనియాడారు. సమాజ పురోగమనానికి కంకణబద్దులై కృషి చేశారని ప్రశంసించారు. వెంకటరామిరెడ్డిపై అభిమానానికి ఎల్లలు లేవన్నారు. వెంకటరామిరెడ్డి నిజాం ప్రభుత్వంలో కొత్వాల్‌గా విధులు నిర్వహించినా తెలుగు మీడియం స్కూళ్లు ప్రారంభించారని సిఎం కెసిఆర్ ప్రశంసించారు. దేశానికి ప్రధానమంత్రిని అందించిన ఘనత రెడ్డి హాస్టల్‌కు ఉందన్నారు.ఇక్కడ ఉంటూ చదువుకున్న వాళ్లు ఎంతో మంది ఉన్నత పదవులు అలంకరించారని దేశ విదేశాల్లో అనేక రంగాల్లో రాణించారని వివరించారు. అంబేద్కర్ కంటే చాలా కాలం ముందే నిజాంతో పోరాడి బల్దియాలో దళితులకు రిజర్వేషన్లు కల్పించిన భాగ్యరెడ్డి వర్మకు సమైక్య పాలనలో గుర్తింపు దక్కలేదన్నారు. విద్యాభివృద్ధికి సామాజిక సౌభ్రాతృత్వానికి ఆయన విశేష సేవలు చేశారని చెప్పారు. ఆసియాలోనే అతిపెద్ద హౌసింగ్ కాలనీని కూకట్‌పల్లిలో కట్టించింది తెలంగాణకు చెందిన అప్పటి హౌసింగ్ మంత్రి ధర్మారెడ్డి అని సిఎం కెసిఆర్ గుర్తు చేశారు. ఆయన పేరుతో కాలనీ ఉండేదని, తర్వాత దానిని కెపిహెచ్‌బిగా మార్చారని, ఆయన పేరుని తొలగించారని చెప్పారు. 2001లో తాను ఉద్యమం ప్రారంభించినప్పుడు మళ్లీ ధర్మారెడ్డి పేరుతో బోర్డు ఏర్పాటు చేయించి ఎవరైనా తొలగిస్తే ఖబడ్దార్ అని హెచ్చరించానని గుర్తు చేశారు.

వరప్రసాద్‌రెడ్డిపై ప్రశంసలు

ఈ సందర్భంగా ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చున్న శాంతా బయోటెక్ చైర్మన్ అండ్ ఎండీ వరప్రసాద్‌రెడ్డిని సిఎం కెసిఆర్ వేదికపైకి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆఫ్రికాలో కలరా నివారణకు అభివృద్ధి చెందిన దేశాలు కూడా ముందుకు రాకుంటే తక్కువ ధరకు వ్యాక్సిన్ తయారు చేసి ఇచ్చిన గొప్ప వ్యక్తి వరప్రసాదరెడ్డి అని ప్రశంసించారు. ఈ సభలో హోమ్ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌కు రెడ్డి హాస్టల్ కార్యనిర్వాహక వర్గం సత్కారం చేసింది. ఈ కార్యక్రమంలో దాదాపు మంత్రులంతా పాల్గొన్నారు.

పళనికి మళ్లీ పరీక్ష!

కోల్పోయినందున, తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నామంటూ వ్యక్తిగత లేఖలను గవర్నర్‌కు అందించారు.

వెన్నుపోటుదారు ఉపముఖ్యమంత్రా

గవర్నర్‌ని కలసిన అనంతరం ఈ వర్గంలోరని శాసనసభ్యుడు తంగతమిళ సెల్వన్ ఆగ్రహంతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పార్టీలోని సభ్యులను ఏకతాటిపైకి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నందున ఇన్నాళ్లు మద్దతుగా నిలచామని, అయితే పార్టీకి వెన్నుపోటు పొడిచిన పన్నీరు సెల్వంను పార్టీలోనికి వచ్చిన మరుచటి రోజే ఉప ముఖ్యమంత్రి పదవి ఎలా కట్టపెట్టారని నిలదీసారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన బలపరీక్షలతో తనకు వ్యతిరేకంగా సెల్వం వర్గం వ్యవహరించిన విషయాన్ని పళనిసామి మరచిపోయినట్లుందని ఎద్దేవా చేసారు.

క్యాంపు రాజకీయాలు

తమిళనాడు ముఖ్యమంత్రి పళనిసామిపై తిరుగుబాటు బావుటా ఎగరేసిన దినకరన్ టివిఎస్ తన మద్దతుదారులైన 19 మంది సభ్యులను, మరో ముగ్గురు ఇండిపెండెంట్లనూ పుదుచ్చేరిలోని అరుణ ఇన్, లే పాండి హోటల్స్‌కు తరలించినట్లు తెస్తోంది. తమతో 22 సభ్యులున్నారని, విశ్వాస పరీక్ష ప్రవేశ పెడితే ప్రభుత్వాన్ని కుప్పకూలుస్తామని, పదవులకోసం జరిగిన విలీనాన్ని తాము అంగీకరించడంలేదని తమ వర్గంలో ఉన్న సభ్యులను మభ్యపెట్టేందుకు సిఎం, డిప్యూటీ సిఎంలో ప్రయత్నిస్తున్నందునే వారిని పాండిచ్చేరీ తీసుకు వెళ్తున్నట్లు చెప్పారు. మరోవైపు తమకు అండగా పార్టీలోని మరి 11 మంది సభ్యులతో పాటు ఇద్దరు మంత్రులు కూడా ప్రభుత్వం నుంచి బైటకు వస్తారని ఓ శాసనసభ్యుడు మీడియాకు చెప్పడంతో ఇటు పార్టీలోనూ, అటు ప్రభుత్వంలోనూ అనుమానాలు ప్రారంభమయ్యాయి.

సమావేశమైన పళని, పన్నీర్

సొంత పార్టీలోని శశికళ వర్గానికి చెందని 19 మంది సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తున్నట్లు ప్రకటించడంతో పళని ప్రభుత్వం మైనార్టీలో పడింది. దీంతో ప్రభుత్వానికి కావాల్సిన మద్దతుదారుల కన్నా ముగ్గురు సభ్యులు తక్కువగా ఉండటంతో ప్రభుత్వం పతనం అంచున నడుస్తున్న నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చిందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పళనిసామి, ఉపముఖ్యమంత్రి పన్నీరు సెల వ్వంలు హడావిడిగా సమావేశమయ్యారు. పార్టీలోని రెండువర్గాలు విలీనమైనా మంత్రి పదవులు దక్కని పన్నీరు సెల్వం వర్గానికి చెందిన కొందరు సభ్యులు అలుకబూనినట్లు తెలుస్తోంది. వీరు సైతం ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుని దినకరన్‌తో జత కట్టాలని యోచిస్తు న్నట్లు కథనాలు వెల్లువలా వస్తున్నాయి. అయితే పార్టీలో దినకరన్ వర్గం మినహా అంతా కలసికట్టుగానే ఉన్నామని, పార్టీని హస్తగతం చేసుకోవాలని చూసిన శశికళ ప్రయత్నాలు విఫలం కావటంతో దినకరన్ ద్వారా ప్రభుత్వాన్ని కూల్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం ఉందని పళనిసామి వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

డిఎంకె అవిశ్వాసం?

19 మంది అన్నాడిఎంకె సభ్యులు ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించడంతో పళనిసామి ప్రభుత్వం మైనార్టీలో పడింది. దీంతో గత కొంత కాలంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్మాన్ని ప్రవేశ పెట్టాలని చూస్తున్న డిఎంకె అధినేత, విపక్ష నేత స్టాలిన్‌కు అవకాశం చిక్కినట్లు కనిపిస్తోంది.

వృత్తి విద్యకు కొత్తరూపు

చేశామని, ఇంటర్ విద్యను ఉచితంచేశామని, ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నామన్నారు. అలాగే 325 కోట్లు ఖర్చుఏసి 404 కాలేజీల్లో ల్యాబ్స్, లైబ్రరీలు, మౌలిక వసతులు కల్పించామన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలన్నింటికి పక్కాభవనాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి కాలేజీలే సిసి కెమెరాలు, బయోమెట్రిక్ మిషన్లు, ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఇంటర్‌బోర్డులో 22 సర్వీస్‌లను ఆన్‌లైన్ చేశామని, త్వరలో మరిన్నీ సేవలను కూడా ఆన్‌లైన్ చేస్తామన్నారు. వచ్చే ఏడాది మరిన్నీ కొత్త కాలేజీలను మంజూరు చేస్తామని ఆయన తెలిపారు. మొత్తానికి ప్రభుత్వ కాలేజీల్లోనే చదవాలనే వాతావరనం కల్పించేదిశగా కృషి జరుగుతోందని కడియం వెల్లడించారు. ఈసమావేశంలో విద్యాశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధానకార్యదర్శి రంజీవ్ ఆర్ ఆచార్య, ఉన్నత విద్యా కమిషనర్ వాణిప్రసాద్, ఇంటర్‌బోర్డు కార్యదర్శి అశోక్, పాఠశాల విద్య డైరెక్ట్ కిషన్, తెలుగు యూనివర్సిటీ విసి సత్యనారాయణ ఇతర అధికారులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
Draw No:115 DrawDate on:22/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 523097
2nd Prize Rs.7.000/- 71383
3rd Prize Rs.3.500/-
07711 09070 12345 17740 24416
36937 40462 51737 57097 75657
4th Prize Rs.200/-
2574 2964 3092 3909 4874 7215 7445
7477 8809 9862
5th Prize Rs.100/-
0801 1090 1880 4314 5064 5757 6944
7024 7517 7854
6th Prize Rs.50/-
0115 1314 3107 5248 6264 7856 9274
0120 1724 3583 5249 6306 8060 9367
0303 1733 3651 5374 6394 8148 9418
0324 1905 4083 5413 6415 8158 9426
0332 2004 4087 5421 6436 8221 9568
0425 2069 4097 5432 6491 8313 9658
0444 2120 4196 5452 6577 8366 9764
0788 2180 4597 5483 6724 8451 9785
0803 2322 4662 5663 7083 8512 9838
0861 2522 4678 5690 7147 8540 9842
0905 2611 4684 5741 7468 8729
1145 2932 4965 5796 7507 8732
1246 2939 5115 6000 7705 8767
1274 2985 5173 6100 7759 8797
1308 3089 5213 6141 7804 8816

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 451585
2nd Prize Rs.7.000/- 06690
3rd Prize Rs.3.500/-
16901 25056 43648 61024 66123
82008 86566 88306 90429 99008
4th Prize Rs.200/-
0083 1647 2947 3499 4609 5550 5602
6736 6962 9747
5th Prize Rs.100/-
2263 2736 4166 6206 6474 6610 7239
7687 8402 9750
6th Prize Rs.50/-
0014 1402 2918 4537 5854 7255 9255
0072 1467 3068 4819 5979 7332 9512
0293 1760 3091 5079 6004 7832 9644
0323 1881 3136 5116 6096 8143 9659
0325 1889 3157 5167 6184 8241 9768
0412 2028 3497 5271 6193 8260 9809
0431 2039 3513 5305 6220 8350 9825
0664 2122 3545 5395 6361 8685 9831
0880 2257 3851 5493 6490 8687 9929
0907 2363 3896 5511 6593 8756 9985
0953 2417 3902 5649 6663 8926
1016 2421 3944 5671 7038 9098
1052 2498 4058 5717 7043 9128
1223 2629 4078 5753 7144 9200
1349 2880 4306 5850 7238 9245

ROSA DEER SUPER TUESDAY
Draw No:115 DrawDate on:22/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 438470
2nd Prize Rs.7.000/- 42307
3rd Prize Rs.3.500/-
00208 01430 08893 20469 33555
57188 68986 72874 82930 96954
4th Prize Rs.200/-
2580 2914 3923 5624 5974 6027 7831
7864 8735 9249
5th Prize Rs.100/-
0401 1610 4641 6325 6711 6751 6788
6813 7149 9808
6th Prize Rs.50/-
0079 1317 2646 3687 5186 7179 9024
0149 1333 2722 3768 5363 7283 9214
0170 1578 2772 3784 5758 7315 9230
0181 1625 2784 3831 5772 7318 9317
0313 1773 2785 4132 5866 7402 9398
0455 1924 2888 4198 6103 7720 9413
0488 1929 2997 4267 6224 7897 9525
0551 1977 3074 4339 6281 7949 9869
0651 2005 3268 4355 6305 7953 9930
0794 2018 3322 4626 6314 8142 9947
0976 2080 3351 4737 6369 8292
0979 2118 3585 4872 6489 8301
1045 2204 3612 4896 6629 8820
1059 2210 3618 5080 6914 8914
1132 2594 3643 5147 7167 8938

DEER SERIES
1st Prize Rs.10,000/- D 709239
2nd Prize Rs.7.000/- 10439
3rd Prize Rs.3.500/-
08628 18331 29884 42486 48853
64841 67297 71547 73725 89697
4th Prize Rs.200/-
1193 2699 2792 3365 3918 6401 6587
8662 8802 9813
5th Prize Rs.100/-
1058 1666 2237 2285 3807 4564 5752
6183 6611 7784
6th Prize Rs.50/-
0012 1688 2685 3890 5977 7696 8822
0121 1727 2710 3950 6122 7730 8866
0129 1740 2853 4027 6150 7782 8916
0142 1825 2858 4226 6439 8002 8940
0297 1863 3075 4386 6553 8091 9004
0317 1928 3134 4635 6556 8201 9096
0322 1939 3143 4707 6602 8392 9296
0656 2266 3155 4752 6787 8441 9681
0726 2294 3167 4833 6803 8472 9710
0920 2304 3281 4859 7007 8486 9727
1053 2410 3396 4905 7213 8543
1054 2553 3458 5216 7280 8564
1212 2608 3568 5497 7425 8571
1540 2618 3808 5873 7524 8636
1623 2657 3866 5886 7532 8762

THANGAM NALLANERAM CHANCE TUESDAY
Draw No:115 DrawDate on:22/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 083629
2nd Prize Rs.7.000/- 45838
3rd Prize Rs.3.500/-
11397 25196 26949 38025 51027
67208 82536 91274 93128 97839
4th Prize Rs.200/-
0807 2490 4911 5563 7206 7298 7333
7505 7559 7868
5th Prize Rs.100/-
1089 2411 3415 5574 5636 6112 6640
9342 9380 9515
6th Prize Rs.50/-
0134 2467 3741 5315 6699 7763 9048
0338 2612 3886 5365 6739 7797 9114
0349 2810 4031 5367 6750 7930 9151
0628 2896 4073 5409 6988 7961 9195
0800 3010 4165 5538 7112 7998 9220
0810 3018 4365 5901 7440 8083 9221
1209 3194 4506 5992 7454 8207 9268
1481 3224 4630 6098 7520 8209 9273
1511 3383 4660 6104 7541 8283 9734
1545 3402 4744 6161 7560 8319 9752
1615 3462 4775 6260 7589 8405
1619 3479 5034 6265 7690 8731
1633 3541 5063 6406 7706 8846
2262 3602 5071 6456 7724 8897
2349 3616 5312 6675 7727 9001

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 141289
2nd Prize Rs.7.000/- 11554
3rd Prize Rs.3.500/-
19940 25422 26274 48423 50039
62178 69142 79653 91954 95154
4th Prize Rs.200/-
1592 4624 4682 5073 5138 6012 6026
6729 7067 9622
5th Prize Rs.100/-
0247 0476 1113 1185 2253 4524 5015
7102 7323 8187
6th Prize Rs.50/-
0201 1875 3570 4976 6828 8110 9244
0302 1945 3610 4988 6989 8232 9345
0368 1970 3738 5136 7128 8336 9372
0463 2026 3759 5181 7175 8369 9453
0768 2310 4029 5238 7256 8415 9530
0804 2379 4061 5267 7345 8513 9599
0805 2550 4118 5407 7355 8567 9630
0890 3051 4154 5496 7404 8677 9769
0902 3066 4375 5529 7522 8751 9788
0961 3142 4390 5842 7564 8755 9832
1299 3208 4422 6169 7626 8768
1472 3353 4510 6579 7653 8874
1473 3366 4555 6609 7663 8878
1747 3374 4691 6707 7922 9044
1871 3412 4798 6820 7985 9166

KUMARAN VISHNU MOON TUESDAY
Draw No:115 DrawDate on:22/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 832436
2nd Prize Rs.7.000/- 97867
3rd Prize Rs.3.500/-
03260 31201 32383 44966 52785
59231 75309 78616 84179 89575
4th Prize Rs.200/-
2613 4385 5543 5699 6231 7045 7511
7950 8766 9378
5th Prize Rs.100/-
0258 2062 2474 4765 5037 6349 6421
7093 8059 9496
6th Prize Rs.50/-
0043 1769 3455 4652 6667 8382 9384
0216 2142 3519 4915 6712 8403 9400
0238 2483 3590 4916 7029 8498 9474
0309 2561 3682 5283 7114 8499 9643
0356 2623 3755 5334 7165 8806 9651
0381 2765 4025 5361 7359 8825 9719
0407 2942 4317 5612 7383 8837 9790
0586 3033 4389 5698 7502 8839 9837
0915 3052 4435 5792 7537 8920 9849
0927 3117 4494 5809 7656 8925 9917
0974 3175 4504 5853 7878 8942
1008 3309 4511 5915 7974 9159
1315 3381 4596 6144 8010 9204
1442 3392 4638 6576 8254 9225
1483 3451 4640 6606 8304 9346

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 234964
2nd Prize Rs.7.000/- 27179
3rd Prize Rs.3.500/-
04094 21972 40227 46099 50208
51188 63033 71700 72024 73977
4th Prize Rs.200/-
0202 2174 2323 3181 4288 5471 7266
7627 8219 9533
5th Prize Rs.100/-
0675 3569 5067 5662 5733 6328 8658
9405 9687 9803
6th Prize Rs.50/-
0020 1468 3232 4447 6412 7514 9545
0109 1471 3326 4601 6555 7562 9574
0132 1517 3494 4665 6624 7940 9641
0157 1684 3536 4687 6644 7980 9668
0424 1758 3566 4767 6688 8005 9680
0485 1826 3671 5454 6770 8287 9692
0492 2014 3674 5468 6778 8348 9762
0509 2057 3711 5486 6897 8412 9815
0674 2098 3780 5580 6974 8491 9977
0769 2103 3864 5593 6998 8613 9999
0792 2350 4164 5712 6999 8996
0950 2706 4269 5782 7006 9247
1010 2717 4271 5952 7314 9260
1079 3045 4348 6063 7437 9261
1171 3191 4361 6124 7461 9324

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అబ్కారీశాఖ ఆధ్వర్యంలో

విస్తృతస్థాయి సదస్సు

పోలీసు, అబ్కారీశాఖలుసహా జాతీయస్థాయిలో తొమ్మిది సంస్థల ప్రతినిధులు హాజరు

డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలకు నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా యువతను పెడదోవ పట్టిస్తున్న మాదక ద్రవ్యాల మాఫియాపై ఎలా వ్యవహరించాలనే దానిపై అబ్కారీశాఖ ఆ ధ్వర్యంలో మంగళవారం విస్తృతస్థాయిలో ఓ సదస్సు జరిగింది. తెలంగాణ పోలీసు, అబ్కారీశాఖలతోపాటు నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, డ్రగ్స్ కంట్రోల్ విభాగం, శంషాబాద్ విమానాశ్రయంలో భద్రతా వ్యవహారాలను పర్యవేక్షించే కేంద్ర పారిశ్రామిక భద్రత దళం, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, కస్టమ్స్, ఇమ్మిగ్రేషన్ బ్యూరో తదితర విభాగాల నుంచి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఈ సదస్సు నాంపల్లిలోని అబ్కారీభవన్‌లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగింది. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అబ్కారీ శాఖ కమిషనర్ చంద్రవదన్ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఇటీవల వెలుగు చూసిన మాదకద్రవ్యాల మాఫియా కార్యకలాపాల గురించి కులంకుశంగా వివరించడంతో పాటు ఈ ముఠాల వల్ల జరిగిన నష్టం గురించి తెలిపారు. ఒక్క హైదరాబాదే కాకుండా దేశవ్యాప్తంగా అనేక నగరాలలో మాదకద్రవ్యాల మాఫియా కార్యకలాపాలు విస్తృతంగా వున్నాయని, ఈ మాఫియా బలమైన నెట్‌వర్క్‌ను కలిగివున్నాయని ఆయన వివరించారు. ఈ నెట్‌వర్క్‌ను అన్ని ప్రభుత్వ సంస్థలు కలిసి పనిచేసే సమిష్టిగా నాశనం చేయాలని ఆయన అన్నారు. పాఠశాల విద్యార్థులను సైతం మాదక ద్రవ్యాలను అలవాటు చేసే స్థాయికి డ్రగ్స్ మాఫియా ముఠా ఎదగడం ప్రమాదకరమని చంద్రవదన్ తెలిపారు. ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం వుందని ఆయన తెలిపారు.



మంగళవారం నాంపల్లిలోని అబ్కారీభవన్‌లో అధికారులతో మాట్లాడుతున్న డాక్టర్ ఆర్.పి.సింగ్

హైదరాబాద్‌లో వెలుగు చూసిన మాదకద్రవ్యాల కార్యకలాపాలు ఏ విధంగా వుండేవో ఆయన వివరించడంతో పాటు ఈ కేసులో పట్టుబడ్డ వారి వివరాలను వెల్లడించారు. దీని తరువాత సదస్సులో అనేక అంశాలపై మూడు గంటలపాటు చర్చించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలని సదస్సు తీర్మానించింది. కొకైన్, ఎల్ఎస్‌డి తదితర మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న విదేశీ నేరగాళ్ళ కదలికలపై నిరంతరం నిఘావుంచాలని కూడా సదస్సులో తీర్మానించారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి ఇండియాకు వలసకాల వీసాలపైవస్తు మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నేరగాళ్లను వెంట వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవడంద్వారా డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టవచ్చని సదస్సు అభిప్రాయపడింది. దేశంలోని అన్ని విమానాశ్రయాలతోపాటు ఓడ రేవుల్లో మాదకద్రవ్యాలపై అన్ని సమయాల్లో నిఘా వుంచాలని సదస్సులో మాట్లాడిన వక్తలు అభిప్రాయపడ్డారు. దీనివల్ల విదేశాల నుంచి వస్తున్న మాదకద్రవ్యాలను సులభంగా పట్టుకునేందుకు అవకాశం వుంటుందని వారు అభిప్రాయపడ్డారు. ఇండియాలోనే తయారవుతున్న మాదకద్రవ్యాలపై మరింత కఠినంగా వ్యవహరించాలని, వీటి రవాణాపై నిఘా వుంచి ఎక్కడికక్కడ దాడులు చేసి పట్టుకోవాలని ఆయా సంస్థల ఉన్నతాధికారులు వెల్లడించారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ వారిని వాటికి దూరం గా వుంచేలా మానసిక నిపుణులతో పాటు వైద్యుల సంరక్షణలోవుంచి వారిని మంచివారిగా మార్చాలని వక్తలు వారు అభిప్రాయపడ్డారు. ఇందుకోసం కేంద్రం ఇస్తున్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగంవల్ల కలిగే నష్టాలపై మరింతగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, ముఖ్యంగా యువతను ఇందులో భాగస్వామ్యం చేయడంద్వారా ఈ అంశంలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని వారు వెల్లడించారు. ఈ సదస్సులో అబ్కారీ విభాగం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ అకున్ సబర్వాల్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్.పి.సింగ్, జోనల్ డైరెక్టర్ ప్రసాద్, పోలీసు విభాగం తరఫున సిఐడి చీఫ్ గోవింద్ సింగ్, రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల తరఫున అదనపు డిసిపిలు శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, డ్రగ్స్ కంట్రోల్ తరఫున డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, సిఐఎస్‌ఎఫ్ తరఫున కమాండెంట్ సుధీర్‌కుమార్, ఆర్‌పిఎఫ్ తరఫున ఎసిపి షేక్ కరీముల్లా, కస్టమ్స్ విభాగం నుంచి అదనపు కమిషనర్ ఆర్.కె రామన్, ఇమ్మిగ్రేషన్ బ్యూరో నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ ఎ.కె.మొహంతి పాల్గొన్నారు.

పత్తి రైతులకు బార్‌కోడ్ ఐడి

- పుంజుకున్న ఖరీఫ్ సాగు

- వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి



మంగళవారం సచివాలయంలో జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న పార్థసారథి

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణలో పత్తి సాగుచేసే రైతాంగానికి బార్‌కోడెడ్ ఐడి కార్డులు అందచేయనున్నట్లు వ్యవసాయశాఖ కార్యదర్శి సి.పార్థసారథి వెల్లడించారు. రాష్ట్రంలో పత్తి సాగు పెరిగిన దృష్ట్యా అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయం, మార్కెటింగ్ తదితర అంశాలపై మంగళవారం పార్థసారథి వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్ ఆధ్వర్యంలో సంబంధిత జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలతో ఖరీఫ్ సీజను వేగం పుంజుకుందన్నారు. ఇందులో భాగంగా పత్తి రికార్డు స్థాయిలో సాగవుతోందని చెప్పారు. పత్తి కొనుగోలుకోసం 150 సిసిఐ కేంద్రాలు అవసరం ఉన్నాయని కేంద్రానికి నివేదించగా, అందుకు సానుకూలంగా స్పందించిందని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 130 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. గత ఏడాది పత్తి రైతులకు 25 లక్షల కార్డులు అందచేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ నాటికి పెరిగిన పత్తి రైతుల వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. దీనివల్ల దళారుల ప్రమేయానికి అడ్డుకట్ట వేయవచ్చన్నారు. ఈ సమాచారాన్ని మార్కెటింగ్‌శాఖకు అందచేయాలన్నారు. తద్వారా బార్‌కోడెడ్ ఐడీకార్డులు అందచేసేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 జిల్లాల్లోమినహా మిగిలిన జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజనులో పంటల విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుతున్నందున ముందుగానే వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు సమన్వయంతో.. తగిన ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం, మార్కెటింగ్‌శాఖ సంయుక్తంగా పత్తి కనీస మద్దతు ధర స్థిరీకరణకు నిర్వహిస్తున్న ప్రాజెక్టు అంచనాలు, సూచనలను సెప్టెంబరు నెలాఖరుకల్లా వచ్చే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. గులాబీరంగు పురుగు స్థితిగతులు, యాజమాన్య పద్ధతులపై కార్యదర్శి పార్థసారథి అధికారులతో చర్చించారు. వ్యవసాయశాఖ కమిషనర్ జగన్మోహన్ మాట్లాడుతూ రైతు సమగ్రసర్వే డేటాను కంప్యూటీకరించడం పూర్తిచేయాలని ఆదేశించారు. రైతు సమగ్ర సర్వే డేటాను పొందుపరిచే ప్రక్రియ ఈ నెలాఖరుకల్లా ముగించాలన్నారు. సాంకేతిక ఇబ్బందులు తలెత్తిన రాష్ట్రంలోని ఐదు జిల్లాలకుమాత్రం సెప్టెంబరు 5వ తేదీ వరకూ గడువు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల జాబితాలను సిజిజి పోర్టల్‌లో పొందుపరచాలని ఆదేశించారు. మండల స్థాయిలో రైతు సమావేశ మందిరాలను నిర్మించేందుకు అవసరమైన ప్రతిపాదనలను వచ్చే నెల 10వ తేదీ లోపుగా పంపాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా గులాబీరంగు పురుగుపట్ల రైతాంగం అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ జగన్మోహన్ చెప్పారు. మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీభాయి మాట్లాడుతూ రాష్ట్రంలో పత్తి రైతుల వివరాలను అందించాలన్నారు. ఈ సమాచారంతో పత్తికి కనీస మద్దతు ధర సిసిఐ కొనుగోలు కేంద్రాల అంచనాకు, ఈ-నామ్ అమలుకు వీలవుతుందని తెలిపారు. జిల్లాల్లో ఉన్న జిన్నింగ్ మిల్లులు, వాటి లైసెన్స్‌ల వివరాలను ఇవ్వాలని ఆదేశించారు. కొత్తగా జిన్నింగ్ మిల్లుల ఏర్పాటుకు దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లయితే వాటి వివరాలను మార్కెగింగ్‌శాఖకు తెలుపాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ అధికారులు పాల్గొన్నారు.

తాగుబోతు భర్తకు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష

భార్య ఆత్మహత్యకు కారణమయ్యాడని అభియోగం



భార్య ఆత్మహత్య కేసులో జైలుశిక్షపడ్డ భర్త ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: కట్టుకున్న భార్యను నిత్యం వేధించడంతోపాటు మద్యానికి బానిసై అదనపు కట్నంకోసం హింసించి చివరకు ఆమె ఆత్మహత్యకు కారణమైన ఓ తాగుబోతు భర్తకు నాంపల్లి ఏడవ అదనపు ఎంఎస్‌జె కోర్టు ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, వెయ్యి రూపాయల జరిమానాను విధిస్తూ మంగళవారం తీర్పునిచ్చింది. వివరాలు ఇలావున్నాయి. సంజీవరెడ్డి నగర్‌కు చెందిన రామని ప్రవీణ్ కుమార్‌కు బోరబండకు చెందిన శ్రావణితో 2012లో వివాహం జరిగింది. పెళ్లయిన కొంత కాలం పాటు దంపతులు బాగానే వున్నా ఆ తరువాత ప్రవీణ్ కుమార్ మద్యానికి బానిసై డబ్బుల కోసం భార్యను వేధించేవాడు. అదనపు కట్నం తేవాలని బార్యను హింసించేవాడు. ఈ విషయమై అత్తింటి వారు పంచాయితీ చేసినా ప్రవీణ్‌కుమార్‌లో మార్పు రాలేదు. దీని తరువాత 2014 మే 31వ తేదీన శ్రావని తన భర్త వేధింపులను తట్టుకోలేక ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె నాలుగు రోజుల తరువాత ఉస్మానియా ఆసుపత్రిలో చనిపోయింది. దీనిపై కేసు నమోదు చేసిన సంజీవరెడ్డినగర్ పోలీసులు శ్రావణి ఆత్మహత్యకు కారణమైన ఆమె భర్త ప్రవీణ్ కుమార్‌ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ కేసు నమోదు సమయంలో సుదర్శన్ రెడ్డి అనే ఎస్ఐ విచారణాధికారిగా వుండగా ఆ తరువాత మరో ఎస్ఐ నగేష్ కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. దీనిపై మూడేళ్ల పాటు నాంపల్లి ఏడవ అదనపు ఎంఎస్‌జె కోర్టులో వాదప్రతివాదనలు జరిగాయి. చివరగా ఈ కేసుపై న్యాయమూర్తి మంగళవారం తన తీర్పును వెల్లడిస్తూ ప్రవీణ్‌కుమార్‌కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానాను విధించారు. ఈ తీర్పు వెలువడగానే నిందితుడు ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు చంచల్‌గూడా జైలుకు తరలించారు. ఈ కేసును పంజగుట్ట ఎసిపి వెంకటేశ్వర్లు దగ్గరుండి పర్యవేక్షించగా పిపిగా శైలజ వ్యవహరించి నిందితుడికి శిక్ష పడేలా చూశారు. ఇదే సమయంలో సంజీవరెడ్డి నగర్ పోలీసు సిబ్బంది సమన్వయంగా వ్యవహరించారు. భార్య ఆత్మహత్య కేసులో నిందితుడుగా తేలిన భర్తకు కోర్టులో శిక్ష పడేలా చేసిన సంజీవరెడ్డినగర్ పోలీసులను సిటీ కొత్వాల్ మహేందర్ రెడ్డి, పశ్చిమ మండల డిసిపి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ కేసును పర్యవేక్షించిన పోలీసులకు రివార్డులు అందించనున్నామని వారు తెలిపారు.

హెచ్‌సియులో పర్యటించిన గవర్నర్ నరసింహన్



ఎఐఎంఎస్‌సిఎస్ కంప్యూటర్ సైన్స్ సెంటర్‌ను పరిశీలిస్తున్న గవర్నర్ నరసింహన్

హైదరాబాద్ (గచ్చిబౌలి), ఆగస్టు 22, ప్రభాతవార్త: గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మంగళవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ పర్యటించారు. సెంట్రల్ యూనివర్సిటీలోని సిఆర్.రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్ ఆండ్ కంప్యూటర్ సైన్స్(ఎఐఎంఎస్‌సిఎస్) డిపార్ట్‌మెంట్‌లో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణిత శాస్త్రం, గణాంకాలు, కంప్యూటర్ సైన్స్‌లో ఈ కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా సిఆర్.రావు సెంటర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ కేంద్రంలో విద్యార్థులు, ప్రొఫెసర్లతో కలిసి పరిశీలించారు. ప్రొఫెసర్లు, విద్యార్థులతో సమావేశమయ్యారు. గణితశాస్త్రం, గణాంకాలు, కంప్యూటర్ సైన్స్‌రంగంలో సిఆర్.రావు సెంటర్ చేస్తున్న నవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిఆర్.రావు ఎఐఎంఎస్‌సిఎస్ సెంటర్ నిర్వహించిన అంతర్గత గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో సెంటర్ అభివృద్ధి, పనితీరుపై విశ్లేషించారు. ఈ సమావేశంలో గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు గవర్నర్ నరసింహన్‌తోపాటు బెంగళూరు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ రిటైర్డ్ ప్రొఫెసర్ సిఇ వేణిమాధవన్, ఎఐఎంఎస్‌సిఎస్ మేనేజిమెంట్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ యు.యుగేందర్, ఆఫిసికేటింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిఎల్ఎస్ ప్రకాశరావు, డాక్టర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తీరుమారని ప్రైవేట్ ఆసుపత్రులు

రెండు వారాల గడువిచ్చినా

కౌంటర్ దాఖలుచేయని టిఎస్, ఎపి ప్రభుత్వాలు

అవసరం లేకున్నా ఆపరేషన్లు చేస్తున్నారని ఆరోపణలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ధనార్జనే ధ్యేయంగా నైతిక విలువలకు తిలోదకాలిస్తూ అనవసర ఆపరేషన్లు చేస్తున్న ప్రైవేటు ఆసుపత్రుల వ్యవహారంపై మరోసారి హైకోర్టు మండిపడింది. దీనిపై దాఖలైన పిటిషన్లపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని తెలుగు రాష్ట్రాలను ఆదేశించినప్పటికీ వాటిని పాటించకపోవడంపై వార్నింగ్ ఇచ్చింది. చివరి అవకాశంగా మరో రెండు వారాల గడువు ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. కేర్ ఆసుపత్రిలో చేరిన తౌటం సునీత అనే మహిళకు క్యాన్సర్ ఉన్న విషయాన్ని గుర్తించకుండా 3 ఏళ్ల పాటు నాసిరకం వైద్యం చేసి చివరకు ఆమె మరణానికి కారణమయ్యారని పిటిషన్ దాఖలైంది. అలాగే, గ్లోబల్ ఆసుపత్రిలో నిఖిల్‌రెడ్డి అనే యువకునికి ఎత్తు పెంచుతామని ఆపరేషన చేసి చివరకు అతని కాళ్లు కూడా పనిచేయకుండా చేసిన వైనంపై, అపెండెక్స్ ఆపరేషన్లు అవసరం లేకున్నా చేస్తున్నారనీ, వైద్యం అందించకుండానే ఆరోగ్యశ్రీ నిధులు మిగేశారనే ఆరోపణలతో పిటిషన్లు దాఖలయ్యాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ప్రైవేటు ఆసుపత్రులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయనీ, ఆరోగ్యశ్రీ నిధులను ఆసుపత్రులు ఇష్టానుసారంగా మెక్కేశాయని బాధితులు కాజీపేట నరేందర్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. వీటిపై విచారించిన హైకోర్టు కౌంటర్ దాఖలు చేయడానికి తగినంత సమయం ఇచ్చినప్పటికీ దాటవేత కనబరచిన రెండు రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు కార్పొరేట్ ఆసుపత్రులను మందలించింది. గ్లోబల్ ఆసుపత్రిలో నిఖిల్ రెడ్డి అనే యువకునికి ఎత్తు పెంచుతామని ఆపరేషన్ చేసి మోసగించారనీ, అదే విధంగా కేర్ ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ అనీల్‌కౌర్ ట్రీట్‌మెంట్ కారణంగా సునీత అనే పేషెంట్‌కు క్యాన్సర్‌ను గుర్తించడంలో విఫలమై చనిపోయేందుకు కారణమైందని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. ఈ విచారణకు ఏపీ సర్కార్ తరఫు కూడా ప్రభుత్వ న్యాయవాది హాజరు కాకపోగా, తెలంగాణ నుంచి అడ్వకేట్ హాజరయ్యారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర వివరాలతో కూడిన కౌంటర్ దాఖలు చేయాలని చివరిసారిగా రెండు రాష్ట్ర ప్రభుత్వాలకు రెండు వారాల గడువు ఇచ్చింది. ఇదే చివరి అవకాశంగా భావిస్తున్నామనీ, ఈలోగా కౌంటర్ దాఖలు చేయని పక్షంలో తుది తీర్పు ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

సగర కులస్తులను ఎంబిసిలో చేర్చాలి

బిసి కమిషన్‌కు వినతిపత్రం అందజేసిన సగర సంఘం



మంగళవారం కమిషన్ కార్యాలయంలో చైర్మన్ రాములుకు వినతిపత్రం అందజేస్తున్న బిసి సంఘం నేతలు

హైదరాబాద్, అగస్టు 22, ప్రభాతవార్త: సగర (ఉప్పర) కులస్తులను ఎంబిసి (అత్యంత వెనుకబడిన) జాబితాలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర సగర సంఘం బిసి కమిషన్‌కు విజ్ఞప్తి చేసింది. దీనికి సంబంధించి సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.నర్సింహ సగర, యు.శేఖర్ సగర నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం బిసి కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో చైర్మన్ బి.ఎస్.రాములు, సభ్యులు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, డాక్టర్ ఆంజనేయ గౌడ్‌నుకలిసి వినతిపత్రం సమర్పించింది. భవన నిర్మాణాలను బహుళజాతి కంపెనీలు ఆధునిక యంత్రాలను ఉపయోగించడంతో తమకు వృత్తి లేకుండా చేశాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సగర కులస్తులు అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందడానికి వీలుగా ఎంబిసిలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వృత్తిలో కొనసాగిన 60 ఏళ్లు కలిగిన వారికి వృత్తి పెన్షన్ల కింద మూడు వేల రూపాయలు మంజూరుచేయాలని, సగర ఆర్థిక ఫెడరేషన్‌కు 100 కోట్ల రూపాయలను కేటాయించాలని, బ్యాంకు గ్యారంటీతో నిమిత్తం లేకుండా 90 శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని, అసంఘటిత కార్మికులుగా గుర్తించి సగర కార్మికులకు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, నిర్మాణ పనుల్లో ప్రమాదాలకు గురైన కార్మికులకు అంగవైకల్యం చెందినవారికి ఐదు లక్షల రూపాయలు, మరణించిన వారికి 10 లక్షల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కమిషన్‌ను కలిసిన ప్రతినిధి బృందంలో రాష్ట్ర మహిళా నాయకురాలు కుసుమ సగర, ఎం.సువర్ణ సగర, లక్ష్మీ సగర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంత్ సగర, రామచంద్రయ్య సగర తదితరులున్నారు.

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నాం

ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై మంగళవారం ఆయన హైదరాబాద్‌లో స్పందిచారు. తీర్పును గౌరవిస్తున్నామని అయితే క్షేత్రస్థాయిలో దీని అమలు అంత సులువు కాదన్నారు. చట్టాలు చేయడం, తీర్పులు వెలువరించడం వల్ల ప్రయోజనం ఉండదన్నారు. ట్రిపుల్ తలాక్ అనేది సామాజిక అంశమని, సంస్కరణల ద్వారానే మార్పు రావాలని చెప్పారు. సామాజిక సంస్కరణలు జరిగి సమాజంలో మార్పు రావాల్సి ఉందన్నారు. ప్రాథమిక హక్కుల ప్రకారం పర్సనల్ లాను సవాల్ చేయడం కుదరదని చెప్పారు. ఈ తీర్పుపై పర్సనల్ లాబోర్డు స్పందించే అవకాశం ఉందని చెప్పారు.

మానవ హక్కులకు, మహిళా స్వేచ్ఛకు విజయం: జెపి

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మానవహక్కులకు, మహిళా స్వేచ్ఛకు, హేతుబద్ధ భావాలకు పెద్ద విజయమని లోక్‌సత్తా వ్యవస్థాపకుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. ఈ తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. గుడ్డి విశ్వాసాలు, మూర్ఖపు ఆచారాలపై మానవ హక్కులు గెలిచాయన్నారు. మనుషులను బానిసలుగా మార్చేది విశ్వాసం కాదన్నారు. హిందూయిజంలోని కులమైనా, ఇస్లాంలోని తలాక్ పద్ధతైనా ఇలాంటివి ఆమోదయోగ్యం కావని చెప్పారు. అజ్ఞానాంధకారాన్ని వ్యాప్తిచేసే అన్నిరకాల ధోరణులపై హేతుబద్ధత, మానవ హక్కులు, స్వేచ్ఛ, ఆధునికతలదే పైచేయి కావాలన్నారు.

శ్రీరాంసాగర్‌లోకి కొనసాగుతున్న వరద

1066.80 అడుగులకు చేరిన నీటిమట్టం

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీని పూర్తిస్థాయి నీటి మట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుతం 1066.80 అడుగులకు చేరుకుంది. దీని పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 90.31 టిఎంసీలు కాగా మంగళవారం నాటికి 23.43 టిఎంసీలకు చేరుకుంది. ఇన్‌ఫ్లో 46,975క్యూసెక్కులు ఉంది. దీంతో పాటు గైక్వాడ్, సింగూరు, కడెం ఎల్లంపల్లి ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. కడెంలోకి 1100 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తిస్థాయి నీటి మట్టం 700 అడుగులు కాగా మంగళవారం నాటికి 698.08 అడుగులకు చేరుకుంది. దీని పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 7.60 టిఎంసీలు కాగా ప్రస్తుతం 7.11 టిఎంసీలకు చేరుకుంది. ఎల్లంపల్లికి 3,382 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 485.56 అడుగులు కాగా ప్రస్తుతం 474.18 అడుగులకు చేరుకుంది. జైక్వాడ్ ప్రాజెక్టులోకి 31,599 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉంది. దీని పూర్తి స్థాయి నీటి మట్టం 1522 అడుగులుకాగా ప్రస్తుతం 1513.81 అడుగులకు చేరుకుంది.

కాంగ్రెస్ యాత్రలకు సన్నాహాలు

- ఆత్మగౌరవ పాదయాత్రకు భట్టి శ్రీకారం

- అధికార పార్టీని ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- అధిష్టానం ఆశీస్సులతో రెండు వారాల్లో కార్యాచరణ



హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: టిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో నిర్బంధకాండ, అణచివేతలు కొనసాగుతున్నాయని, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచేందుకు పాదయాత్ర చేపట్టాలని కాంగ్రెస్ పార్టీలో సన్నాహాలు జరుగుతున్నాయి. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పాదయాత్ర పేరుతో పాదయాత్ర చేపట్టేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క సమాయత్తమవుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పాదయాత్ర ప్రకటన చేసిన భట్టి ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిసింది. ఎన్ని అవాంతరాలు ఎదురైనా పాదయాత్ర చేపట్టి తీరుతామంటూ ఆయన తన సన్నిహితులవద్ద చెబుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానంతోపాటు కీలకనేతలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. నేరెళ్ల సంఘటనతో రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల్లో తీవ్రమైన భయాందోళన ఏర్పడిందని వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు పార్టీ అధిష్టానం ఆశీస్సులతో పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. పేదప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనే సంకేతాలు ఇచ్చేందుకు పాదయాత్రద్వారా భరోసా కల్పించాలని భావిస్తున్నారు. పాదయాత్రద్వారా అన్నివర్గాలను కలుపుకుపోయి అధికార పార్టీని ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలనే సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది. మొదట పాదయాత్రను ఖమ్మంజిల్లా నుంచి హైదరాబాద్‌కు నిర్వహించాలని భావించినప్పటికీ దాన్నీ రాష్ట్రం మొత్తం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. పాదయాత్రలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలపై ప్రధానంగా దృష్టిసారించనున్నారు. దళితులకు మూడెకరాల భూమి, తండాలను గ్రామపంచాయితీలుగా చేయడం, గిరిజన మైనార్టీల రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం, పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌ఇళ్లు, రైతురుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, దళితుడికి సిఎంవంటి హామీలతోపాటు రాష్ట్రంలో పోలీసులనిర్బంధం నేరెళ్లలో దళితులు, బలహీనవర్గాలపై పోలీసుల దాడులు, ఖమ్మం జిల్లాలో రైతులు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపడిగితే బేడీలు వేసిన సంఘటనలు, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ప్రభుత్వ వైఫల్యాలు వంటి ప్రధానమైన అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని యోచిస్తున్నారు. పేద వర్గాలు, రైతులు, యువత తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని వారికి వెన్నుదన్నుగా నిలిపేలా పాదయాత్రను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు అనుబంధ సంఘాలు యువజన సంఘలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలు, బిసి,ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ విభాగాలను పాదయాత్రలో భాగస్వామ్యం చేసి చైతన్య పరిచి పాదయాత్రను మరింత ఉధృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పక్కా ప్లాన్‌తో సిద్ధమవుతున్నారు. పాదయాత్రపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించి పాదయాత్రపై రూట్‌మ్యాప్ సిద్ధం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. పాదయాత్రలో భాగంగా అధికార పార్టీపై నిరసన గళాన్ని వినిపించేందుకు కవులు, కళాకారులు, కళాబృందాలను సిద్ధం చేస్తున్నారు. కళాకారులే తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలు ఊదారని, ముఖ్యమంత్రి కెసిఆర్ వైఫల్యాలను కళాకారులతోనే ఎండగట్టాలని భావిస్తున్నారు. నేరెళ్ల సంఘటన బడుగుల అణచివేతకు తార్కాణమని దీన్ని ప్రజాక్షేత్రంలోకి తీసుకెళ్లడానికి కవులు కళాకారులను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు భరోసా కల్పించడంతో పాటు పార్టీ బలోపేతమే తెలంగాణ ఆత్మగౌరవ పాదయాత్ర ప్రధాన ధ్యేయమని భట్టి విక్రమార్క అంతరంగికులతో చెబుతున్నట్లు తెలిసింది. రాజకీయ జెఎసినేత కోదండరామ్ యాత్రలను తెలంగాణ ప్రభుత్వం అడ్డుకుంటున్న నేపథ్యంలో అదే తరహా అడ్డుకునే చర్యలు చేపడినా, ఎలాంటి అవాంతరాలు ఎదురైనా పాదయాత్రను కొనసాగిస్తామని భట్టి గట్టి పట్టుదలతో ఉన్నట్లు తెలిసింది.

వార్త

చెడును సహించి ఊరుకుంటే అది మొత్తం వ్యవస్థనే విషపూరితం చేస్తుంది.

-నెహ్రూ

ప్రజాస్వామ్యాన్ని ప్రహసనంగా మార్చిన నంద్యాల

రాజ్యం వీరభోజ్యమన్నరాజులకాలంనాటి క్షేత్ర ధర్మాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నా రేమోగానీ ఏ రంగుపూసుకొనైనా ఎన్ని రాజకీయ టక్కుటమార విద్యలు ప్రదర్శించైనా విజయం దక్కించుకోవాలనే ఏకైక ధ్యేయంతో ప్రజాస్వామ్యంలో అడుగులు వేయడం దురదృష్టకరం. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా నంద్యాల శాసనసభా నియోజకవర్గానికి జరగనున్న ఉప ఎన్నికలకు వివిధ పార్టీలు చేసిన ప్రచారం, నేతలు వ్యవహరించినతీరు, కుమ్మరించిన కోట్లాది రూపాయల డబ్బు పరిశీలిస్తే ప్రజాస్వామ్యవాదులకు ఆందోళన కలిగిస్తున్నది. ఈ ఉప ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన తెలుగుదేశం, వైఎస్సార్సీల్లో ఎవరు గెలిచినా.. ఇప్పటికిప్పుడు జరిగే ప్రయోజనమేమీ ఉండదనేది అందరికీ తెలిసిందే. ఈ ఎన్నికల్లో పరాజయమైతే తెలుగుదేశం పార్టీకి అధికారం పోయే ప్రసక్తే లేదు.. పోనీ అలా అని వైఎస్సార్సీ అధికారంలోకి రాదు. కానీ 2019లో జరగబోయే సాధారణ ఎన్నికలకిది సెమీఫైనల్స్‌గా రెండు పార్టీలు మార్చివేశాయి. అందుకే రెండు పార్టీలూ అన్ని శక్తులూ ఒడ్డిపోరాడి ప్రతిష్టాకరంగామార్చాయి. ముఖ్యమంత్రి ఏకంగా రెండు రోజులు ఆ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ఓట్లు అభ్యర్థించారంటే.. పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైఎస్సార్సీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అయితే కాలికి బలపం కట్టుకుని ఇంటింటికీ మెట్లెక్కి ఓట్లు అభ్యర్థించారు. ఒంటిచేత్తో ఒంటరిపోరాటంతో గత ఎన్నికల్లో 60 సీట్లు గెలిపించిన నేత ఒక్క సీటుకోసం ఎండావానా లెక్కచేయకుండా, ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా తిరిగారంటే ఎంత ప్రతిష్టాకరంగా తీసుకున్నారో తెలుసుకోవచ్చు. ఇక రెండు పార్టీల నుంచీ నేతలు వందల సంఖ్యలో అక్కడ మకాం వేశారు. ఎండ పొడగిట్టని కొందరు మంత్రులైతే.. చెమటపట్టే శ్రమే చేయాల్సి వచ్చింది. ఇక పార్టీ మార్పిడులు.. చొక్కాలు మార్చుకున్నంతగా జరిగిపోయాయి. రెండు పార్టీలు ఒకరిని మించి మరొకరు నీళ్లలా డబ్బును ప్రవహింపచేశారు. వెయ్యి రూపాయల నుంచి మొదలైన ఓటు కొనుగోలు ఐదారు వేల రూపాయలకు వెళ్లిందని ప్రచారం జరుగుతోంది. మొత్తం 80 కోట్ల రూపాయలకు పైగా పంపణీ చేసినట్లు చెబుతున్నారు. ఎంతవరకూ నిజమో ఏమోగానీ రెండు పార్టీలు డబ్బుపైనే నమ్మకం పెట్టుకున్నాయనే విమర్శలు పెల్లుబుకుతున్నాయి. నంద్యాల నియోజక వర్గంలో రెండు లక్షల పద్దెనిమిది వేల ఎనిమిది వందల యాభై ఎనిమిది మంది ఓటర్లు ఉండగా, ఇందులో 70 శాతానికి పైగా పంపిణీ చేసినట్లు కార్యకర్తలే చెప్పుకుంటున్నారు. దేశంలోనే నంద్యాల ఉప ఎన్నిక ఖరీదైందిగా నమోదు చేసుకోబోతోందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక ఒకరిపై ఒకరు చేసుకున్న విమర్శలు తారాస్థాయికి చేరాయి. కొందరు నేతలు తమ పరిధిదాటి ఆలోచనారహితంగా విమర్శలు గుప్పించారు. కాలుజారితే వెనక్కి తీసుకోవచ్చు, మాట జారితే చేయగలిగింది ఉండదనే నానుడిని విస్మరించారు. వ్యక్తిగత దూషణలకు కూడా తెగబడ్డారు. మొత్తం ఈ ఎన్నికలు ఒక ప్రహసనంగా తయారయ్యాయనే విమర్శలు అంతటా వినిపిస్తున్నాయి. పెట్టుబడి, రాబడి తిరిగి పెట్టుబడి ఇలా రాజకీయాలు విషవలయంగా మారుతున్నాయనేందుకు ఈ ఎన్నికలు తాజా నిదర్శనంగా చెప్పొచ్చు. రెండు పార్టీలు ఎన్నికల కమిషన్‌కు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. వాస్తవంగా నంద్యాలలో ఏంజరిగిందో నాయకులకే కాదు, ఆ ప్రాంత ప్రజలతోపాటు రెండు రాష్ట్రాల నేతలకూ తెలియంది కాదు. అయితే ఇంత బాహాటంగా డబ్బు పంచుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తుంటే ఎన్నికల కమిషన్ ఏంచేసేందనే ప్రశ్న ఉదయించక తప్పదు.


ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణంవంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఊపిరి. అందుకే భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో దేశంలోని చట్టసభలకు ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటుచేశారు. మొదట్లో ఏకసభ్య కమిషన్‌గా ఏర్పడినా.. ఆ తర్వాత త్రిసభ్య కమిషన్‌గా రూపాంతరం చెందింది. ఎన్నికల్లో ఎలా ప్రచారం చేయాలి, ఎంత డబ్బు ఖర్చుపెట్టాలి, సభలు, సమావేశాలు ఏ సమయం వరకూ నిర్వహించుకోవచ్చు, ఎన్ని వాహనాలు వాడాలి తదితర విషయాల్లో స్పష్టమైన నిబంధనలతో ఎన్నికల నియామవళిని రూపొందించారు. ఈ నియమ నిబంధనలన్నీటినీ చాలాకాలం ఫైళ్లలోనే నిద్రపుచ్చారు. ఎన్నికల కమిషనర్‌గా శేషన్ నియామకం జరిగిన తర్వాత కమిషన్‌కు ఎక్కడాలేని గుర్తింపు, ప్రాముఖ్యత వచ్చింది. ఉన్న చట్టాలతో ఎంతవరకు చేయవచ్చునో ఆయన చేతల్లో చూపించారు. డబ్బులు పంచడమేకాదు, స్తంభాలకు జెండాలు కట్టాలన్నా, గోడల మీద రాయాలన్నా కొందరి నాయకులకు పగటిపూటే కలలు తెప్పించారు. ఇదే అధికారులు ఆనాడు ఎంతటి సమర్థవంతంగా వ్యవహరించారో వేరే చెప్పక్కరలేదు. మళ్లీ పరిస్థితి మామూలుకు వచ్చేసింది. ఎన్నికలు సంపన్నుల గుత్తసొత్తుగా మారుతున్నాయి. ప్రజాసేవ పేరుతో వ్యాపారాలు చేస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధిగా ఎన్నికైనవారు తాము పెట్టిన పెట్టుబడికి రెండింతలు సంపాదించి మళ్లీ ఎన్నికలకు సిద్ధపడుతున్నారు. నిజాయితీపరులు, సామాన్యకార్యకర్తలు ఎన్నికల పోటీకి దూరమైపోతున్నారు. రాజకీయాలు రానురానూ కలుషితమైపోతున్నాయి. పరిస్థితి ఇలాగేకొనసాగితే ప్రజాసేవకే అర్థం మారిపోవడం ఖాయం.

❝ అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభలు జరుగుతున్నతీరు కొంతమందికి ఆందోళన, బాధ కలిగిస్తోంది. సభల పనితీరు మారాలి.❞



■ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

❝ ఎన్నడూ భారత్ మరో దేశంపై దాడి చేయలేదు. విస్తరణవాద దృక్పథం భారత్ నైజం కాదు. ❞



■ కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్

ప్రజావాక్కు



పనిచేయని ప్రభుత్వాలు ఎందుకు?

తమది విలక్షణమైన పార్టీ, విలువలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా బిజెపి నాయకులు ఇలాంటి మాటలు చెపుతుంటారు. చేతల్లోకి వచ్చే సరికి మాత్రం ఏ పనిచేయరు. ఆ మధ్య అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో తరువాత మణిపూర్, గోవాలలో అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఈ రాష్ట్రాలలో అధికారం కోసం వారు చేసిన నికృష్టపు పనులు అన్నీ ఇన్నీ కావు. ఇవి చాలక బీహార్ మహాకూటమి ప్రభుత్వంలో చీలికలు తెచ్చి రాజకీయ లబ్ధిపొందారు. ఈ మధ్యనే జరిగిన గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో తాము గెలవటంకోసం కాక ప్రత్యర్థిని గెలవకుండా చేయడం కోసం పడరానిపాట్లు పడ్డారు. చేయకూడని పనులన్నీ చేసారు. ఆ రాష్ట్రంలో తమ రాజకీయ ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. గతంలో ఇలాంటి పనులను చేసిన వారిని విమర్శించి ఇప్పుడు వారి దారిలోనే పయనిస్తున్నారు.

● ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

వేచి చూద్దాం

ఒక ప్రభుత్వఉద్యోగి నేరంచేసి దోషిగా నిర్ధారించబడిన నాడు అతడిని ఉద్యోగంలో కొనసాగేందుకు అనర్హుడిగా ప్రకటిస్తూ ప్రభుత్వం అతడికి జీవనాధారమైన ఆ ఉద్యోగం నుంచి శాశ్వతంగా తొలగిస్తుంది. అదే అటువంటి నేరాన్నే చేసి దోషిగా నిర్ధారించబడిన ఒక ప్రజాప్రతినిధిని మాత్రం ఆరు సంవత్సరాలు ఎన్నికల్లో పాల్గొనేందుకు అనర్హుడిగా ప్రకటిస్తూ శిక్ష విధిస్తుంది. ఆ ఆరు సంవత్సరాల కాలం పూర్తిఅయిన పిదప అతడు మరల నిరభ్యంతరంగా ఎటువంటి మచ్చలేకుండా ఎన్నికల్లోపోటీ చేయవచ్చు. నెగ్గి పాలనలో భాగస్వాముడు కావచ్చు. అందుకు ఎటువంటి అవరోధాలు, ఆక్షేపణలు ఉండవు. అటు ప్రభుత్వ ఉద్యోగి, ఇటు ప్రజాప్రతినిధి ఇద్దరూపాలనలో సహచరులైనప్పుడు ఒక నేరం విషయంలో ఇద్దరికి శిక్షల్లో ఇంత అంతరం ఎందుకు?

● బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

మట్టి వినాయకులనే పూజిద్దాం

దేశవ్యాప్తంగా అంతటా వినాయకుడిని ప్రతిష్టించే మండపాలు సిద్ధమవుతున్నాయి. ప్రతిష్టించిన రోజు నుండి తొమ్మిది రోజుల వరకుభజనలు, సంగీత పరికరాలతోసాధనాలు, దాండీయా ఆటలు, కులమత బేధాలు లేకుండా చిన్నా పెద్దా అందరు ఆనందంగా పండుగ జరుపుకోవడం జరుగుతుంది. ఇదంతా ఒక భాగమైతే కృత్రిమంగా ఆర్సెనిక్, సీసం వంటి రసాయనాలతో చేసిన వినాయకులను నీటిలో వేయడంవల్ల నీటి కాలుష్యం దెబ్బతినడంతో పాటు వాటిని తాగడంవల్ల జీవులు చనిపోయే ఆస్కారాలు ఎంతైనా ఉన్నాయి. వినాయకుల తయారీదారులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పదార్థాన్ని వాడి ఎన్నిరోజులైనా కరగకుండా ఉండే విధంగా తయారుచేసి నీటికాలుష్యానికి కారణభూతమవుతున్నారు. అందుకే మట్టి వినాయకులను చెరువులో తయారు చేసి పూజిస్తే మంచిది. మళ్లీ ఆ మట్టిచెరువులో రెండు మూడు రోజులకే కరిగిపోతుంది. దీనివల్ల ఎటువంటి ప్రమాదం ఉండదు.

● గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

విస్తరిస్తున్న అవినీతి

ఈ మధ్య అవినీతి నిరోధక శాఖ అధికారులు లంచగొండి ఉద్యోగులను పట్టుకొని శిక్షిస్తున్నారు. అయినా ఉద్యోగుల్లో చాలా మంది లంచాలు తీసుకుంటూనే ఉన్నారు. లంచం ఇవ్వడం, పుచ్చుకోవడం రెండూ నేరాలనేమాట కేవలంసూక్తిగానే మిగిలిపోయింది. ఎ.సి.బి దాడుల్లో పట్టుబడుతున్నవారు కొన్ని నెలల తర్వాత అదే ఉద్యోగంలో మళ్లీ కుదురుకుంటున్నారు. ఏదో మూడు నెలలు సస్పెన్షన్‌లో ఉండి తిరిగి ఉద్యోగంలో చేరుతున్నారు. శిక్షల బెదురు ఎంత మాత్రం లేకపోవడమే అవినీతి విస్తరణకు అసలు కారణం. లంచాలు ఇచ్చిన వారు పుచ్చుకున్నవారికి వెంటనే శిక్షలు విధించాలి. అప్పుడే అవినీతి ఉధృతికి కొంతైనా కళ్లెం పడుతుంది.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ఎవరి స్వార్థం వారిదే

జిఎస్‌టి కలసాకారమైందని సరికొత్త చరిత్ర సృష్టించామని ఒకే దేశం ఒకే పన్ను ఒకే మార్కెట్ స్వప్నం జైట్లీ సాకారం చేసుకున్నారు. అందరినీ కలుపుకుని పోగలమని ఈ అతిపెద్ద పన్ను సంస్కరణ నిరూపించిందని మురిసిపోతున్నారు. కొన్నాళ్లు గడిస్తేనే గాని దీని మంచి చెడ్డలు తెలియవు. అలాగే బుద్ధభగవానుని స్మారకం నిర్మించడం తన కల అని అది సాకారమైతే ప్రపంచం నలుమూలలనుండి ప్రజలు ఇక్కడకు వస్తారని ప్రధాని మోడీ అంటున్నారు. ఎవరి కలవారు ఈ విధంగా నెరవేర్చుకుంటున్నారు.

● పి. సీతారామరాజు, విజయనగరం

భయపెడుతున్న ఆటోలు

ఆటోల దూకుడుకు జనం బెంబెలెత్తిపోతున్నారు. నగరాలలో అధికసంఖ్యలోఉన్నఆటోలు నిబంధనలు పాటించకజనాన్ని ఇబ్బందులపాలు చేస్తున్నాయి. చాలా ఆటోలకు, కుడి, ఎడమ రెండువైపులా అద్దాలు ఉండవు. దీంతో వెనుక నుండి వస్తున్న వాహనాలను గమనించక ఆకస్మాత్తుగా పక్క నుండి రోడ్డు మధ్యకు మళ్లిస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అతివేగం, అనవసరమైన కటింగ్‌లు, మలుపుల వద్ద వేగం తగ్గించక టర్నింగ్‌లు చేయడం తదితర కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయి. కల్తీ ఇంధనాన్ని నింపి కాలుష్యాన్ని పెంచుతున్నాయి. అధికారులుఆటోల గమనంపై ఒకన్ను ఉంచాలి. రెండువైపులా అద్దాలు లేకపోయినా, అతివేగంతో నడిపినా, ప్రమాదకర డ్రైవింగ్‌చేసినా భారీగా జరిమానా విధించాలి.

● సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్

స.హ చట్టాన్ని సమాధి చేస్తున్నారు

ఎ.పి స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఎ.పి శాక్సు) గత కొని సంవత్సరాలుగా సమాచార హక్కు చట్టాన్ని అపహాస్యం చేస్తుంది. గత ఆరునెలలుగా ఆపరిస్థితి మరీ దారుణంగా తయారైంది. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ విధులు, టూర్ డైరీ తదితర ప్రజా సంబంధిత అంశాలతో కూడిన సమాచారాన్ని కోరుతూవైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి కార్యాలయానికి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాల్ని కోరితే వారు సెక్షన్6(3)ప్రకారం ప్రాజెక్టు డైరెక్టర్, ఎ.పి శాక్సుకు పంపి సమాచారం నేరుగా దరఖాస్తుదారునికి పంపాల్సింది గాసూచించారు. 40రోజులైనావారుస్పందించకపోవడం దారుణం.

● టి.సురేష్‌కుమార్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

---

వైద్య పరికరాలకు విదేశాలే గతి!

డాక్టర్ బి.రామకృష్ణ

ఆరోగ్య పరిరక్షణలో వైద్యయంత్ర పరికరాలు కీలకమైనవి. వైద్యునికి ఎంత పరిజ్ఞానం ఉన్నా రోగ నిర్ధారణలో యంత్ర పరికరాల సహాయం లేనిదే ఒక కొలిక్కి రాలేరు. కావలసిన వైద్య పరికరాలు లేక ఎన్నో ప్రభుత్వ వైద్యశాలలు రోగులకు సరైన వైద్యం అందించలేక పోతున్న సంగతి చాలా మందికి అనుభవమే. దూది ఉంటే ఐయొడిన్ ఉండదు. ఇసిజి పని చేస్తే ఎక్సరే పనిచేయదు. ఇదీ మనదేశంలోని వైద్యరంగం పరిస్థితి. ఆధునిక విధానాలు ఎన్నో వైద్యరంగంలో చోటుచేసుకుంటున్నాయి. కానీ దానికి తగ్గట్టు వైద్య పరికరాలు, ఉపకరణాలు అందుబాటులో లేక విదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది. వాటిని ఎలా ఉపయోగించాలో తెలిసిన సుశిక్షితులైన సిబ్బంది కూడా మనదేశంలో చాలా తక్కువలో ఉన్నారు. ఈ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే స్వదేశీ పరిజ్ఞానంతో పరికరాలను , ఉపకరణాలను తయారు చేసుకునే సామర్థ్యం సంతరించుకోగలగాలి. జ్వర తీవ్రతను ధర్మామీటర్, హృదయ స్పందనను స్టెతస్కోప్ ద్వారానే తెలుసుకోగలుగుతారు. మధుమేహం, రక్తపోటు తెలుసుకోడానికి కూడా వైద్య పరికరాలే అవసరమవుతాయి. రోగులు ఆస్పత్రికి వెళ్లారంటే ఎక్సరే, ఈసిజి, సిటిస్కాన్ అల్ట్రాసౌండ్ వంటి పరికరాలు ఏవైనా ఏసమయంలోనైనా ఉపయోగించవలసిందే. ఈ వైద్య పరికరాలు, ఉపకరణాలు ఎక్కువశాతం విదేశాలనుంచి దిగుమతి చేసుకోవలసి వస్తోంది. జపాన్, జర్మనీ, అమెరికా, బ్రిటన్, ఇటలీ, కెనడా, ఐర్లాండ్, స్విట్జర్లాండ్, స్వీడన్, డెన్మార్క్, ఫ్రాన్స్, ఇజ్రాయిల్, నెదర్లాండ్స్ తదితరదేశాల నుంచి ఈ పరికరాలు దిగుమతి అవుతుంటాయి. వీటి కోసం కొన్నికోట్ల రూపాయలు వెచ్చించక తప్పడం లేదు. ఈ వైద్య పరికరాల తయారీలో చైనా అన్నిదేశాల కన్నా ముందంజ వేస్తోంది. మార్కెట్‌లో 30 శాతం వాటా చైనాదే. ఈ వైద్య పరికరాలకు ఎంతో గిరాకీ ఉంది. వీటిని తయారు చేసే పరిశ్రమలకు ఎగుమతి చేసుకొనే అవకాశాలున్నాయి. అయినా ఏం లాభం? కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏవీ ఈ అవసరా లపై దృష్టిపెట్టడం లేదు. విదేశాల నుంచి దిగుమతి చేసుకొంటు న్నందున దిగుమతి సుంకం, కస్టమ్స్ సుంకం, రవాణా ఖర్చులన్నీ కలిపి అసలు ధర కన్నా తడిసి మోపెడవుతోంది. దీనికితోడు ఈ కొనుగోలు లావాదేవీల్లో దళారీల ప్రమేయం కూడా ఎక్కువే. వారి ద్వారా ఆర్డరు ఇచ్చినా ఆయా పరికరాలు, యంత్రాలు వచ్చే సరికి ఆరు నెలల కాలం పడుతోంది.

వైద్యపరికరాలు, ఉపకరణాలకు 247కోట్ల డాలర్లు, కన్స్యూమబుక్స్, డిస్పోజబుక్స్‌కు 131 కోట్ల డాలర్లు, ఇంప్లాంట్స్‌కు 35 కోట్ల డాలర్లు, వీటితోపాటు వైద్యానికి 65 కోట్ల డాలర్ల వరకు వెచ్చించవలసి వస్తోంది. ఇంత ఎక్కువ వ్యయం వైద్యరంగానికే అవుతుంటే మనదేశ ఖజానాఎంత నష్టపోతుందో ఊహించాల్సిందే. అంతేకాదు ఈ పరికరాల నిర్వహణ, మరమ్మతులు చేసే సామర్థ్యం కూడా మనదేశంలో లేదు. విదేశా లనుంచి నిపుణులు వస్తేనే కానీ పనులు సాగవు. యుపిఎ ప్రభుత్వ హయాంలో వైద్యపరి కరాల ఉత్పత్తికి సన్నాహాలు జరిగినా కార్యరూపం దాల్చలేదు.

2014లో అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం భారత్‌లో తయారీ అనే నినాదాన్ని ప్రచారంలోకి తెచ్చి ఈ వైద్యపరికరాల ఉత్పత్తిని చేపట్టడానికి పూనుకుంది. 25ప్రాధాన్యరంగాల్లో ఈ వైద్య పరికరాల ఉత్పత్తిని కూడా చేర్చింది. విదేశీ సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడులతో వైద్యపరికరాల ఉత్పత్తిని భారీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. దీనికోసం టాస్క్‌ఫోర్సును ఏర్పాటు చేసింది. ఈ ప్రయత్నాల్లో భాగంగా డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ సరవణబిల్లును ముందుకు తెచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్థానికంగా తయారయ్యే వైద్యపరికరాలను, యంత్రాలను, కొనుగోలుచేస్తే స్వదేశీ సంస్థలకు ప్రోత్సాహకరంగా ఉంటుందని ఈ మేరకు స్వయం ప్రతిపత్తి గల సంస్థను ఏర్పాటు చేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం నెలకొల్పాలని టాస్క్ ఫోర్సు సిఫారసులు చేసినా అని బుట్టదాఖలయ్యాయే తప్పఅమలుకు నోచుకోలేదు. 2025 నాటికి దేశం వైద్య యంత్ర పరికరాల మార్కెట్ ఐదువేల కోట్ల డాలర్లకు చేరవచ్చని అంచనాగా తెలుస్తోంది. ఆ మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వదేశ సంస్థలను ప్రోత్సహించి ఈపరికరాల ఉత్పత్తి జరిగేలా కృషి చేయాల్సి ఉంటుంది. నాణ్యమైన వైద్యయంత్రాలు, పరికరాలు స్వదేశంలో తయారు కావాలంటే ఆధునిక పరిజ్ఞానం అవసరం. కావలసిన ముడి సరుకులను సమకూర్చుకోవాలి. భారీ ఎత్తున ఈ తయారీ కేంద్రాలను, పార్కులను ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ ప్రయివేట్ భాగస్వామ్య విధానాలను అనుసరించాలి. సాంకేతిక నిపుణుల కొరత లేకుండా నైపుణ్యశిక్షణ కేంద్రాలు నిర్వహించాలి. ఇవన్నీ అను కూలిస్తే స్వదేశీ పరికరాల ఉత్పత్తి భారీగా సాగుతుంది. ఫలితంగా విదేశీ సంస్థల నుంచి దిగుమతులు తగ్గుముఖం పడతాయి. నాణ్యమైన వైద్యసేవలు చౌకగా అందుబాటులోకి వస్తాయి. ఈ తయారీ కేంద్రాల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. అమెరికా, చైనా, జపాన్ దేశాలు స్వయంగా ఈ పరికరాలను తయారు చేసుకోవడంవల్లనే ఆరోగ్య, వైద్యసేవలు రోగులకు చౌకగా, నాణ్యంగా సమకూరుతున్నాయి.

ఈ విధంగా భారత్ కూడా ప్రయ త్నిస్తేనే వైద్యరంగానికి మంచిరోజులు వస్తాయి. తెలంగాణలో సంగా రెడ్డిజిల్లాలోని సుల్తాన్‌పూర్‌లో 250ఎకరాల్లో వైద్యపరికరాల పార్కు ప్రారంభమయింది. ఔషధ, బయోటెక్ రంగంలో తెలంగాణ ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ వైద్యపరికరాల ఉత్పత్తిమాత్రం ఇక్కడ జరగడంలేదు. ఈ కొరతను గమనించి వైద్యపరికరాల తయారీ పార్కును ప్రారంభించారు. మొదట్లోనే 14సంస్థలతో ఒప్పందాలు కుదిరాయి. 50 వేలకోట్ల రూపాయలకుపైగా పెట్టుబడి పెట్టడానికి సిద్ధమయ్యాయి. ఈ యూనిట్లు ఉత్పత్తి ప్రారంభిస్తే మూడు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. పరికరాల తయారీకాకుండా పరిశోధనలకు కూడా ఈ పార్కు వేదికగా ఉంటుంది. ట్రిపుల్ ఐటి సహకారంతో పార్కును నిర్వహిస్తారు. ఇంకా ఇటువంటి పరిశ్రమలు పెట్టడానికి ఎవరైనా ముందుకువస్తే ఆసంస్థలకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తారు. పరికరాల తయారీకోర్సుల్లో విదేశీసాంకేతిక నిపుణులతో యువతకు శిక్షణ ఇస్తారు. కేంద్ర ప్రభుత్వ పథకాల కింద పారిశ్రామిక సమూహాల ఏర్పాటును ప్రోత్సహిస్తారు. ఇదే విధంగా ఆంధ్రలోనూ వైద్య పరికరాల తయారీపై చంద్రబాబు ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించింది. విశాఖ జిల్లా నడుపూరులో ఆంధ్రా మెడికల్ టెక్‌జోన్ లిమిటెడ్ పేరున వైద్యపరికరాల పార్కు నిర్మాణానికి గత ఏడాది ఆగస్టులో ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. దాదాపు 300 సంస్థలకు 226 ఎకరాల భూమిని సమకూర్చారు. 30వేల కోట్ల పెట్టుబడితో చేపట్టిన ఈ ప్రాజెక్టులో 25వేల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా వేస్తున్నారు. అధునాతన వైద్యయంత్ర పరికరాల ఉత్పత్తికి కేంద్రస్థానంగా విశాఖను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో చంద్రబాబు ముందడుగు వేస్తున్నారు.

భారత్‌లో రోగుల సంఖ్యకోట్ల సంఖ్యను దాటిపోతోంది. వైద్య చికిత్స వ్యయం కూడా అంచనాలకు అందడం లేదు. శ్రీమంతులు తప్ప సామాన్యులు, పేదవర్గాలు వైద్యం చేయించుకోలేకపోతున్నారు. ఔషధాల ధరలు, డాక్టర్ల ఫీజులు, ఆస్పత్రుల ఫీజులు, భరించడం కష్టమవుతోంది. రోగనిర్ధారణ పరీక్షలకు ఉపయోగించే పరికరాలు అందుబాటులో ఉండటం లేదు. అమెరికా, జపాన్, జర్మనీ దేశాలు ఈ విషయంలో ముందు చూపుతో వ్యవహరించి వైద్యానికి కావలసిన ఆధునిక విధానాలు, వనరులు సమకూర్చుకోగలుగుతున్నాయి. అందరికీ వైద్యం చౌకంగా, నాణ్యంగా ఉండేలా చూస్తున్నాయి. ఆ దేశాలతో పోల్చితే భారత్ చాలా వెనుకబాటులో ఉందని చెప్పవచ్చు. ముఖ్యంగా వైద్యపరికరాల తయారీలో శ్రద్ధ చూపించక పోవడం ఈ పరిస్థితికి కారణమవుతోంది. ఇతర దేశాలపై అన్నిటికీ ఆధారపడకుండా స్వయంగా పరికరాలను తయారు చేసే సామర్థ్యం పొందగలిగితేనే ఈ సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. ❐

(మదర్ థెరిస్సా సర్వీస్ కేర్ సెంటర్)

నవీకరణ బాటలో న్యాయస్థానాలు

ఎం. మరియాదాస్

కోర్టు గదుల్లో సిసిటివి కెమెరాలు ప్రవేశపెట్టాలం టూ సుప్రీంకోర్టు ఆదేశించడం మంచి పరిణామంగా న్యాయవాదులు భావిస్తున్నారు. సబార్డినేట్ కోర్టుల్లో సాగుతున్న విచారణను ఆడియో, వీడియో రికార్డు చేస్తే ఎంతవరకు సక్రమంగా విచారణ సాగుతుందో ప్రజలందరికీ తెలుస్తుంది. కోర్టులు ఇప్పుడు ఆధునికతను సంతరించుకుంటున్నాయి. కోర్టు కేసుల విచారణలో పారదర్శకతతోపాటు సత్వరంగా న్యాయం అందించేందుకు అవకాశాలు ఏం ఉన్నాయో అవన్నీ వినియోగించుకోడానికి ప్రయత్నిస్తున్నాయి. అంతేకాకుండా ఇ-కోర్టు ప్రాజెక్టును చేపట్టి కేసులకు సంబంధించిన దస్త్రాలను కంప్యూటరీకరించేందుకు అన్ని హంగులు సమకూర్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కోర్టు గదుల్లో సిసిటివి కెమెరాలను ప్రవేశ పెట్టడానికి పూనుకోవడం విప్లవాత్మకమైన మార్పు అనే చెప్పవచ్చు. ఈ పరిణామాలను న్యాయకోవిదులు స్వాగతిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ జడ్జి జస్టిస్ గోపాలకృష్ణ తామాడ ఈ విధానం వల్ల కోర్టువిధానాల్లో పారదర్శకత లభిస్తుందని కేసు నిర్వహణలో సరైన రీతి కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల విచారణ ప్రక్రియలో వేగం పెరుగుతుందని రికార్డయిన విచారణను మళ్లీ పరిశీలించుకోడానికి దానివల్ల తరువాత విచారణ ఎలా నడిపించాలో తెలుస్తుందన్నారు. 1872లో రూపొందిన ఇండియన్ ఎవిడెన్స్ యాక్టుకు అవసరమైన సవరణలు చేసి ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని న్యాయవిచారణ ప్రక్రియ రూపొందించుకోవాలని సూచించారు. కోర్టుకు హాజరైన అడ్వకేట్లు, జడ్జిలు, సాక్షులు, న్యాయవాదులు, అందరిపైనా కోర్టు విచారణ వీడియోరికార్డింగ్ ప్రభావం ఉంటుందని ఎపి హైకోర్టు మాజి జడ్జి జస్టిస్ పి. లక్ష్మణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎవరి ప్రవర్తనయినా సరిగ్గాలేకున్నా అది వీడియో ద్వారా వెల్లడై వారి హోదాకు భంగకరమవుతుందన్నారు. ఇంతవ రకు ప్రిసైడింగ్ ఆఫీసర్లు తమ పని గంటల్లో ఎలా పనిచేస్తున్నారో తనిఖీ చేసే వ్యవస్థ లేదని, ఇప్పుడు వారి పనితీరును సమీక్షించడా నికి వీలవుతుందన్నారు. ప్రస్తుతం వీడియోపుటేజి న్యాయవాదులకు, లిటిగెంట్లకు, ప్రజలకు చూపించడం సమాచార హక్కు కింద నిషేధ మయినప్పటికీ సమీప భవిష్యత్తులో అందరికీ చూపించే పరిస్థితిని సుప్రీంకోర్టు ఆలోచించవలసి వస్తుందని అభిప్రాయపడ్డారు.

కోర్టు గదులు, ఆవరణల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయడం అవసరమని, ప్రతిరాష్ట్రంలో కనీసం రెండు జిల్లాల్లోనైనా ఈ విధానంఅమలు చేయాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. 2017మార్చిలో జస్టిస్ ఎకె గోయెల్, జస్టిస్ యుయు లలిత్‌తో కూ డిన ధర్మాసనం కోర్టు గదుల్లో సిసిటివి కెమెరాలు ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ పుటేజీని ఎవరి స్వప్రయోజనాల కోసమైనా ఉపయోగపడకుండా ఉండేలా చూస్తామని భరోసా ఇచ్చింది. హైకోర్టుసమిక్షపైనే ఇది ఎప్పుడైనా వినియోగించదమవు తుందన్నారు. మొదట్లో కోర్టు విచారణను వీడియోరికార్డింగ్ చేయ డానికి కేంద్ర ప్రభుత్వ అభిప్రాయంతో ఏకీభవించి ధర్మాసనం ఒప్పు కోలేదు. సత్పరిపాలనా విధానాలను ప్రోత్సహించడానికే సిసిటివి కెమెరాలు ఉపయోగపడాలన్న కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని ధర్మాసనం అంగీకరించింది. అయితే ప్రద్యుమన్ బిష్ట్ పిటిషన్‌ను విచారించేటప్పుడు కోర్టు విచారణ వీడియోరికార్డింగ్ చేయవలసిన అవసరం ఉందన్న అభ్యర్థనను మన్నించి ఈ అంశం పరిశీలనకు వచ్చింది. ప్రద్యుమన్ తన వైవాహిక వివాదంపై కోర్టులో విచారణ పారదర్శకంగా సవ్యంగా ఉండడానికి వీడియో రికార్డింగ్ చేయాలన్న అభ్యర్థనను సుప్రీంకోర్టు మన్నించి 2017 మార్చి 28న కోర్టుల్లో సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ప్రతి రాష్ట్రంలో కనీసం రెండుజిల్లాల్లో అలాగేకేంద్రపాలిత ప్రాంతంలో ఆడియో రికార్డింగ్ అవసరం లేకుండా సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించామని ధర్మాసనం పేర్కొంది. అయితే కొన్ని హైకోర్టులు ఆడియో రికార్డింగ్ ను కూడా అనుమతించాలని సూచించడంతో ధర్మాసనం తమ ఆదేశాలను ఆగస్టు14న సవరించింది. కోర్టు గదుల్లో అమర్చిన సిసి టివి కెమెరాల ఫుటేజిని ఆర్‌టిఐ చట్టం ప్రకారం ఎవరూ పొందలేరని, కానీ హైకోర్టు అనుమతిస్తే పొందవచ్చని ధర్మాసనం వివరిం చింది. ఈ సిసిటివి కెమెరాల ఏర్పాటుకు సంబంధించి సుప్రీం కోర్టు ఈ- కమిటీతో సంప్రదించాలని ధర్మాసనం కేంద్ర సమాచార సాంకేతిక మంత్రిత్వశాఖకు సూచించింది. ఇదే విధమైన ఆదేశాలు ట్రైబ్యు నల్స్‌కు ప్రభుత్వం జారీ చేస్తుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ రికార్డింగ్స్ రాజ్యాంగపరమయిన అధికార యంత్రాంగానికి హైకోర్టులకు ఉపయోగపడతాయని పేర్కొంది.

కోర్టుల్లో డిజిటలీకరణ

డిజటలీకరణ దిశగా ఉమ్మడి హైకోర్టు ముందుకు సాగుతోంది. ఇందుకు సంబంధించి న్యాయస్థాన ఇ-కోర్టు కమిటీ ఇప్పటికే ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. 2007లో కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులు, ఇ-కోర్టు ప్రాజెక్టును చేపట్టాయి. దశలవారీగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తూ వస్తున్నాయి. రెండేళ్ల క్రితమే అంటే 2015 నాటికే దేశంలోని 14వేల జిల్లా కోర్టుల్లో కంప్యూటరీకరణ పూర్తయింది. ఇ-కోర్టుల ప్రాజెక్టును పూర్తి చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కావలసిన నిధులు కేటాయిస్తున్నాయి. ఇప్పటికే కేసుల వివరాలను తెలుసుకోడానికి 'నేషనల్ డేటా గ్రిడ్' ఏర్పాటైంది. దీని ద్వారా ఏ న్యాయస్థానంలో ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయో, ఏదశలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. ప్రస్తుతం ఉమ్మడి హైకోర్టులో ఏ కోర్టులో ఏ కేసు నడుస్తోందో స్పష్టంగా తెలిసేలా ప్రదర్శన ఫలకాలు ఏర్పాటు అయ్యాయి. ఈమేరకు ప్రత్యేకంగా రూపొం దించిన యాప్ ద్వారా ఆ వివరాలను మొబైల్ ఫోన్‌లో కూడా చూసు కునే అవకాశం కలుగుతోంది. ఇంతే కాకుండా కేసుల విచారణ సమయంలో రెండుసార్లు సంబంధిత న్యాయవాదులను సంక్షిప్త సందేశాల ద్వారా అప్రమత్తం చేసే వీలు కల్పించారు. కక్షిదారులకు తమ కేసు న్యాయమూర్తి వద్ద విచారణకు రావడానికి ముందు ఏడు కేసులు ఉండేటప్పుడు ఒకసారి, అలాగే మూడు కేసులున్నాయనగా మరోసారి ఈ ఎస్ఎంఎస్‌లు ప్రసారం అవుతాయి. త్వరలో ఇ-ఫైలింగ్ కూడా అమలులోకి వస్తే న్యాయవాదులు డాక్యుమెంట్లు, పిటిషన్లు కౌంటర్లు దాఖలు చేయడానికి కోర్టుకు రావలసిన అవసరం ఉండదు. కేవలం వాదనలు వినిపించడానికి మాత్రం న్యాయవాదులు కోర్టుకు రావలసి వస్తుంది. కక్షిదారులకు కూడా ఆన్‌లైన్ లోనే నోటీసులు అందుతాయి. డిల్లీ, ముంబై వంటి కోర్టుల్లో ప్రస్తుతం ఈ విధానాలు అవలంబిస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో 293కోర్టులకు గాను230న్యాయస్థానాలకు 156 జైళ్లతో అనుసంధానం ఏర్పడింది. దీంతో జైళ్ల నుంచి నిందితులను కోర్టుకు తీసుకురావాల్సిన అవసరం లేకుండా వీడియో లింకేజీ ద్వారా వారిని హాజరుపరిచి రిమాండ్ పొడిగించే వీలు కలిగింది. దీనివల్ల సమయంతో పాటు రవాణా, భద్రతా ఖర్చు ఆదా అవుతున్నాయి. హైకోర్టులోని ఓ న్యాయస్థాన హాలులో ప్రయోగాత్మకంగా ఏర్పాటైన ఇ-కోర్టును గత ఏడాది జూలైలో ప్రారంభించారు. అప్పట్లో రెండేళ్లకుసంబంధించిన రికార్డులు స్కానింగ్ అయి ఉన్నాయి. కంప్యూటర్ నోట్‌ప్యాడ్‌పై వాదనలను మార్కింగ్ చేసుకోవచ్చు. అలాగే నోట్స్ రాసుకోవచ్చు. హైకోర్టు తీర్పు వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చు. అయితే కేసుకు సంబంధించిన పత్రాలు సక్రమంగా స్కాన్ కాకపోతే ఇబ్బంది ఎదురవుతుంది. ఇ-కోర్టు ప్రక్రియకు అవాంతరాలు ఏర్పడతాయి. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పూర్తిస్థాయిలో నవీకరించి ఇ-కోర్టువిధానాన్ని ప్రారంభించాలని హైకోర్టు యోచించింది. భవిష్యత్తులో కాగితం అవసరం లేకుండా అన్నీ ఆన్‌లైన్ లోనే సేవలు అందించాలంటే ఇప్పటి నుంచే డేటాను భద్రపరచవలసి ఉంటుంది. పిటిషన్లను ఫైలింగ్ చేసేటప్పుడు కాగితాలతోపాటు ఎలెక్ట్రానిక్ కాపీలను సేకరించి ఉంచుకోవాల్సి ఉంటుంది. ఈ పద్ధతి సజావుగా ఇలాగే కొనసాగితే త్వరలో అన్నీ ఆన్‌లైన్ లోనే లభ్యమౌతాయి. ❐

దివ్యాంగ విద్యార్థులకు బోధించేవారేరీ?

పి.వి.ఆర్.మూర్తి

ప్రభుత్వపాఠశాలల్లో దివ్యాంగులైన విద్యార్థులకు బోధించడానికి తగిన ఉపాధ్యాయులు లేక ఈ ఏడాది విద్యార్థుల ప్రవేశం 33 శాతానికి దిగజారింది. రెగ్యులర్ పాఠశాలల్లో వీరిని చేర్పిస్తే తోటివారితో కలిసిమెలిసి ఎలా మసలాలో తెలుసుకొనే పరిజ్ఞానం పెరగడంతోపాటు చదువుల విలువ కూడా ఆకళింపు చేసుకుంటారన్న అభిప్రాయంతో తల్లిదండ్రులు మామూలు పాఠశాలల్లో వీరి ప్రవేశం కోసం ఆరాటపడుతుంటారు. అయితే దివ్యాంగులకు బోధించడానికి ప్రత్యేక ఉపాధ్యాయులు లేకపోవడం సమస్యగా మారింది. సర్వశిక్ష అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాఅభియాన్ పథకాల కింద దివ్యాంగులయిన విద్యార్థుల చదువులను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థికసాయం కల్పిస్తున్నా తరచుగా వీరు రెగ్యులర్ ఉపాధ్యాయుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడవలసి వస్తోంది.

రెగ్యులర్ ఉపాధ్యాయులు ఇతర విద్యార్థులకు బోధించడంతోనే సరిపోతోంది. ఇక వీరికి ప్రత్యేకంగా బోధించడం అదనపు భారంగా ఉంటోంది. దివ్యాంగులైన విద్యార్థులకు బోధించడం రెగ్యులర్ టీచర్లకు సాధ్యం కాదని, ఇందులో అనేక చిక్కులు ఉన్నాయని స్పెషల్ ఎడ్యుకేటర్ల ఫోరం చెబుతోంది. వీరి పరిజ్ఞానం కొన్ని వర్కుషాపులకు పాల్గొనడం వరకే పరిమితమని పేర్కొంది. దివ్యాంగులయిన విద్యార్థులు పై తరగతులకు సంఖ్యాపరంగా ప్రొమోట్ అవడంతప్ప ఇంకేమీ ఉండదని అన్నారు. దివ్యాంగులయిన విద్యార్థులు మిగతా విద్యార్థులతో సమానంగా చదువులు నేర్చుకునేలా ప్రత్యేకమయిన బోధకులు అవసరం. దివ్యాంగులయిన విద్యార్థులతో నిత్యం అంటిపెట్టుకుని వారి గ్రహణశక్తిని బట్టి బోధించగల ప్రత్యేక ఉపాధ్యాయులు అవసరం. వినికిడి జ్ఞానం సరిగ్గాలేనివారు, దృష్టి లోపించినవారు, మానసిక వికలాంగులు ఈ విధంగా అనేక లోపాలతో దివ్యాంగుల విద్యార్థులుంటారు. మామూలు విద్యార్థుల్లా వీరికి బోధించడం నేర్పించడం సాధ్యంకాదు. వీరి లోపాలను అర్థం చేసుకుని చక్కగా బోధించగలిగే సుశిక్షితులయిన ఉపాధ్యాయులు ఉండాలి. అటువంటి వారు వీరిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించవలసి ఉంటుంది. ఎక్కువ సమయం వీరితో గడపవలసి ఉంటుంది. స్పెషల్ ఎడ్యుకేటర్స్ ఫోరమ్ జాతీయ కన్వీనర్ కల్పగిరి శ్రీను ఈ సమస్యలపై ప్రస్తావిస్తూ ఈ స్పెషల్ టీచర్ల ఉద్యోగాలలో 611కు పైగా ఖాళీలు ఉన్నాయని 316 వరకు స్పెషల్ అసిస్టెంట్ పోస్టులు ఉన్నాయని, మానవ వనరుల అభివృద్ధి శాఖ ఈ ఉద్యోగులకు అనుమతించిందని, అయితే ఇంతవరకు ఉద్యోగాల భర్తీ కాలేదని పేర్కొన్నారు. సంబంధిత అధికారయంత్రాంగాన్ని కలిసి విన్నవించడమయిందని చెప్పారు.

రాష్ట్రంలో దివ్యాంగులయిన విద్యార్థులు దాదాపు 6.3 లక్షల మంది వరకు ఉన్నారు. వీరిలో 30,111 మంది రెగ్యులర్ స్కూళ్లలో చదువుతున్నారు. 7500 మంది 'భవిత'సెంటర్లలో, 13వేల మంది ప్రభుత్వేతర సంస్థలకు చెందిన 68 స్కూళ్లలో చదువుతున్నారు. మరో 780 మంది ఆరు వికలాంగ సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుతున్నారు. మిగతా వారు 19ఏళ్ల వయస్సు వచ్చిన వారు ఎలాంటి అవకాశం లేక మిగిలిపోయారు. రాష్ట్రంలో తగినన్ని 'భవిత' సెంటర్లు, వికలాంగ సంక్షేమ గురుకుల పాఠశాలలు లేకపోవడంతో చాలా మంది ఎలాంటి చదువులకు నోచుకోలేక అలమటిస్తున్నారు. వీరి తల్లిదండ్రులు ఇంటివద్దనే వీరిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నారు. రెగ్యులర్ స్కూళ్లలో స్పెషల్ ఎడ్యుకేటర్లు లేకపోవడం కూడా ఒక సమస్య. అలాగే తగిన సదుపాయాలు కరువవడం కూడా సమస్యగా ఉంటోంది. ఈ కారణంగానే విద్యార్థుల సంఖ్య ఏటికేడు తగ్గిపోతోందని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర జనరల్ సె క్రటరీ సిహెచ్. రవి పేర్కొన్నారు. అయితే ఈ లోపాలను 'భవిత' సెంటర్లు, లేదా ప్రభుత్వేతర సేవా సంస్థల పాఠశాలలు తీర్చగలుగుతున్నాయని అక్కడ చక్కని సౌకర్యాలు కల్పించగలుగుతున్నారని అన్నారు. దివ్యాంగులైన విద్యార్థులకు అందుబాటుగా తరగతి గదులు సమకూర్చడం, సిటీ, అర్బన్, స్కూళ్లలో సమస్యగా కొనసాగుతోంది. ఈ సమస్యలన్నిటికీ విరుగుడు రెగ్యులర్ స్కూలులో పనిచేయడానికి ఎక్కువ స్కూల్ స్పెషల్ టీచర్లను కిరాయికి తెచ్చుకోవడమే మంచిదని సూచించారు.

రెగ్యులర్ స్కూళ్లలో స్పెషల్ ఎడ్యుకేటర్లను నియమిస్తే వారు బోధనలో ఆధునిక పరికరాలను, విధానాలను అవలంబించాలి. సామాజిక అవగాహన కోసం దివ్యాంగులయిన విద్యార్థులకు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలి. మొబైల్ ఫోన్లు, ఫర్నిచర్ వంటివి కల్పించాలి. రెగ్యులర్‌గా వైద్యపరికరాలు నిర్వహించి వారి మనోభావాలను తెలుసుకుంటుండాలి. ఇతర స్కూళ్లకు తీసుకువెళ్తుంటే వారిలో చదువులపై నమ్మకం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి. వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే తరగతులు నిర్వహించాలి. ప్రత్యేక సిలబస్ ప్రకారం దివ్యాంగులకు బోధించాలి. దివ్యాంగులయిన విద్యార్థులు రెగ్యులర్ స్కూళ్లలో చేరే సంఖ్య 2015-16లో 61,558 కాగా, 2016-17లో 50,548, 2017-18లో 30,111 వరకు ఉంది. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి ప్రైమరీ స్కూలు టీచర్లు 45,257 మందికాగా, అప్పర్ ప్రైమరీ స్కూలు టీచర్లు 16,715 మంది, హైస్కూలు టీచర్లు 65,871 మంది ఉన్నారు. స్పెషల్ ఎడ్యుకేటర్లు మాత్రం 30 మందే ఉండడం విశేషం. కాంట్రాక్టు టీచర్లు మూడువేల మంది వరకు ఉన్నారు. ❐

వచ్చే ఏడాది నుండి మంగళగిరి ఎయిమ్స్‌లో తరగతులు ప్రారంభం

- వైద్యులు సేవల్లో నిర్లక్ష్యంగా ఉంటే సహించం
- దేశవ్యాప్తంగా 400 ఉచిత డయాలసిస్ కేంద్రాలు
- కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నడ్డా

గుంటూరు మెడికల్, ఆగస్టు 22, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఏపి అభివృద్ధికి కట్టుబడి ఉందని ఈక్రమంలోనే మంగళగిరిలో నిర్మాణం జరుగుతోన్న ప్రతిష్టాత్మక ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో వచ్చే ఏడాది నుండి విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నాయని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా స్పష్టం చేశారు. మంగళవారం గుంటూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వైద్య విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి నడ్డా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వైద్యరంగంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు. ముఖ్యంగా గ్రామీణ,అర్బన్ ప్రాంతాల్లో ప్రజలకు అందుతున్న వైద్యంలో వ్యత్యాసాలు తగ్గించే ప్రయత్నాలు చేశామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ వైద్యరంగానికి బడ్జెట్‌లో అత్యధిక నిధులు కేటాయించి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని డయాలసిస్ యోజన పథకంద్వారా దారిద్రరేఖ దిగువన ఉన్న వారందరికి ఉచిత డయాలసిస్ సేవలు అందిస్తున్నామన్నారు. ప్రాథమిక, కమ్యూనిటీ, జిల్లా ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు కల్పించేందుకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. దేశంలోని 100జిల్లాల్లో తొలిదశలో 30ఏళ్లవయస్సు దాటిన వారందరికీ ఉచితంగా బిపి, షుగర్, సర్వైకల్, బ్రెస్ట్‌క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అలాగే దేశవ్యాప్తంగా జనౌషధి,జనరిక్ స్టోర్లు పెద్దఎత్తున ఏర్పాటు చేశామన్నారు. గుండె ఆపరేషన్లకు అవసరమైన స్టెంట్లు, మోకీళ్లమార్పిడి ఆపరేషన్లకు వినియోగించే ఇంప్లాంట్ల ధరలు అందరికి అందుబాటులో ఉండే విధంగా ధరలు తగ్గించామన్నారు. వైద్యవిద్య ఖరీదు అవుతున్న నేటిరోజుల్లో కొందరు వైద్యకళాశాల యాజమాన్యాలు ఎంబిబిఎస్ సీట్లు అమ్ముకుంటున్నారన్నారు. ప్రధాని మోడీ ఇటువంటి విధానాన్ని నిరోధించేందుకు అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. దేశవ్యాప్తంగా గతంతో పోల్చితే మాతాశిశు మరణాల సంఖ్య తగ్గించగలిగామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు నాణ్యమైనవిగా పేర్కొన్నారు. ప్రపంచ దేశాల్లో ఎబోలా వైరస్ కలకలం సృష్టించినప్పటికీ దేశంలో ఈ వైరస్ వ్యాప్తిచెందకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. వైద్యసేవల్లో వైద్యులు నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని వారు జవాబుదారీగా ఉండాలని ఆయన హెచ్చరించారు. దేశవ్యాప్తంగా ఒక్క పోలియో కేసుకూడా నమోదు కాలేదని ఇందుకోసం శ్రమించిన వైద్యశాఖ సిబ్బంది పనితీరును ఆయన కొనియాడారు. గుంటూరువైద్యకళాశాల, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి పూర్వ వైద్యవిద్యార్థులు సహకారం అందించడం గొప్పవిషయమన్నారు. గుంటూరుపశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ గుంటూరు సర్వజన త్వరలోనే మెడికల్ హబ్‌గా నిలుస్తుందన్నారు. వైద్యశాఖ వ్యాధుల నిర్ధారణకి ముందస్తు నివారణ చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. విశాఖపట్నం శాసనసభ్యులు విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ విశాఖ కెజిహెచ్ ఆసుపత్రిలో 1000మంది నర్సుల కొరత ఉందని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే విశాఖలో కొత్తగా డెంటల్ కళాశాల ఏర్పాటుకు కేంద్రప్రభుత్వం చొరవచూపాలని కోరారు. అనంతరం కేంద్రమంత్రిని ప్రభుత్వ వైద్యుల సంఘం నేతలు డాక్టర్ శాంతయ్య, డాక్టర్ శ్రీనివాస్‌ప్రసాద్, డాక్టర్ రమేష్ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంఈలు డాక్టర్ ఎస్.సుబ్బారావు, డాక్టర్ బాబ్జి, తెలంగాణ, ఏపి వైద్యశాఖల కేంద్రప్రభుత్వ ఆర్‌డి డాక్టర్ అనురాధ, గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం గుంటూరు వైద్యకళాశాలలో ప్రసంగిస్తున్న కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా

వారాంతంలో 'ఆనంద లహరి'

విజయవాడలో రూ.10 కోట్లతో కళాభవన్ ఏర్పాటు: సిఎం చంద్రబాబు



విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని 110పురపాలక పట్టణాలు, నగరాల్లో 'ఆనంద లహరి' పేరుతో వారాంతపు వినోద కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రొఫెషనల్ ఆర్టిస్టులు, విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులతో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన, పోటీల నిర్వహణతో పాటు అక్కడే హస్తకళల ప్రదర్శనలు, ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేస్తారు. ప్రతి వారాంతంలో 4గంటలు పాటు ఈ కార్యక్రమాలు ఉంటాయి. మద్యం, మత్తు పదార్థాలు ఆరోగ్యానికి ఎంత హానికరమో తెలియజేసే వాటి బారిన పడకుండా ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం వంటి థీమ్‌లతో వారాంతపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రతివారం 'ఆనంద లహరి' కార్యక్రమాలు నిర్వహించాలన్న సాంస్కృతికశాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు. సాంస్కృతికశాఖ అధికారులతో మంగళవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ అంశాలపై చర్చించారు. బడికి వెళ్లి చదువుకోవడం, స్త్రీ శక్తి, బలవంతపు వివాహాలను అరికట్టడం, ఆడ బిడ్డల సంరక్షణ, వరకట్న నియంత్రణ, ఆడపిల్లలకు విద్యనేర్పించాల్సిన ఆవశ్యకత, కులాలకు అతీతంగా జీవించడం వంటి సామాజిక అంశాలతో కళ, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. థియేటర్, డ్రామా, స్టేజ్ ప్రదర్శనలు, కవి సమ్మేళనాలు, రచయితలతో సదస్సులు, కవితాగోష్టులు, సంగీత కార్యక్రమాలు ఉంటాయి. విజువల్ ఆర్ట్స్, పెయింటింగ్, చిత్రలేఖనం, శిల్పానిర్మాణం, సంగీతం, వక్తృత్వం, డిబేట్ వంటి పోటీలు నిర్వహిస్తారు. స్థానిక పాలనా సంస్థల సహకారంతో విద్యార్థులు, ఔత్సాహిక కళాకారులకు తగిన తర్ఫీదునిచ్చి వారితో ప్రదర్శనలు ఏర్పాటు చేస్తారు. పార్ట్‌టైమ్ ప్రాతిపదికన శిక్షకులను నియమిస్తారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు జిల్లా కలెక్టర్లకు మార్గదర్శకాలు అందిస్తుంది. విజయవాడ సత్యనారాయణపురంలో 'కళాభవన్' నెలకొల్పాలన్న సాంస్కృతికశాఖ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. కళాభవన్ పేరిట ఏర్పాటు చేసే సాంస్కృతిక భవనానికి ఇప్పటికే స్థలాన్ని గుర్తించారు. ఈ ప్రాజెక్టు విలువ రూ.10కోట్లు అంచనా వేశారు.

ప్రజలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా

ప్రజలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీసేలా ఆనంద లహరి ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ప్రజలలో నైతికతను పెంచి విలువలతో కూడిన సమాజ నిర్మాణానికి ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని అన్నారు. ప్రతిభను కేవలం ఒక అభిరుచిగా ప్రోత్సహించడమే కాకుండా ప్రజలలో అంతర్గత నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కార్యక్రమాలు ఒక వేదికగా ఉపయోగపడతాయని చెప్పారు.

జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపుపై

మిన్నంటిన దళిత సంఘాల నిరసనలు

పెనుగొండ, ఆగస్టు 22, ప్రభాతవార్త: పెనుగొండ గాంధీ బొమ్మల సెంటర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ నాయకుల విగ్రహాల తొలగింపుపై దళిత సంఘాల నిరసనలు మిన్నంటాయి. కూడలిలో గుర్తు తెలియని వ్యక్తులు ఈనెల 14వ తేదీ రాత్రి విప్లవవీరుడు భగత్‌సింగ్‌ను,15వ తేదీ రాత్రి భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీ సాయంత్రం మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దీంతో వరుసగా విగ్రహాలు వెలుస్తుండడంతో చర్యలు తీసుకోవాలంటూ పంచాయతీ నించి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు అందడంతో నిబంధనలు పాటించి విగ్రహాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో పోలీసులు, రెవెన్యూశాఖ, పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా సోమవారం నాడు విగ్రహాలను తొలగించారు. దీంతో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరశనలు ప్రారంభమయ్యాయి. మంగళవారం మహార్యాలీకి పిలుపునిచ్చారు. జిల్లాలోని నలుమూలల నుంచి దళిత సంఘాల నాయకులు తరలి వచ్చారు. ఉదయం 10గంటలకు పెనుగొండ కళాశాల సెంటర్ నుంచి భారీగా ర్యాలీ నిర్వహించి విగ్రహాలను తొలగించిన ప్రాంతంలో అరగంటపాటు భూతాయించారు. విగ్రహాలు పునరుద్దరించా లంటూ నినాదాలు చేశారు. తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నా పోలీసులు సంయమనం పాటించారు. అనంతరం ర్యాలీగా పంచాయతీ దగ్గరకు వెళ్ళి నినాదాలుచేసి తహాశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు తహాశీల్దార్ బొడ్డు శ్రీనివాసరావును నిర్బందించి సమస్యను పరిష్కరించే వరకు కదిలేది లేందంటూ హెచ్చరించారు. ఈ నేపథ్యంలో దళిత సంఘాల నాయకులతో పలుమార్లు పోలీసులతో కలసిచర్చలు నిర్వహించారు. చివరకు పంచాయతీలో చర్చించి తీర్మానించడం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని నిర్ణయించి, పంచాయతీ అత్యవసర సమావేశం ద్వారా పునః ప్రతిష్ట చేయించాలని పట్టుపట్టడంతో తహాశీల్ధార్ పంచాయతీకి విగ్రహాల పునఃప్రతిష్టకు తగు చర్యలు తీసుకోవాలంటూ లేఖను అందించారు.

నేడు అత్యవసర సమావేశం

ఈ సమస్య పరిష్కారానికి గాను పంచాయతీలో చర్చించి తీర్మానించడానికి గాను బుధవారం పెనుగొండ పంచాయతీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఇన్‌చార్జికార్యదర్శి జివివి సత్యనారాయణ తెలిపారు.

తీర్మానంకోసం అత్యవసర సమావేశం ఏర్పాటుచేయడానికి అంగీకరించడంతో దళిత సంఘాల నాయకులు నిరసన విరమించి వెనుతిరిగారు. ఈ నిరసనలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, సమతా సైనిక్‌దళ్ అధ్యక్షుడు డేవిడ్, బిజెపి దళిత మోర్చా నాయకుడు కోరం ముసలయ్య, బిఎస్‌పి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మాపు చిత్రసేన్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్రకార్యదర్శి గెడ్డం చంద్రరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పిడి మోషే, మాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు తిర్రే రవి దేవాలు పాల్గొన్నారు.

దళితులందరూ తరలిరావాలి

బుధవారం పెనుగొండ పంచాయతీ వద్దకు ఉదయం 9గంటలకు నియోజకవర్గంలో దళితులందరూ తరలి రావాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్, ఎమ్మార్పీఎస్‌రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గెడ్డం చంద్రరావులు పిలుపునిచ్చారు. పంచాయతీ అత్యవసర సమావేశంలో విగ్రహాల పునఃప్రతిష్టకు తీర్మానం ఆమోదించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు.

కెడిపేటలో ముగ్గురు మిలీషియా సభ్యుల లొంగుబాటు



లొంగిపోయిన మిలీషియా సభ్యులను మీడియాకు చూపిస్తున్న కెడిపేట సిఐ, ఎస్ఐ

కే.డి.పేట. ఆగస్టు 22, ప్రభాతవార్త: మావోయిస్టు దళాల్లో పనిచేసి నేరస్తులుగా మిగిలేకన్నా కుటుంబాలకు దూరంకాకుండా కలిసి అందరితో జనజీవనస్రవంతిలో కలవాలని ఉద్ధేశ్యంతో స్వచ్ఛందంగా మిలీషియా సభ్యులు ముగ్గురు లొంగిపోయినట్లు కొయ్యూరు సిఐ పి.వి.ఉదయకుమార్ తెలిపారు. మంగళవారం కేడీపేట సర్కిల్ కార్యాలయం వద్ద లొంగిపోయిన మిలీషియా సభ్యులతో మంప ఎస్ఐ ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ కొయ్యూరుమండలం యు.చీడిపాలెం పంచాయితీ రేవులకోటకు చెందిన వంతల అప్పన్న(23) కించె సీతారాం(24), ఇదే పంచాయతీ ఈదలబంద గ్రామానికి చెందిన మర్రి గోపాలరావు(33)లు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు చెప్పారు. ఈమేరకు వీరు ముగ్గురు ముడేళ్లుగా మావోయిస్టు అగ్రనేతలైన దివంగత ఆజాద్, ఆనంద్, రవి దళాల్లో పనిచేసి వారి విదానాలు హింసాత్మక చర్యలు నచ్చక వారు లోంగితున్నట్లు ప్రకటించారు. అలాగే గతంలో మావోయిస్టులు సమావేశాలకు, మీటింగులకు, బోజనాలుసదుపాయం కల్పించటంలో వీరు ప్రదాన ప్రాత వహించినట్లు తెలిపారు. లొంగిపోయిన మిలీషియా సభ్యులకునర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరస్తోగి పునరావాసం కల్పించునున్నట్లు సీఐ తెలిపారు. ఎవరైనా మావోయిస్టులు, మిలీషియా సభ్యులు లొంగిపోయి జనజీవస్రవంతిలో చేరుతే వారి ప్రభుత్వం, పోలీస్‌శాఖ ఆద్వర్యంలో అనేక సౌకర్యలు కల్పించటంజరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంప ఎస్ఐ డి.శ్రీనివాసరావు ఉన్నారు.

వైఎస్సార్సీపై భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి ఎంపీలు

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఎన్నికల సంఘం ముఖ్యఅధికారి భన్వర్‌లాల్‌ను మంగళవారం టిడిపి ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని నానిలు కలిసి వైఎస్సార్సీపై ఫిర్యాదు చేశారు. ప్రధానంగా సాక్షి టివిలో ఎన్నికల గుర్తులను ప్రసారం చేస్తన్నారనీ వారు భన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రసారాలు చేస్తున్న సాక్షి మీడియాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈసందర్భంగా వారు ఆయనను కోరారు. మరోవైపు పల్లె రఘునాథరెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగన్‌పై నిప్పులు చెరిగారు. సిఎం సీట్లో కూర్చోవడం, లక్ష కోట్లను కాపాడుకోవటంపైనే జగన్ ధ్యాసంతా ఉందని మండిపడ్డారు. ప్రజల సంక్షేమం జగన్‌కు అవసరం లేదేన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న మంచి పనులను..యజ్ఞాన్ని రాక్షసులు అడ్డుకున్న మాదిరిగా జగన్ అడ్డుకుంటున్నారనీ ఆయన విమర్శించారు. జీవితకాలంలో ఎన్నటికీ జగన్ సిఎం కాలేరన్నారు.

తీర రక్షణలో మారిటైం కీలకం

ఇఎన్‌సి గోల్డెన్ జూబ్లీ మారిటైం సదస్సును ప్రారంభించిన అడ్మిరల్ సునీల్ లాంబా



విశాఖలో ఇఎన్‌సి, ఎన్‌ఎంఎఫ్ సంయుక్త సమావేశంలో మాట్లాడుతున్న పలువురు నేవీ ఉన్నతాధికారులు

జ్ఞానాపురం , ఆగస్టు 22, ప్రభాతవార్త: తూర్పు నౌకాదళం గోల్డెన్ జూబ్లీ సెమినార్‌ను భారత నేవీ చీఫ్ అడ్మిరల్ సునీల్ లంబా ప్రారంభించారు. మంగళవారం సాముద్రిక ఆడిటోరియంలో సునీల్ లంబా మాట్లాడుతూ తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో గోల్గెన్ జూబ్లీ మారిటైం రెండు రోజుల సెమినార్‌ను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇఎన్‌సితో పాటు నేషనల్ మారిటైం ఫౌండేషన్ (ఎన్‌ఎంఎఫ్) కూడా భాగస్వామ్యం అయినట్టు ఆయన తెలిపారు. దేశంలో మారిటైంకు అత్యదిక ప్రాదాన్యత ఏర్పడినట్టు లంబా తెలిపారు. మన దేశ సముద్ర జలాల్లో మారిటైం అవసరాలు ఎంతో పెరిగినట్టు ఆయన తెలిపారు. అనుక్షణం సముద్రాల భద్రత నేవీకి సవాల్‌గా మారుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ దశలో అంతరంగిక భద్రతతోపాటు తీర భద్రతపై సుదీర్ఘంగా రక్షణ పెరిగినట్టు ఆయన తెలిపారు. వీటి అవసరాల రీత్యా మారిటైంకు ప్రాదాన్యత ఏర్పడినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సంధర్బంగా తూర్పు నౌకాదళ ప్రదానాదికారి వైస్ అడ్మిరల్ హెచ్‌సిఎస్ బిస్త్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళం ఏబై ఏళ్ల వసంతోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఈ క్రమంలో తూర్పు నౌకాదళం ఎన్నో మైలురాళ్లను దాటినట్టు ఆయన తెలిపారు. తూర్పు నౌకాదళంలో చిన్న స్థాయి నుంచి నేడు ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా రూపొందించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ నేవీ చీఫ్ , ఎన్‌ఎంఎఫ్ చైర్మన్ ఆర్‌కె ధావన్ మాట్లాడుతూ ఇండియన్ ఓషన్‌లో మారిటైం భద్రతపై లోతుగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. మారిటైం పవర్‌ను అనుసరించడంలో పాలసీలను మరింత కఠినతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు రెండు రోజులపాటు నిర్వహించే ఈ సెమినార్ తొలి రోజు మాజీ కమాండర్ ఇన్ చీఫ్ అడ్మిరల్ అరుణ్ ప్రకాశ్ (రిటైర్డ్) మాట్లాడుతూ భారత్ మారిటైం రంగంలో సూపర్ పవర్‌గా ఎదుగుతుందన్నారు. ఈ క్రమంలో మరో కమ్‌డోర్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ మారిటైం బాధ్యతలు, విలువలపై లోతుగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఇండియన్ ఓషన్‌పై చైనా కాలుమోపే ప్రయత్నంతో పాటు జియో ఎకానామిక్స్ రంగంలో కూడా చొచ్చుకువచ్చే ప్రయత్నం చేస్తుందని వైస్ అడ్మిరల్ ప్రదీప్ చౌహాన్ (రిటైర్డ్) అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ బ్రహ్మ చాలెన్సీ మాట్లాడుతూ మారిటైంతో పాటు నాన్ ట్రెడిషినల్ రంగాలపై కూడా ధృష్టి సారించాల్సి ఉందన్నారు. జియో స్ట్రాటజిక్ మారిటైంను మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. మారిటైం ఎన్విరాన్‌మెంటల్‌పై జరిగిన చర్చలో వైస్ అడ్మిరల్ అనూప్ సింగ్ (రిటైర్డ్) మాట్లాడుతూ పోర్టులు, షిప్‌యార్డులు, షిప్ బిల్డింగ్స్ తదితర పరిశ్రమలన్నీ మారిటైంపై పూర్తిస్థాయిలో చర్చలు కొనసాగించాల్సి ఉందన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్‌ఐఓటి) మెరైన్ టెక్నాలజీ , మారిటైం పవర్ తదితర రంగాల్లో విశేష కృషి చేస్తుందన్నారు. మారిటైం సెక్యూరిటీ, సెఫ్టీలపై వైస్ అడ్మిరల్ రామన్ పి సూధాన్ (రిటైర్డ్), రియర్ అడ్మిరల్ ఎస్‌వై శ్రీకంధి (రిటైర్డ్)లు మాట్లాడుతూ మారిటైం రంగంలో బడ్జెట్, భద్రత, తదితరాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు పాల్గొని మాట్లాడారు.

నగర పాలక సంస్థ ఎన్నికల్లో

ఖచ్చితంగా గెలవాలి

కాకినాడ ప్రజాప్రతినిధులతో సిఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

విజయవాడ, ఆగస్టు 22, ప్రభాతవార్త: కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచితీరాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీ నేతలతో అన్నారు. మంగళవారం కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలపై సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నిక నిర్వహణపై పార్టీ నాయకులతో చంద్రబాబు మాట్లాడుతూ మూడేళ్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లండని నేతకు చంద్రబాబు దిశానిర్ధేశం చేశారు. బిజేపీకి కేటాయిచిన డివిజన్లలోనూ అభ్యర్థుల గెలుపునకు టీడీపీ నాయకులు కృషి చేయాలన్నారు. సామాజికపరంగా అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తున్నాం, ఏ ఒక్కరికి అన్యాయం జరగవద్దన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రజలను చైతన్య పరచాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందనా న్నరు. ఇందుకు స్పందించిన మంత్రి యనమల రామకృష్ణుడు కాకినాడలో గెలుపునకు అన్ని వనరులు సద్వినియోగం చేసుకుంటున్నామన్నారు. స్థానిక బృందాలు విశేషంగా కృషి చేస్తున్నాయని సీఎంకు యనమల వివరించారు. అధిష్టానం ఆదేశాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సీఎం చినరాజప్ప స్పష్టం చేశారు. కుల సంఘాల నాయకులంతా టీడీపీకే మద్ధతుగా ప్రచారంలో పాల్గొంటున్నారని చినరాజప్ప సీఎంకు వివరించారు.

నంద్యాల ఉప ఎన్నికల గెలుపు,ఓటములపై

జోరుగా బెట్టింగులు

- కోట్లలో బెట్టింగ్‌కు పాల్పడుతున్న బడాబాబులు
- నంద్యాల లాడ్జీల కేంద్రంగా బెట్టింగులు

నంద్యాల, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనంగా మారిన నంద్యాల ఉప ఎన్నికల గెలుపు, ఓటములపై అందరి దృష్టి కేంద్రీకృతమైన నేపథ్యంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఎవరు గెలుస్తారోనన్న సందిగ్ధం ప్రతి ఒక్కరిలో నెలకొంది. ఈ నేపథ్యంలో నంద్యాల పట్టణం బెట్టింగ్‌లకు కేంద్రంగా మారింది. రాష్ట్ర వ్యాప్తంగా నంద్యాల ఉప ఎన్నికలపై జోరుగా బెట్టింగ్ సాగుతోంది. ఉప ఎన్నికలకు సంబంధించి పోలింగ్ ప్రక్రియ జరగనున్న రోజే ఓటింగ్ శాతంపై కూడ బెట్టింగ్‌ల జోరు కొనసాగుతుంది. ప్రధానంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి గెలుస్తాడంటూ కోట్లలో బెట్టింగ్‌కు కాయ్‌రాజాకాయ్ అంటూ బెట్టింగ్‌కు పాల్పడు తున్నారు. రూ.లక్షకు రూ.5లక్షలు ఇస్తామని, నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయంపై కొందరు, మరికొందరు తెలుగుదేశం పార్టీ మెజార్టీపై జోరుగా బెట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. అలాగే వైఎస్సార్సీ శ్రేణుల్లో సైతం తామే గెలుస్తామన్న ధీమా ఉండటంతో వారి వర్గం కూడ జోరుగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నాయి. రాష్ట్రంలో నంద్యాల రాజకీయం రోజురోజుకు వేడి పుట్టించిన తరుణంలో నంద్యాల ఉప ఎన్నికల్లో ఫలితాల సమీక్షపై ఇరువర్గాలు దృష్టి సారించారు. అలాగే నంద్యాల ఉప ఎన్నికల్లో కోట్లాది రూపాయలు బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన బడా బాబులు, రాజకీయ నేతలు నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలు, మెజార్టీపై కోట్లలో డబ్బును బెట్టింగ్ రూపంలో పెడుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 50 వేల మెజార్టీతో గెలుస్తారని కొందరు, 30 వేలని కొందరు, 20 వేల మెజార్టీ అని కొందరు బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. రాజకీయ నాయకుల్లో నంద్యాల ఉప ఎన్నికలపై ఉన్న ఆసక్తిని బెట్టింగ్ రాయుళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రమంతా నంద్యాల ఉప ఎన్నిక గెలుపుపై ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న తరుణంలో నంద్యాల ఉప ఎన్నికల గెలుపు, ఓటములపై అటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఇటు తెలుగుదేశం పార్టీ తమ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి గెలుస్తాడంటూ కొందరు, వైకాపా అభ్యర్థి గెలుస్తాడని మరికొందరు జోరుగా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. బెట్టింగ్ రాయుళ్లు నంద్యాల పట్టణంలోని ప్రముఖ లాడ్జిల్లో బస చేసి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు.

20 కేజీల నల్లమందుతో ముగ్గురు స్మగ్లర్లు అరెస్టు



నల్లమందుతో దొరికిన ముగ్గురు స్మగ్లర్లతో ఎక్సైజ్ అధికారులు

పాడేరు, ఆగస్టు 22, ప్రభాతవార్త: ముందస్తు సమాచారంతో విశాఖ ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఎస్‌వివిఎన్ బాబూజీరావు ఆధ్వర్యంలో మంగళవారం జి.మాడుగుల మండలం కొత్తపల్లి జలపాతం ప్రాంతం ఎక్సైజ్ అధికారులు, టాస్క్‌ఫోర్సు సిబ్బంది నిఘా ఉన్నారు. దీంతో శ్రీకాకుళం జిల్లా పాలకొల్లు ప్రాంతానికి చెందిన ఎస్.రాజయ్య, చింతపల్లి మండలం కిన్నెర్ల గ్రామానికి చెందిన కొర్రా సోమరాజు, పాంగి బాలకృష్ణలు కలసి 20 కేజీలు నల్లమందును ప్లాస్టిక్ సంచుల్లో వేసుకొని అక్రమంగా తరలిస్తుండగా కొత్తపల్లి జలపాతం ప్రాంతంలో కాపు కాసి ఉన్న ఎక్సైజ్ అధికారులు పట్టుకొని నల్లమందును స్వాధీనం చేసుకొని పైన పేర్కొన్న ముగ్గురుపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు అసిస్టెంట్ కమీషనర్ బాబూజీరావు స్థానిక విలేకరులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎఈఎస్ చిట్టిబాబు, విశాఖ, అనకాపల్లి ఎన్‌ఫోర్సుమెంట్ సిఐలు గోపాలకృష్ణ, సిహెచ్‌వివిఎస్ ప్రసాద్, ఎస్ఐ పి.లీలారాణి, సిబ్బంది పాల్గొన్నారు. నల్లమందు ఎక్కడ తయారు చేస్తున్నారు.?దీని వెనుక స్మగ్లర్లు ఎవరున్నారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నామని ఎక్సైజ్ అధికారులు తెలియజేసారు.

పెండింగ్ మార్కెట్లను పూర్తి చేయకుంటే చర్యలు

ఖరీఫ్ కొనుగోళ్లకు సిద్ధంకండి: మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, అగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మార్కెట్లను సకాలంలో పూర్తి చేయకపోయినట్లయితే చర్యలు తప్పవని మంత్రి టి.హరీష్‌రావు అధికారులను హెచ్చరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న నిమ్మ, దొండ, బత్తాయి మార్కెట్ల నిర్మాణాన్ని 45 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ డెడ్‌లైన్‌లోపు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులను బాధ్యులుగా చేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని బూర్గుల రామకృష్ణారావు భవన్‌లోని మార్కెటింగ్ శాఖ డైరక్టర్ కార్యాలయంలో మంగళవారం మంత్రి హరీష్‌రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పటాన్ చెర్వులో తలపెట్టిన మార్కెట్‌లను అత్యంత అధునాతనంగా, జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పటాన్‌చెర్వు, కోహెడ మార్కెట్‌ల నిర్మాణానికి సంబంధించి వీటితో ముడిపడిన అన్ని వర్గాలతో బిల్డర్లు, బ్యాంక్లు, ట్రేడర్లు, రైతులు అందరితోనూ విస్తృతంగా చర్చలు జరపాలని సూచించారు. ఆయావర్గాలకు కావాల్సిన వసతులు కల్పించాలన్నారు. ఈ రెండు మార్కెట్ల నిర్మాణంపై సమగ్ర నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని చెప్పారు. అదేవిధంగా ఈ-నామ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఖరీఫ్ దిగుబడుల సేకరణకు మార్కెటింగ్ శాఖ సంసిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న పత్తి సాగు నేపథ్యంలో ఖరీఫ్‌లో రానున్న దిగుబడి సేకరణపై తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి సమీక్షించారు. ఈసారి పత్తి దిగుబడి పెరిగే అంచనాలు ఉన్నందున వాటి కొనుగోలుకు సంబంధించిన కేంద్రాల ఏర్పాటు పట్ల సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్రంలోని 44 వ్యవసాయ మార్కెట్లలో ఈ-నామ్ విధానం విజయవంతంగా అమలవుతోందని చెప్పారు. అయితే సాఫ్ట్‌వేర్ సమస్యలు తరచూ తలెత్తుతున్నందున ఆయా సమస్యలను వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. నాబార్డు నిధులు సమీకరించి రాష్ట్రంలో 9 కోల్డ్ స్టోరేజ్‌ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కాగా రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్ పి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో దడవాయిల సంఘం ప్రతినిధులు కలిసిన సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్‌లలో దడవాయిల లైసెన్సు బదిలీల్లో ఉన్న నిబంధనల్లో కొన్నింటిని సడలింపులు ఇస్తున్నట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న లైసెన్సుల బదిలీ ధరఖాస్తులను 15 రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో దడవాయిల సౌకర్యాలపై అధ్యయనం చేయాలని మార్కెటింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో మార్కెటింగ్ డైరక్టర్ లక్ష్మీ భాయి, జెడిలు లక్ష్మణులు, రవికుమార్, డిప్యూటీ డైరక్టర్ మల్లేశం, ఓఎస్‌డి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం హైదరాబాద్‌లో అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి హరీశ్‌రావు



మంగళవారం రాజన్న సిరిసిల్లలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

ఆరోగ్య తెలంగాణాగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు పెరిగిన నమ్మకం

రాష్ట్ర వ్యాప్తంగా 40 డయాలసిస్ కేంద్రాలు: మంత్రి కెటిఆర్

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 22, ప్రభాతవార్త: బంగారు తెలంగాణలో అంతర్భాగమైన ఆరోగ్య తెలంగాణ దిశగా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ముందుకు సాగుతున్నారని మంత్రి కెటిఆర్ అన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కేంద్ర ఆసుపత్రిలో 50 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన దయాలసిస్ విభాగం, ఐసియు విభాగం, బ్లడ్ బ్యాంక్, లేబర్ రూంలను మంత్రి కెటిఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డిలు ప్రారంబించారు. అలాగే 13 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మాతశిశు రక్షణ, 36 కోట్ల 46 లక్షలతో నిర్మించనున్న నర్సింగ్ కళాశాల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో అగ్రశ్రేణిగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. తెలంగాణ వస్తే ఏమోస్తాది అన్న వారందరికి టిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాలుగా చేపడుతున్న కార్యక్రమాలే నోర్లు మూయించాయన్నారు. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులు అప్పటి పాలకుల నిర్లక్ష్యం మూలంగా అధ్వాన్నంగా మారాయని విమర్శించారు. నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానాకు అంటూ పాటలు పాడే పరిస్థితి నుంచి ప్రస్తుతం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో నేను వస్తా బిడ్డో సర్కార్ దవాఖానాకు అంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కిట్‌లతో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు 40 శాతం వరకు ప్రజలు రావడం పెరిగిందన్నారు. జిల్లా వాప్యంగా ఉన్న 5 లక్షల మంది హెల్త్ రికార్డులు అన్నింటిని డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేయాలని మంత్రి లక్ష్మారెడ్డిని కెటిఆర్ కోరారు. దీని ద్వారా ఏ ఆసుపత్రులకు వెళ్ళినా వారికి సంబందించిన వ్యాధుల వివరాలు తెలుస్తాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలని దీంతో సిబ్బందిలో భయం ఉండడంతో సక్రమంగా విధులు, రోగులకు వైద్య సేవలు అందుతాయన్నారు.

రాష్ట్రంలో 20 ఇంటేన్సివ్ కేర్ యూనిట్లు ఏర్పాటు: మంత్రి లక్ష్మారెడ్డి

విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాదాన్యత ఇస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు ఉన్న అపోహలు తొలగిస్తూ ఆధునాతన పరికరాలను సమకూరుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 ఐసియులను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విదంగా కిడ్నీ రోగుల కోసం 40 దయాలసిస్ కేంద్రాలను నెలకొల్పుతున్నట్లు చెప్పారు. కెసిఆర్ కిట్‌ల అందజేస్తుండడంతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగినట్లు తెలిపారు. ప్రసవాలు సాదారణ అయితే 80 శాతం, సిజేరియన్ అయితే 20 శాతం ఉండాలని అలా కాకుండ ప్రైవేటు ఆసుపత్రులలో అధికంగా సిజేరియన్‌లకు ప్రాదాన్యం ఇస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిహెచ్‌ఎంఓలను ప్రైవేటు ఆసుపత్రుల సిజేరియన్‌ల వివరాలు పంపించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. జిల్లాకు మంత్రి కెటిఆర్ కోరిక మేరకు పిజి డిప్లమా కాలేజిని మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు.

పైరసీని అరికట్టేందుకు పకడ్బందీ చర్యలు: మంత్రి తలసాని



హైదరాబాద్ ఆగస్టు 22, ప్రభాతవార్త: సినిమాల్లో పైరసీని అరికట్టేందుకు అధికారులు పకడ్బందీ చర్యలు చేటపట్టాలని సినిమాటోగ్రఫి మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ చెప్పారు. మంగళవారం సచివాలయంలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఫర్ ఇండియన్ కాపీరైట్స్ సంస్థ చైర్మన్ రత్నాకర్, డైరెక్టర్ అరవిండ్‌లు ఆయనను కలిసారు. ఈ సంధర్భంగా మంత్రి తలసాని వారితో పలు విషయాలు చర్చించారు. ఎందరో కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న సినిమారంగాన్ని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి, సినిమా కళాకారుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారన్నారు. పైరసీ కారణంగా నిర్మాతలు తీవ్రంగా నష్టపోతున్నారని చెప్పారు. పైరసీతో పాటు ఇతర రంగాలలో జరుగుతున్న కల్తీని అరికట్టేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని స్పష్టం చేశారు. ఆయనను కలిసిన వారిలో విజిలెన్స్ సంస్థ అడ్మిన్ అధికారి శివ, పిఆర్ఓ చంద్రశేఖర్ శర్మ, బి.ఆర్.నాయుడు, ప్రతాప్ తదితరులు ఉన్నారు.

సచివాలయంలో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్ ఆగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణ సచివాలయ సంఘం, మాక్స్ క్యూర్ హాస్పిటల్ సెక్రటరియేట్ సెంటర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయంలో ఉచిత వైద్య పరీక్షల శిభిరం నిర్వహించారు. శిభిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సచివాలయ సంఘం అధ్యక్ష్యుడు నరేందర్‌రావు మాట్లాడుతూ ఉద్యోగులు పని ఒత్తిడిలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. ఆరోగ్యంపై శ్రద్ద పెట్టాలనే ఉద్దేశ్యంతోనే మాక్స్ క్యూర్ హాస్పిటల్ సహ కారంతో ఈ శిభిరం నిర్వహిస్తున్నామన్నారు. సచివాలయ ఉద్యోగులు ఈ సదవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని చెప్పారు. మాక్స్ క్యూర్ హాస్పిటల్ గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ ఏ.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ పని ఒత్తిడిలో చిన్న వయసులోనే అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. అనారోగ్యం తో సెలవులు పెట్టే పరిస్థితి ఉద్యోగులకు రావద్దన్నారు. ఈ శిభిరంలో సచివాలయ ఉద్యో గులకు బి.పి., షుగర్, లిపిడ్ ప్రొఫైల్, గుండె, ఎముకలు, మూత్రపిండాలు, నరాల సంబంధిత వ్యాదుల పరీక్షలు నిర్వహించారు. దాదాపు 600మంది పరీక్షలు నిర్వహించుకు న్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఏ.శరత్‌రెడ్డి, కె.నరస రాజు, హిమాకాంత్ లింగాల, రత్నాకర్, సచి వాలయ ఉద్యోగుల సంఘం కార్యదర్శి షేక్ యూసుఫ్ మియా, కోశాధికారి రెండ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని జిల్లాలకు సిబిఎఫ్ నిధులు

హైదరాబాద్ ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు క్రుషియల్ బ్యాలెన్స్ ఫండ్ (సిబిఎఫ్) నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రెండో వాయిదాకు సంబంధించిన రూ.23.25కోట్ల సిబిఎఫ్ నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.పి.ఆచార్య మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఒక్కో జిల్లాకు రూ.75 లక్షలను కేటాయించారు. ఈ నిధులను ఆయా జిల్లాల కలెక్టర్లు సమావేశాల నిర్వహణకు అయ్యే ఖర్చుకోసం వినియోగించుకుంటారు.

వ్యవసాయ వర్సిటీని సందర్శించిన శ్రీలంక బృందం



శ్రీలంక ప్రతినిధులతో మాట్లాడుతున్న వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి డా. ప్రవీణ్‌రావు

రాజేంద్రనగర్, ఆగస్టు 22, ప్రభాతవార్త: శ్రీలంకకు చెందిన పెరడీనియ విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం ప్రొఫెసర్ డా. చందనా జయవర్ధనే మంగళవారం ప్రొ ఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. ప్రవీణ్‌రావును మర్యాదపూర్వకంగా కలి శారు. విశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ వి. ప్రవీణ్‌రావు విశ్వవిద్యాలయంలో జరుగుతున్న శిక్షణ, పరిశోధన అంశాలపై డా. చందనా జయవర్ధనేకు వివరించారు. ఇరు వురు విశ్వ విద్యాలయాలు కలసి పని చేయడానికి చర్చించారు. ఫిబ్రవరి నెలలో శ్రీలంకలో నిర్వహించ తలపెట్టిన విస్తరణ సదస్సుకు సంబంధించిన అంశాలు ఇరు వురు మధ్య చర్చకు వచ్చింది. విద్యార్థులు, ఫ్యాకల్టీ పరస్పర మార్పిడికి ఉన్న అవ కాశాలను గుర్చి మాట్లాడారు. ఈ సమా వేశంలో విశ్వవిద్యాలయం విస్తరణ సంచా లకులు డా.కె. ఆనంద సింగ్, డా. వెంకు రెడ్డి, డా. ఎంఎన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్లకు బడ్జెటిచ్చి..బిసిలకు ఇవ్వరా?: ఆర్.కృష్ణయ్య

త్వరలో పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం: మంత్రి ఈటల



మంగళవారం మంత్రి ఈటలతో మాట్లాడుతున్న బిసి నేత ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్లకు ఇటీవల పూర్తిస్థాయి బడ్జెట్ విడుదల చేశారు..కానీ బిసి కార్పోరేషన్‌కు, 11 బిసి కుల ఫెడరేషన్లకు గత ఏడాది బకాయిలు రూ.102 కోట్లు ఇవ్వడానికి 2నెలల క్రితం సిఎం కేసిఆర్ అంగీకరించారని ఇంతవరకు విడుదల చేయకపోవడం అన్యాయమని ఎమెమల్యే, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు నాయకులు ఆర్.కృష్ణయ్య నాయకత్వంలో ఆయా సంఘాల రాష్ట్ర నేతలు గుజ్జ కృష్ణ, గొరిగే మల్లేష్‌యాదవ్, సిఎం యాదవ్, నందగోపాల్, జి కృష్ణయాదవ్‌లు మంగళవారం సచివాలయంలోని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్‌తో చర్చలు జరిపారు ఇందుకు స్పందించిన ఈటల మాట్లాడుతూ త్వరలో ఈపెండింగ్ బకాయిలను విడుదల చేస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈసందర్భంగా తొలుత కృష్ణయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పోరేషన్లలో ఏఏడాది ఆఏడాదే బకాయిలు లేకుండా చెల్లిస్తున్నారనీ కానీ బిసి కార్పోరేషన్‌కు గత మూడేళ్లుగా చెల్లించకుండా బకాయిలు పేరుకపోయాయ న్నారు. 2014-15 సంవత్సరంలో లబ్దిదారులను ఎంపికచేసి కూడా చెల్లించకుండా అన్యాయం చేశారని కృష్ణయ్య పేర్కొన్నారు. దీనిపై అనేకసార్లు విజ్ఞప్తి చేయగా 102 కోట్ల బకాయిలు ఇస్తామని హామీచ్చి ఇంతవరకు అతీగతీ లేదని, వెంటనే వీటిని చెల్లించాలని ఆయన మంత్రిని కోరారు. ఇటీవల అన్ని జిల్లాలకు ఇతర కార్పోరేషన్లకు బడ్జెట్ విడుదల చేశారు కానీ బిసి కార్పోరేషన్‌కు విడుదల చేయకపోవడంతో బిసి ప్రజలంతా ఆఫీసుల చుట్టూ తిరుగుతూ చాలా ఆందోళన చెందుతున్నారనీ కృష్ణయ్య ఆవేదన వ్యక్తంచేశారు. బిసి కార్పోరేషన్ 42 ఏళ్ల క్రితం 1974లో ప్రారంభించారనీ ఇంతవరకువేలకోట్లను 32 లక్షల మందికి రుణాలు, మార్జిన్‌మనీ, సబ్సిడీలు ఇచ్చారనీ, స్వయం ఉపాధి పథకాలకు సబి ్సడీలు ఇచ్చారన్నారు. బిసి సంఘాలు, ఎన్నో పోరాటాలు చేసి ఏదేళ్ల క్రితం 12 ఫెడరేషన్లను ఏర్పాటు చేసుకున్నారనీ, వీటిలో నాయిబ్రహ్మణ, రజక ఫెడరేషన్‌కు రూ.250 కోట్లు కేటాయించారనీ, మిగతా 10 ఫెడరేషన్లకు ఒక్కపైసా బడ్జెట్ కేటాయించలేదని ఆయన పేర్కొన్నారు. కులసంఘాలు, బిసి సంఘాలు తమ అస్తిత్వం కోసం..ఉనికి కోసం బిసి కులాల ఫెడరేషన్లను ప్రభుత్వంతో పోరాడిసాధించుకున్నామన్నారు. వీటిని రద్దు చేయాలనే ఆలోచన మంచిదికాదని కృష్ణయ్య చెప్పారు. 10 బిసికులాల ఫెడరేషన్లలో 15 లక్షల మంది సభ్యులుగా చేరారని, ఇందులో 1.60 లక్షల మంది మార్జిన్‌మనీ కింద ఒక్కొక్కరు లక్ష బ్యాంకులో డిపాజిట్ చేశారు కానీ ఫెడరేషన్ కింద ప్రభుత్వం సబ్సిడీ ఒక్కొక్కరికీ ఇవ్వాల్సిన లక్ష ఇంతవరకు ప్రభుత్వం మంజూరు చేయడం లేదని కృష్ణయ్య తెలిపారు. ప్రజలు బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తాన్ని బయటఅప్పులు తెచ్చిన వాటికి వడ్డీలు కట్టలేక ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారనీ పేర్కొనా రు. బిసి కార్పోరేషన్ గత మూడేళ్లుగా రుణాలు ఇవ్వడం ఆపేసిందని, గత ఏడాది దాదాపు 1.31 లక్షల మంది దరఖాస్తులు కారొ ్పరేషన్‌లో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బిసి కార్పోరేషన్, 12 కుల ఫెడరేషన్లకు గత మూడేళ్లుగా 1200 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయించారు కానీ..ఈబడ్జెట్‌ను ఖర్చు పెట్టకుండా ల్యాప్స్ చేసి అన్యాయం చేశారన్నారు. విశేషమేమిటంటే కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో బిసి కార్పొరేషన్, 12 ఫెడరేషన్లలో ఖర్చు పెట్టకుండా మిగిలిపోయిన 400 కోట్ల బడ్జెట్‌ను వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ పిడి ఖాతాలో ఉంచారు కానీ ప్రభుత్వం వాటిని వెనక్కి తీసుకొని బిసిలకు అన్యాయం చేసిందని వాటిని కూడా ఖర్చు పెట్టలేదని కృష్ణయ్య ఆందోళన వ్యక్తం చేశారు. బిసి కార్పోరేషన్‌కు 2 వేలు, గీత, విశ్వబ్రహ్మణ ఫెడరేషన్‌కు 500 కోట్లు, శాలివాహన, కుమ్మర వాల్మీకి, వడ్డెర, బట్రాజు, మేడర, పూసల, ఉప్పర, మేర ఫెడరేషన్లకు 200 కోట్లు కేటాయించాలనీ ఈ సందర్భంగా ఆర్థికమంత్రి రాజేందర్‌కు విజ్ఞప్తి చేసినట్లు కృష్ణయ్య వివరించారు.

సంస్కార హీనులతో చర్చించం..!

ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిపై టిఆర్‌ఎస్ ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: నిజాలను కప్పిపుచ్చుతూ పచ్చి అబద్దాలను మూటగట్టి అసభ్యపదజాలంతో దూషిస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి వంటి సంస్కారహీనులతో ప్రాజెక్టులపై చర్చించడానికి తాము సిద్దంగాలేమని టిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ హయాంలో ఇరిగేషన్ మంత్రులుగా పనిచేసిన పొన్నాల లక్ష్మయ్య, పి.సుదర్శన్‌రెడ్డిలను తీసుకొని వంశీ వస్తే తాము చర్చకు సిద్దమని సవాల్ చేశారు. టిఆర్‌ఎస్‌ఎల్పీలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ వచ్చేనెలలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ఏప్రాజెక్టుపై ఏం జరుగుతుందో అడగాలని, సంబంధిత మంత్రి హరీష్‌రావే అందరి సందేహాలను నివృత్తి చేస్తారన్నారు.

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీళ్లు రావడం ఖాయంకావడంతో కాంగ్రెస్‌పార్టీ కనుమరుగవుతుందన్న భయంతోనే ప్రాజెక్టును అడ్డుకునే కుట్రలు చేస్తున్నారనీ ఆయన మండిపడ్డారు. కల్వకుర్తికి నీళ్లు వస్తుంటే వంశీచంద్‌రెడ్డి కళ్లలో నీళ్లు వస్తున్నాయన్నారు. చెప్పిన అబద్దాలనే పదేపదే చెబతూ అదేపనిగా బహిరంగ చర్చకు రావాలంటూ జూపల్లి కృష్ణారావుపై నోరుపారేసుకోవడం వంశీ చిల్లర రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. భాషను మార్చుకోకపోతే కల్వకుర్తి నడిరోడ్డులో వంశీని ప్రజలే నిలదీస్తారని ఆయన హెచ్చరించారు. కల ్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులపై వంశీ చేసిన ఆరోపణలన్నీ అబద్దాలేనని స్పష్టంచేసిన నారాయణ సంబంధించిన జీవో ప్రతులను విలేకరులకు చూపించారు. మంత్రి జూపల్లిని విమర్శించే స్థాయి కానీ, అర్హత కానీ వంశీచంద్‌రెడ్డికి లేదన్నారు. వంశీచంద్‌రెడ్డితో చర్చించడానికి జూపల్లి రానవసరం లేదని, తాము చాలని ఆయన పేర్కొన్నారు. చర్చకు రాకుండా జూపల్లి తోకముడిచారని వంశీ అనడంపై ఆయన స్పందిస్తూ మొత్తం ప్రాజెక్టులపై సిఎం కేసిఆర్ ఒక రోజంతా చర్చించడానికి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే తమ ఘనకార్యాల ఎక్కడ బయటపడతాయోనని సభ నుంచి పారిపోయి తోకముడిచిన చరిత్ర ఈ కాంగ్రెస్ నాయకులదన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని గడ్డిపోచలా విసిరికొట్టి ఉద్యమంలో అడుగుపెట్టిన చరిత్ర జూపల్లిదని ఆయన గుర్తు చేశారు. కానీ ఉద్యమం జరిగే రోజుల్లో రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా ఉన్న వంశీచంద్‌రెడ్డి అనంతపురం వెళ్లి రాష్ట్రం సమైక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని, కేంద్రం విభజన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్న విషయాన్ని పత్రికా క్లిప్పింగ్స్ చూపించి నారాయణరెడ్డి గుర్తు చేశారు.

ఉద్యాన మహోత్సవంపై ప్రత్యక్ష ప్రసారం

హైదరాబాద్, అగస్టు 22, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తోన్న ఉద్యాన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు సాఫ్ట్ నెట్-టి సాట్ సీఈఓ ఆర్ ఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లోని నెక్లస్ రోడ్డులో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకూ ఐదు రోజులపాటు ఈ మహోత్సవాలు జరుగుతాయని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకూ ఉద్యాన శాఖ కమిషనర్ వెంకట్రామిరెడ్డి లైవ్‌లో అందుబాటులో ఉంటారని చెప్పారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, వ్యాపారులు, విద్యార్థులు వారి సందేహాలను తీర్చుకునేందుకు కమిషనర్‌తో నేరుగా మాట్లాడవచ్చని తెలిపారు. స్టూడియో టోల్‌ఫ్రీ నెంబర్ 18004254038 లేదా లాండ్ నెంబర్ 04023553473కు కాల్ చేయవచ్చని చెప్పారు.

బిసి కాలేజీ హాస్టళ్లలో సీట్లు పెంచాలి, స్థలం,నిధులివ్వాలి

బిసి కార్యాలయం ముట్టడిలో జి.కృష్ణ



మంగళవారం బిసి అభివృద్ధి శాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తున్న బిసి నేతలు


హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: బిసి ప్రభుత్వ కాలేజీ హాస్టళ్లలో సీట్లు పెంచాలనీ, అలాగే వీటికి స్థలం కేటాయించి సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది విద్యార్థులు మంగళవారం బిసి అభివృద్ధి శాఖ కార్యాలయం ముట్టడించారు. 'రెడ్డి హాస్టల్‌కు స్థలం కాదు..బిసి హాస్టళ్లకు స్థలం కేటాయించాలనీ', బిసిల పట్ల ప్రభుత్వ వ్యతిరేక వైఖరి నశించాలనీ..బిసిలకు వెంటనే రుణాలు మంజూరు చేయాలనీ డిమాండ్ చేస్తూ పెద్దఎత్తున వారు నినాదాలు చేశారు. ఈ ముట్టడి కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘ జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ కృష్ణ, కార్యదర్శి గుజ్జ రమేష్ నాయకత్వం వహించారు. ఈసందర్భంగా గుజ్జ కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 60 ప్రభుత్వ బిసి కాలేజీ హాస్టళ్లు అద్దె భవనాలతో అరకొర వసతులతో కొనసాగుతున్నాయనీ, వీటికి సొంత భవనాలు నిరి ్మంచాలని కోరారు. ఇంజినీరింగ్, మెడిసిన్, పిజీ కోర్సులు చదివే విద్యార్థులు ఒక్కొక్కరూమ్‌లో 20 నుంచి 40 మంది వరకు కిక్కిరిసి నింపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈదశలో అన్నీ వసతులతో సొంత భవనాలు నిర్మిచాలని అందుకోసం స్థలాలు కేటాయించి ప్రతి భవనాన్ని 10 కోట్లతో నిర్మించాలని కోరారు. ప్రైవేటు రెడ్డిహాస్టల్‌కు 10 ఎకరాల భూమి, 10 కోట్లు ఇస్తారు కానీ ప్రభుత్వ హాస్టళ్లకు స్థలాలు, బడ్జెట్ ఇవ్వరా? అని గుజ్జ కృష్ణ ప్రశ్నించారు. దరఖాస్తు చేసిన ప్రతి కాలేజీ బిసి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రేటర్‌పరిధిలో 3200 కాలేజీల్లో 4 లక్షల మంది హాస్టల్ సీట్లకు అర్హులైన విద్యార్థులుంటే కేవలం 60 బిసి హాస్టళ్లలో 6 వేల మందికి మాత్రమే సీట్లు ఇస్తే ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. అందుకే అదనంగా వంద బిసి కాలేజీ హాస్టళ్లు మంజూరు చేయాలనీ కోరారు. ప్రతి పేద విద్యార్థికి హాస్టల్ సీటు కల్పించాలన్నారు. సీట్లు లభించక చాలామంది కాలేజీలకు వెళ్లడం లేదన్నారు. బిసి సంక్షేమ శాఖ బిసి వ్యతిరేక శాఖగా మారిందని గుజ్జ కృష్ణ ఆరోపించారు. ఈముట్టడి కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణతోపాటు కార్యదర్శి గుజ్జరమేష్, బిసి, ఎస్సీ,ఎస్టీ హాస్టల్స్ ఛైర్మన్ జి.కృష్ణయాదవ్, సంఘం రాష్ట్ర నాయకులు నర్సింహాగౌడ్, రామలింగం, చందర్, సిఎం యాదవ్, రామకృష్ణ, అనంతయ్య, రాంబాబులు ప్రసంగించారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే జానపద జాతర: సాంస్కృతిక శాఖ సంచాలకుడు హరికృష్ణ

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా పది రోజుల పాటు జానపద జాతరను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ వెల్లడించారు. ఈ జాతర ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పే విధంగా పలు కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ఈమేరకు మంగళవారం ఆయన ఇక్కడ మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ కోటి రతనాల వీణ మాత్రమే కాదనీ, జానపద కళలకు తరగని ఖజానా అని పేర్కొన్నారు. జన జీవనంలో, జాతి సాంస్కృతిక వారసత్వంలో అత్యంత కీలకమైన అభివ్యక్త రూపాలు జానపద కళారూపాలనీ, నిజానికి జానపద కళలన్నీ జ్ఞానపదాలు, జనహృదయ కేతనాలనీ, తెలంగాణ అలాంటి హృదయ కళలకు, జ్ఞానపదాలకు పెట్టని కోట అని వివరించారు. ఇదే విషయాన్ని చాటిచెప్పడానికి తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షుడు, భాషా సాంస్కృతిక సంచాలకుడు సుదీర్ఘంగా చర్చించిన తరువాత తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ జానపద ఉత్సవాలను అన్ని జిల్లాలలో ఘనంగా నిర్వహించడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. అన్ని జిల్లాలలో స్థానిక జానపద కళాకారుల బృందాలను, సాంస్కృతిక సారధి కళాకారుల బృందాలను కలుపు కుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా మంగళవారం నిజామా బాద్, జోగులాంబ గద్వాల, వరంగల్ రూరల్, ఆదిలాబాద జిల్లాల్లో ప్రారంభోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి. 23న నిర్మల్, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, రాజన్న సిరిసిల్ల, 24న జనగాం, కరీంనగర్, మహబూబాబాద్, 25న జగిత్యాల, వరంగల్ అర్బన్, మెదక్, యాదాద్రి భువనగిరి, 26న ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, 27న సూర్యాపేట, వనపర్తి, పెద్దపల్లి, 28న మహబూబ్‌నగర్, కామారెడ్డి, సంగారెడ్డి, 29న సిద్దిపేట, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్, నాగర్ కర్నూలు జిల్లా కేంద్రాలలో జానపద కళాకారులు కారక్రమాలను ప్రదర్శించనున్నారు. చివరగా ఈనెల 31న రంగారెడ్డి, మేడ్చల్, వికారాబాద్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ముగింపు వేడుకలు రవీంద్రబారతిలో జరుగుతాయని వెల్లడించారు.

సమాజాన్ని మార్చే శక్తి టీచర్‌కు ఉంది

టీచింగ్ సైకాలజీ పుస్తకాన్ని ఆవిష్కరించిన గురుకుల కార్యదర్శి ప్రవీణ్



డా. సి వీరేందర్ రచించిన టీచింగ్, సైకాలజీ అనే పుస్తకాన్ని మంగళవారం హైదరాబాద్‌లో ఆవిష్కరిస్తున్న తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ సొసైటీ కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, అగస్టు 22, ప్రభాతవార్త: సమాజాన్ని మార్చగలిగిన శక్తి టీచరుకు మాత్రమే ఉందని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నిరంతరం సమాజంలో వచ్చే మార్పులకు ప్రభావితం చెందిన విద్యార్థులు తీవ్రమైన వత్తిడికి లోనవుతారని చెప్పారు. అటువంటి వత్తిళ్లను అధికమించేందుకు రకరకాల పద్దతులను నేర్పించే అవకాశం ఒక్క టీచరుకు మాత్రమే ఉంటుందని తెలిపారు. డా. సివీరేందర్ రచించిన టీచింగ్, సైకాలజీ అనే పుస్తకాన్ని మంగళవారం మాసాబ్‌టాంక్‌లోని తన కార్యాలయంలో కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విషయ పరిజ్ఞానాన్ని అభివృద్ధి పరచే విధానం శాస్త్రీయంగా ఆలోచించే పద్దతులను ఈ పుస్తకం విపులంగా చర్చించిందన్నారు.

తొలి నైవేద్యం నీకే గణేశా!





రెండురోజుల్లో వినాయకచవితి పండుగ రానున్నది. మరి మీరంతా పిండివంటలు తయారు చేసేందుకు సిద్ధపడుతున్నారా? సిద్ధివినాయకుని ప్రసన్నం చేసుకోవడానికి ఆయనకు ప్రీతికరమైన నైవేద్యాలు ఏమిటో తెలుసుకుందాం. వినాయక చవితిరోజున గణపతికిష్టమైన ఉండ్రాళ్లు, కుడుములు ప్రతి ఇంటా ఉండేవే. మనం ఎక్కువగా బియ్యంపిండితోనే ఇవన్నీ చేస్తుంటాం. కాని కొంతమందికి నచ్చవు. వీటినే కొద్ది మార్పులతో రకరకాలుగా చేయవచ్చు. వాటిని ఎలా తయారుచేయాలో తెలుసుకుందాం.

రుచి

పప్పు ఉండ్రాళ్లు

కావలసినవి: పిండి-ఒక కప్పు, నీళ్లు-సరిపడినన్ని
పప్పుకోసం: పెసరపప్పు-ఒక కప్పు, నీళ్లు-సరిపడినన్ని
బెల్లం-అరకప్పు, యాలకులపొడి-అరచెంచా

తయారుచేసే విధానం: బియ్యంపిండిలో నీళ్లు పోసి గట్టి పిండి తయారుచేసుకుని, దీన్ని చిన్నచిన్న ఉండలుగా చుట్టిపెట్టుకోవాలి. ఈ ఉండ్రాళ్లను మరుగుతున్న నీళ్లలో వేసి ఉడికించాలి. ఉడికిన ఉండ్రాళ్లను తీసి ఒక పక్కకు పెట్టుకోవాలి. పెసరపప్పు ఉడికించిన పెసరపప్పులో బెల్లం పొడిగట్టి వేసుకోవాలి. పప్పు స్టౌమీద ఉండగానే ఉడికిన ఉండ్రాళ్లను వేసి రెండు నిమిషాలు ఉడకనిచ్చి యాలకుల పొడి వేసి స్టౌమీద నుంచి దించాలి.

కుడుములు

కావలసినవి: బియ్యం-రెండు గ్లాసులు, బెల్లం-చిన్న ముక్క



తయారుచేసే విధానం: ముందుగా బియ్యాన్ని నీళ్లలో రెండుగంటలవరకు నానబెట్టు కుని తడిపొడిగా ఆరబెట్టి మిక్సీ వేసి మెత్తగా పిండి చేసుకోవాలి. మెత్తగా అయిన పిండిని జల్లించి అందులో బెల్లంముక్కను మెత్తగా చిదగ్గొట్టి పిండిలో కలపాలి. బాగా కలిసాక ముద్దను గుండ్రంగా చేసి వాటిని ఇడ్లీ పాత్రలో ఆవిరి మీద ఉడికిస్తే కుడుములు సిద్ధం. వినాయకుని ఇవి చాలా ఇష్టమని పురాణాల్లో ఉంది.

తీపి కుడుములు

కావలసినవి: గోధుమరవ్వ-అరకేజి, బియ్యంపిండి-కప్పు
పొట్టుపెసరపప్పు-పావుకేజి, బెల్లంతురుము-అరకేజి
పచ్చిపాలు-పావుకేజి, కొబ్బరికాయ-ఒకటి, నెయ్యి-100గ్రా
యాలకులపొడి-రెండు టేబుల్‌స్పూన్లు, మంచినీళ్లు -తగినన్ని

తయారుచేసే విధానం: పెసరపప్పుని పొడిచేయాలి. కొబ్బరి తురమాలి. గోధుమ రవ్వలో పెసరపప్పు పొడి, బియ్యంపిండి, బెల్లం తురుము, పాలు, కొబ్బరి తురుము, నెయ్యి, యాలకులపొడి వేసి బాగా కలపాలి. అవసరమైతే కొద్దిగా నీళ్లు చల్లుకుని గట్టి ముద్దలా చేయాలి. దీన్ని చిన్నచిన్నముద్దలుగా చేసి, ఒక్కోముద్దను అరచేతిలో పెట్టి నాలుగువేళ్లతో కోలగా ఒత్తాలి. ఇప్పుడు వీటిని కుక్కర్‌లో 20 నిమిషాలపాటు ఆవిరిమీద ఉడికించి తీయాలి.

ఉండ్రాళ్లు

కావలసినవి: బియ్యం-అరకేజీ, శనగపప్పు-100గ్రా
జీలకర్ర-కొద్దిగా, నెయ్యి-రెండు స్పూన్లు

తయారుచేసే విధానం: బియ్యాన్ని ఒక గంట నానబెట్టి శుభ్రంగా కడిగి ఆరబెట్టుకోవాలి. ఆరిన బియ్యాన్ని రవ్వగా మరపట్టించుకోవాలి. రవ్వను,శనగపప్పును కలిపి నీళ్లలో కడిగి కుక్కర్‌లో వేసేట ప్పుడు కొద్దిగా జీలకర్ర, నెయ్యి వేసి మూడు విజిల్స్ వచ్చే వరకు ఉడికించుకోవాలి. ఆవిరి తగ్గాక తీసి చేతులకు నెయ్యి రాసుకుని ఉండల్లా చుట్టుకోవాలి. గణపతికి ఇది ఎంతో ప్రీతిపాత్రకరమైన నైవేద్యం.

బుట్ట కుడుములు

కావలసినవి: బియ్యపురవ్వ-500గ్రా,
మినపప్పు-250గ్రా
కొబ్బరితురుము-కప్పు,
బెల్లం-500గ్రా

తయారుచేసే విధానం: మినపప్పును సుమారు నాలుగు గంటలపాటు నానబెట్టాలి. నీరు వంపేసి మెత్తగా రుబ్బుకోవాలి. దానిలో బియ్యపు రవ్వను కలిపి రెండు గంటలసేపు అలాగే ఉంచితే పులుస్తుంది. దానిని పక్కన ఉంచుకోవాలి. తరువాత బెల్లం తురుము, కొబ్బరి తురుము కలిపి మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. దానిని చిన్న ఉండలుగా చేసి ఉంచాలి. అయిదు పనస ఆకులతో ఒక చిన్న బుట్టలాగ కుట్టి దానిలో పులిసిన పిండిపోసి బెల్లం, కొబ్బరి ఉండలను పెట్టి మరల పిండి పోసి బుట్టలను జాగ్రత్తగా దారంతో కట్టి ఇడ్లీ స్టాండులో పెట్టి ఆవిరిమీద ఉడికించాలి. బుట్టలను విప్పి వేడిగా తింటే చాలా రుచిగా ఉండడమే కాక వినాయకుడికి ఈ కుడుములు బహుప్రీతి.

తీపి ఉండ్రాళ్లు

కావలసినవి: బియ్యంపిండి-ఒక కప్పు, నీళ్లు-ఒక కప్పు,
నెయ్యి-రెండు గరిటెలు,
వంటసోడా-చిటికెడు, ఉప్పు-చిటికెడు
ఉండ్రాళ్లలో నింపడానికి: పచ్చికొబ్బరికోరు-ఒక కప్పు,
కొబ్బరిపొడి-అరకప్పు
వేయించిన గసాలు-ఒక గరిటెడు,
యాలకుల పొడి-అరచెంచా

తయారుచేసే విధానం: కొబ్బరి, బెల్లం, యాలకుల పొడి, గసాలు కలిపి ఒక పాన్‌లో వేడిచేయాలి. ఈ మిశ్రమం కాస్త ఉండకట్టే మాదిరి అయ్యే వరకూ ఉంచి దించాలి. ఒక గిన్నెలో నీళ్లు తీసుకుని వేడి చేయాలి. ఉప్పు, నెయ్యి వేసి మరిగిన తరువాత బియ్యంపిండి కొద్దికొద్దిగా వేస్తూ ఉండలు కట్టకుండా కలుపుతుండాలి.

తక్కువ మంటపైన పిండిని ఉడికించి తరువాత దీన్ని ఒక వెడల్పాటి పళ్లెంలోకి తీసుకుని చల్లార్చాలి. పిండిని నెయ్యి రాసుకున్న చేత్తో కలిపి చిన్న ఉండను తీసుకుని చిన్న బౌల్‌లాగా తయారుచేసి అందులో కొబ్బరి పాకాన్ని కొద్దిగా ఉంచి మూసివేసి గుండ్రంగా ఉండ్రాళ్లలా చుట్టాలి. లేదా మీకిష్టమైన ఆకృతుల్లో వీటిని చేసి తిరిగి ఒక గిన్నెలో పేర్చి కుక్కర్‌లో ఆవిరిపైన ఉడికించాలి. వీటిని వేడిగానైనా లేదా చల్లారాక అయినా నేతిలో తింటే చాలా రుచిగా ఉంటాయి.

పాలతాలికలు

కావలసినవి: బియ్యం-కేజి, పంచదార-అరకేజి
యాలకులు-6, నీళ్లు-రెండు గ్లాసులు, పాలు-ఒక పాకెట్

తయారుచేసే విధానం

బియ్యాన్ని కడిగి తడిపొడిగా ఆరబెట్టుకుని పిండి పట్టించాలి. మరపట్టించిన పిండిని జల్లించుకోవాలి. స్టవ్ మీద గిన్నెలో రెండు గ్లాసుల నీళ్లు పోసి మసిలే వరకు మరిగించాలి. ఇలా నీళ్లు మసులుతున్నప్పుడు బియ్యపిండిని మరొకరు నీళ్లలో పోస్తూ ఉంటే ఇంకొకరు ఉండ కట్టకుండా గట్టిగా కలుపుతుం డాలి. సరిపడినంత పిండిని మాత్రమే వేయాలి. అంతా బాగా కలిసిన తరువాత 5నిమిషాలు మాత్రమే ఉడికించాలి. కిందకి దించి చేతులకు నెయ్యి కాని నూనె కాని రాసుకుని పీటమీద తాలికలుగా చేసుకోవాలి. పిండిని వేడివేడిగానే తాలికలుగా చేయాలి. ఆరిపోతే పిండి విడిపోతుంది. తాలికలుగా రావు. ఆ తరువాత గిన్నెలో పాలు పోసి మరిగించాలి. అవి పొంగు తున్నప్పుడు చేసిన తాలికలు వేసి 5నిమిషాలు ఉడికించాలి. గరిటెతో ఎక్కువగా తిప్పకూడదు. పంచదార, యాలకుల పొడి వేసి దించితే పాలతాలికలు రెడీ. ఇలాగే తాలికలు చేసి బెల్లంపాకంలో వేస్తే బెల్లం తాలికలు రెడీ.

గోధుమరవ్వ ఉండ్రాళ్లు

కావలసినవి

గోధుమరవ్వ-రెండు కప్పులు, పెసరపప్పు-అరకప్పు
క్యారెట్ తురుము-అరకప్పు, జీలకర్ర-అరచెంచా
పచ్చిమిర్చి-రెండు (సన్నగా తరగాలి),
అల్లం-చిన్నముక్క(సన్నగా తరగాలి)
నెయ్యి-మూడు చెంచాలు, ఉప్పు-తగినంత , నీళ్లు-నాలుగు కప్పులు

తయారుచేసే విధానం

పెసరపప్పును కడిగి పెట్టుకోవాలి. బాణలిలో నెయ్యి కరిగించి అల్లం,పచ్చిమిర్చి జీలకర్రను వేయించుకోవాలి. అందులో నీళ్లు పోసి వెంటనే తగినంత ఉప్పు వేసేయాలి. నీళ్లు మరుగుతున్నప్పుడు గోధుమరవ్వ, పెసరపప్పు, క్యారెట్ తురుము ఒకదాని తరువాత ఒకటి చేర్చాలి. రెండు, మూడు నిమిషాలయ్యాక కొద్దిగా నెయ్యి వేసుకుంటే సరిపోతుంది. రవ్వ ఉడికాక దింపేయాలి. చల్లారాక చేతికి కొద్దిగా నెయ్యి రాసుకుని ఉండ్రాళ్లలా చుట్టుకోవాలి. ఇలా చేసుకున్న వాటిని మళ్లీ ఆవిరిమీద ఐదు నుంచి పదినిమిషాలు ఉడికించుకుంటే సరిపోతుంది. గోధుమ ఉండ్రాళ్లు సిద్ధం. ❐



మెరిసే ముత్యాల కోసం..



ముత్యాల ఆభరణాలంటే ఇష్టపడని మహిళలుండరేమో! మెడలో ఒక్క ముత్యాల హారం వేసుకున్నా ముఖానికి ఎంతో కాంతినిచ్చి మీ అందాన్ని ఇనుమడింప చేస్తుందనడం అతిశయోక్తి కాదు. మరి అంత ఆసక్తితో కొనుక్కున్న ఆభరణాలను పదికాలాల పాటు పదిలంగా మెరిసేలా భద్రపరచుకోవాలంటే కొన్ని సూచనలు మీకోసం.

- ◆ ముత్యాలని ఎపుడూ నీటిలో తడవనివ్వకూడదు.
- ◆ ఎండలో తిరిగేటపుడు ముత్యాలు ధరించకూడదు. చలికాలంలో మనకు చెమటపట్టదు కాబట్టి అప్పుడు ముత్యాల్ని ధరించవచ్చు.
- ◆ మిగతా కాలాల్లో ముత్యాల్ని అప్పుడప్పుడు వాడవచ్చు. వాడిన వెంటనే వాటిని దూదితో శుభ్రం చేసి దాచిపెట్టాలి.
- ◆ వీటిని తేమలేని చోట పెట్టాలి. వాటికి తేమ చేరకుండా ఉండటానికి అవి పెట్టిన బాక్స్‌లో 3 లేక 4 మిరియాలని ప్రక్కన వేయండి.
- ◆ ఒకటి కంటే ఎక్కువ ముత్యాల దండలుంటే వాటిని విడివిడిగా (నగల) బాక్స్‌ల్లో పెట్టండి.
- ◆ ముత్యాలని బాక్స్‌లో పెట్టినా వాటిని అప్పుడప్పుడు బయటకి తీసి తుడిచి మరలా పెడుతుండాలి. ఎక్కువకాలం బీరువాలో ఉంచకూడదు.
- ◆ ముత్యాలను మీ పళ్లకి ఆనించి కొంచెం రుద్దండి. గరుకుగా అనిపిస్తే అవి మంచి ముత్యాలని తెలుసుకోండి.
- ◆ ముత్యాలకు సెంటు వాసనలు, నూనెలు పడవు. అవి తగిలితే వాటి కాంతి తగ్గిపోతుంది. కాబట్టి అవి తగలకుండా చూడండి.
- ◆ ఒక చెంచాడు వంటసోడా, ఒక చెంచా సర్ఫ్‌నూ, ఒక గ్లాసుడు నీళ్లలో కలిపి ఆ ద్రవంలో ముత్యాలని ముంచి, మెత్తని బ్రష్‌తో శుభ్రం చేయవచ్చు. తర్వాత మెత్తని కాటన్ బట్టతో తుడిచి కాసేపు ఆరనివ్వండి. ఎండలో మాత్రం పెట్ట కూడదు. ఇప్పుడు ముత్యాలు బాగా మెరుస్తూ ఉంటాయి.
- ◆ నెక్లెస్‌లోని రాళ్లనూ, ఉంగరంలోని రాయినీ కూడా ఈ ద్రావణంతో శుభ్రం చేసుకోవచ్చు. ❐

కాస్త విరామం

చదివేప్పుడు నిద్రరావడమేది మనం ఏవిధంగా కూర్చు న్నాం, ఎంతసేపు ఉన్నాము అనే దానిమీద ఆధారపడి ఉంటుంది. ఆ సమయంలో శరీర కదలికలు తక్కువగా ఉండటం వల్ల కండరాలకు ప్రవహించే రక్తము తగ్గుతుంది. దానివల్ల కండరాలలోని జీవకణాలలో దహన చర్య మందగించి 'లాక్టిక్ యాసిడ్' అనే ఆమ్లము తయారవు తుంది. ఈ ఆమ్లము ప్రాణ వాయువైన ఆక్సిజన్‌ను అతిగా గ్రహిస్తుంది. దాంతో దేహములోని రక్తానికి కావలసిన ఆక్సిజన్‌లో



కొంత తగ్గుదల వస్తుంది. ఆక్సిజన్ తగినంతగా లేని రక్తం మెదడులోకి ప్రవహించడం వల్ల మగతగా, నిద్ర వస్తున్నట్లుగా ఉంటుంది. అందుకే చదివేటప్పుడు ఒకే భంగి మలో ఉండిపోకుండా అప్పుడప్పుడు అటూ, ఇటూ కదులు తూ ఉండాలి. అసలు లేవకుండా గంటలు గంటలు చదవ కుండా మధ్యలో లేచి విరామం తీసుకుంటూ ఉండాలి. ❐

ప్రార్థన

ఆధ్యాత్మికం

ఆలోచనాపరుడూ జిజ్ఞాసువైన సాధకుడు ఆధ్యాత్మిక ప్రబోధాలను సత్యాలను గుడ్డిగా నమ్మాడు. ఉన్నత స్థాయి వ్యక్తులతో చర్చించి, తర్కించి నిజానిజాలు నిగ్గు తేల్చుకున్న తర్వాతనే ఒక అవగాహనకు వస్తాడు. సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడే అయిన భగవంతుడు కేవలం భక్తుల ప్రార్థనలను ఆలకించి వారి కోరికలను తీరుస్తాడనుకోవడం నిజాయితీపరుడైన సాధకుడికి హేతువిరుద్ధంగా తోస్తుంది. ప్రార్థించిన భక్తుల కోరికలు మాత్రం తీర్చే భగవంతుడు పక్షపాతి అను కుంటాడు. అయితే అలా ఎన్నటికీ, ఎప్పటికీ జరగదు. ఇందులో సామాన్య బుద్ధికి అంతుబట్టని ఏదో అంతరార్థం ఉంది. మరి భగవంతు డు భక్తుల కోరికలను ఎలా తీర్చగలుగుతున్నాడు.

"సకామ భక్తుడు ఏయే దేవతా స్వరూపములను భక్తిశ్రద్ధలతో ప్రార్థించ నిశ్చయించుకుంటాడో భక్తునకు ఆయా దేవతల యందున్న భక్తిశ్రద్ధలను మరింత పెంపొందించి సుస్థిరపడేట్లు చేస్తాను" అంటాడు కృష్ణపరమాత్మ. మనం ఒక లక్ష్యాన్ని సాధించాలనుకున్నప్పుడు దృఢమైన భక్తి విశ్వాసాలు కలిగి ఉండాలి. లక్ష్యం పట్ల మనకున్న అచంచల శ్రద్ధా విశ్వాసాలు బలీయంగా ఉన్నప్పుడే అది సాధ్యమవుతుంది. లక్ష్యం ఏదైనా కావచ్చు. గట్టిపట్టుదల శ్రద్ధ దానిని సిద్ధించేలా చేస్తుంది. భక్తుని శ్రద్ధా విశ్వాసాలను బలవత్తరం చేసేది నేనే" అని నొక్కి చెబుతున్నాడు **(తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్)** కృష్ణపరమాత్మ.

భౌతిక దృష్టితో చూసినప్పుడు కూడా మానవుడు ఏ లక్ష్యం పట్ల అత్యంత శ్రద్ధాసక్తులు చూపుతాడో ఆ శ్రద్ధాసక్తుల్ని బలవత్తరం, శక్తిమంతం చేస్తాడు భగవంతుడు. విశ్వాసం పెరిగే కొద్దీ దాని ప్రేళ్లు అంతరంగంలోకి చొచ్చుకు పోతాయి. మనసు ఏకాగ్రత చెందుతుంది. ఏకాగ్రత ఎటువంటి అవరోధాలనైనా ఎదుర్కొగల మహత్తర శక్తినిస్తుంది.

లక్ష్యం పట్ల మనకున్న శ్రద్ధా విశ్వా సాలు స్థాయిపై మన విజయం ఆధారపడి ఉంటుంది. ముందు మనలో విశ్వాసం అంకు రించాలి. ఆ విశ్వాసం క్రమక్రమంగా దృఢతరం కావాలి. అందుకు తోడు మనం చేస్తున్న ప్రయత్నాలు తీవ్రంగా ఉండాలి. అప్పుడు మన కోరికలు, అభీష్టాలు సాఫల్యం చెం దుతాయి. కొందరు "ఎన్నో ఏళ్లుగా భక్తివిశ్వాసాలతో మేం ప్రార్థనలు చేస్తు న్నాం కాని నిష్ప్రయోజనం. మా కష్టాలు, బాధలూ అలానే ఉన్నాయి" అని వాపోతారు. భగవత్ శక్తినే శంకిస్తారు. అందుకు కారణం వాళ్ల భక్తివిశ్వాసాల బలహీనత. శ్రద్ధారాహిత్యం, నిష్క్రియా పరత్వం. వాళ్లు దేవుని ఎదుట బిచ్చగాళ్లలా దేబి రిస్తున్నారు. దైవ సమక్షంలో క్రియాశూన్యులైన యాచకులకు స్థానం లేదు. నిరంతర కృషికులైన భక్తుల ప్రార్థన మాత్రమే ఫలిస్తుంది. ఇదే విజయ రహస్యం. లౌకిక, అలౌకిక విజయాలకు ఇదే సూత్రం.

మనకున్న అద్భుత మనశ్శక్తి సంకల్పాలతో సక్రమమైన క్రియాశీలతతో భౌతిక సుఖాలతో బాటు మహత్తర ఆధ్యాత్మికానుభూతులను పొందవచ్చు. మన చంచలమైన మనస్సుకు ఏకాగ్రత, సుస్థిరమైన లక్ష్యం ఉండదు. మన శ్రద్ధా విశ్వాసాలు అనుక్షణం మారిపోతుంటాయి. మన బలహీనమైన కరికలు దేనినీ సాధించలేవు. ఇచ్ఛాశక్తి ఉండి కూడా దానిని క్రియాశీలంగా దైవం వైపు మరల్చకుండా ఉంటే అది నిరుపయోగమై పోతుంది. పనిముట్టు పనికి తగినట్లుగా ఉండాలి. ఉపయోగించే వ్యక్తి ఎంతటి బలశాలి అయినా పనిము ట్టుకు ఉండవలసిన సూక్ష్మత లేనప్పుడు ఆ బలం నిరుపయోగమవుతుంది. కనుక మనం ఇచ్ఛాశక్తితో క్రియాశక్తినీ, జ్ఞానశక్తినీ మిళితం చేయాలి. అప్పుడు మనం సర్వం సాధించుకోవచ్చు. చెదరిపోతున్న మనసుని సంఘటితం చేసి, స్థిరపరచి ప్రశాంతతను కల్పించి జీవితానికి శాంతినీ, కాంతినీ ప్రసాదించేది ప్రార్థన ఒక్కటే. "ఆత్మకు ఆహారం ప్రార్థన" అన్నారు అనుభవజ్ఞులు.

- స్వరోచి

చదువే కాదు నైపుణ్యమూ ముఖ్యమే



కొందరు ఇంటర్వ్యూలకు వెళుతూ ఎందుకు సెలక్ట్ కాలేకపోతున్నామో అర్థం కాక దిగులుపడుతుంటారు. ఉద్యోగం ఇచ్చేవారు ఎదుటి వ్యక్తిలో ఉండాల్సిన లక్షణాలను పసిగట్టి నమ్మకం కలిగితేనే వారిని ఎంపిక చేసుకుంటారు. అలా వాళ్లను నమ్మించగలగాలంటే ముఖాముఖి సమయంలో చేసే కొన్ని పొరపాట్లను తగ్గించుకోవాలి. అవేమిటో పరిశీలిద్దాం.

చెప్పిన సమయానికి: చెప్పిన సమయం కన్నా ముందుగానే హాజరు కావడం మేలను కుంటారు కొందరు. దానివల్ల సంస్థ పట్ల ఉన్న ఆసక్తిని యాజమాన్యం గుర్తిస్తుందనుకుంటారు. కానీ బిజినెస్ ప్రోటోకాల్ ప్రకారం ఇంటర్వ్యూ పది గంటలకు ఉంటే ఐదునిమిషాలు ముందు చాలు. ఒకవేళ ఆలస్యంగా వెళ్తే మాత్రం కారణం చెప్పి మన్నించమని అడగాలి.

ఉద్యోగంపై అవగాహన: చేయబోయే ఉద్యోగం గురించి సరైన అవగాహన లేకుండా వెళ్లడం వల్ల మీతో పాటు ఇంటర్వ్యూ నిర్వహించే అధికారులకు కూడా సమయం వృథా. అందుకే ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునే ముందు సంస్థ గురించి తెలుసుకోవాలి. ఇంటర్వ్యూ సమయంలో సందేహాలుంటే అడిగి నిర్థారించుకోవడం పొరబాటు కాదు.

మీలోని ఇతర నైపుణ్యాలు: విద్యార్హతలే కాదు ఇతర నైపుణ్యాలు, గతంలో పనిచేసిన అనుభవం, అదనంగా ఉన్న ప్రత్యేకతలు...ఇలా మీకు సంబంధించిన వివరాలన్నీ ముందు మీకు తెలిసుండాలి. దరఖాస్తులో రాసినా, వాటిని క్లుప్తంగా వివరించడం వల్ల ఆ ఉద్యోగానికి మీరు అర్హులని పరోక్షంగా చెప్పినవారవుతారు.

హుందాతనం ఉట్టిపడాలి: ముఖాముఖికి హాజరయ్యే వేళ సాధ్యమైనంతవరకు హుందాగా కనిపించే దుస్తులకే ప్రాధాన్యం ఇస్తే మంచిది. శరీరాకృతికి తగినట్లుగా చీర, హుందాగా ఉండే ఆధునిక తరహావి చక్కగా నప్పుతాయి. అయినా సందేహిస్తుంటే ఒకటి రెండు రోజుల ముందే సంస్థకు ఫోన్ చేసి డ్రెస్‌కోడ్ గురించి ఆరా తీయండి. అచ్చంగా అలాగే కాకపోయినా దాన్ని పోలిన దుస్తుల్ని ధరిస్తే ప్రశంస అందుకున్నట్లే.

చేతిలో అతి బరువు వద్దు: ఓ కలం, చిన్నపుస్తకం, ఇతర ముఖ్యమైన కాగితాలను ఓ ఫైల్‌లో సర్దుకుని వెళ్లండి. రెజ్యూమ్ కాపీలను ఒకటికి రెండు తీసుకువెళ్లడం మరిచిపోకండి. అంతేకానీ రెండు చేతుల నిండా బరువులు వద్దు. చురుగ్గా సమాధానాలు చెప్పాలి.

మీ సందేహాలు తీర్చుకోండి: అవును! కేవలం సంస్థే కాదు. మీకున్న సందేహాలను మీరూ నివృత్తి చేసుకోవాలి. ఉద్యోగం వస్తే...పని వాతావరణం, బాస్ ఇలా సంస్థకు సంబంధించిన ప్రశ్నలు అడగడానికి సిద్ధంగా ఉండాలి. అది సాధ్యం కావాలంటే సంస్థ గురించి పూర్తిగా అధ్యయనం చేయాలి.ఒకసారి ముఖాముఖి పూర్తవడం ఆలస్యం ఉద్యోగం వస్తే వస్తుందని ధోరణిలో ఉంటారు కొందరు. కానీ ఇంటర్వ్యూ పూర్తయినా పాటించాల్సిన మర్యాదలు కొన్ని ఉన్నాయి. ముఖాముఖికి పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ మెయిల్ లేదా ఉత్తరం పంపండి. సంస్థకు మీ పట్ల మంచి అభిప్రాయం కలుగుతుంది. ❐



వార్తాఫలం

మేషం: యత్న కార్యసిద్ధి, మనోవేదన, వృత్తి ఉద్యోగాల్లో రాణిస్తారు. విశాల హృదయంతో వ్యవహరిస్తారు. అందరి పట్ల సమన్యాయాన్ని కనబరుస్తారు. మంచి వ్యక్తిగా గుర్తింపును సాగిస్తారు. శుభకార్య యత్నాలు కలిసి వస్తాయి.

వృషభం: రాజదర్శనాలు, బంధుమిత్ర కలహాలకు అవకాశం. కొనుగోళ్లను సాగిస్తారు. జీవితభాగస్వామితో కీలక విషయాలపై చర్చలు సాగిస్తారు. సెంటిమెంట్ వస్తువుల భద్రతా విషయమై జాగ్రత్తలు పాటించండి.

మిథునం: సంతానాది సుఖములు, వ్యాపారంలో లాభాలను పొందుతారు. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారపరంగా మీరు తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి. మిత్రుల సలహాలు, సూచనలను పాటిస్తారు.

కర్కాటకం: జాయింటు వ్యాపారంలో లాభాలు, ఇష్టకార్య సిద్ధి. అవకాశాలు కలిసి వస్తాయి. సంతాన విషయమై శ్రద్ధను కనబరుస్తారు. కళా సాహిత్య రంగాల పట్ల మీకున్న మక్కువ మరింతగా పెరుగుతుంది.

సింహం: కొన్ని దుస్సంఘటనలకు అవకాశం. అనుకోని సమస్యలు. దారి, తెన్నూలేని వ్యవహారాలను ఒక గాడిలో పెట్టడానికిగాను మీరు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సెంటిమెంట్ విషయాలు కలిసి వస్తాయి.

కన్య: సాహస యాత్రలు చేస్తారు. కుటుంబ సౌఖ్యములు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఖర్చులు ఆలోచింప చేస్తాయి. ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. దైవదర్శనం చేసుకుంటారు.

తుల: స్త్రీలచే బాధలు, ధనవ్యయాలకు అవకాశం. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండగలుగుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలను సాగిస్తారు. బంధువుల రాక ఆనందానికి కారణమవుతుంది.

వృశ్చికం: కొద్ది అనారోగ్యానికి అవకాశం. ఉద్యోగాభివృద్ధి. సలహాలు, సూచనలు ఇచ్చేవారు అధికంగా ఉంటారు. నిష్కారణంగా నిందారోపణలకు గురి చేస్తున్న వారిని గుర్తిస్తారు. ప్రచారంలో ఉన్న పుకార్లు నిజమని నమ్ముతారు.

ధనుస్సు: వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలకు అవకాశం. పార్ట్‌టైం జాబ్‌వర్క్‌లను సంపాదించుకోగలుగుతారు. ఆశించిన రుణాలను అందుకోగలుగుతారు. ప్రతి విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుంటారు.

మకరం: కుటుంబ సౌఖ్యంతో ఆనందంగా వుంటారు. వ్యాపారంలో ధనలాభాలకు అవకాశం. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు. ఉపయుక్తమైన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆరోగ్యం నలతగా ఉంటుంది. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

కుంభం: ఆందోళనలకు అవకాశం. వ్యాపారంలో సమస్యలకు అవకాశం. ఆహార నియమాలను పాటించడం చెప్పదగినది. ప్రయాణాలు లాభిస్తాయి. ప్రజా సంబంధాలను మరింతగా వృద్ధి చేసుకుంటారు.

మీనం: ఆత్మీయులలో ఒకరి ఆరోగ్య పరిస్థితి ఆందోళనలకు అవకాశం. తొందరపాటు దుడుకుతనం కలిగి ఉంటారు. చెల్లింపుల విషయమై ఎక్కువగా ఆలోచిస్తారు. మీ సొంత వ్యవహారాలలో ఇతరులకు జోక్యం కల్పించకండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



అదృష్టంగా భావిస్తున్నా

ప్రత్యేక వీడియోలో మెగాస్టార్ చిరంజీవి

మెగాస్టార్ చిరంజీవి అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. చిరంజీవి 151వ సినిమా ఫస్ట్‌లుక్ విడుదలైంది.. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా మోషన్ పోస్టర్‌ను దర్శకుడు రాజమౌళి విడుదలచేశారు..సైరా నరసింహారెడ్డి టైటిల్‌ను చిత్రానికి ఖరారు చేశారు.. టైటిల్ లోగోను మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ , నటీనటులు, సాంకేతి నిపుణులకు సంబంధించిన పోస్టర ్స‌ను మెగా వారసుడు వరుణ్‌తేజ్, సీనియర్ రచయతలు పరుచూరి సోదరులు చేతులమీదుగా ఆవిష ్కరించారు. స్వాతంత్ర్య యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా ఈచిత్రాన్ని కొణిదెల ప్రొడక్షన్స్ కంపెనీపై మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. మోషన్ పోస్టర్ రిలీజ్ అనంతరం దర్శకధీరుడు రాజమౌళి మాట్లాడుతూ మోషన్ పోస్టర్ పెంటాస్టిక్‌గా ఉంది బ్యాక్‌గ్రౌండ్‌లో వస్తున్న ఆ మ్యూజిక్ , ఆ కలర్స్ మెగా స్టార్ ముఖం చూపంచకుండా వెనుక



నుంచి డిజైన్ చేసిన ఆ లుక్ అదిరిపోయింది.. అమితాబ్‌బచ్చన్, విజయ్ సేతుపతి, సుదీప్, జగపతిబాబు వంటి స్టార్ క్యాస్టింగ్ సూబర్స్‌గా ఉంది.. బాహుబలి సక్సెస్ అయిందంటే టెక్నీషియన్లే కారణం.. ఈ సినిమాకు కూడ స్టార్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. రెహామాన్ మ్యూజిక్, పరిచూరి కలం బలంకు తిరుగులేదు.. ఇక దర్శఖుడు సురేందర్‌రెడ్డి 23 శాఖలపై మంచి పట్టున్న టెక్నీషియన్. ఇవన్నీ చూసు ్తంటే చిరంజీవిగారి 151వ చిత్రం లా కాకుండా ఆయన మొదటి సినిమగా ఉంది.. ఈసినిమా మోషన్ పోస్టర్ నా చేతులమీదుగా లాంచ్ చేయటం అదృష్టంగా భావిస్తున్నాను.. గౌరవంగా భావిస్తున్నారు.. కొణిదెల ప్రొడక్షన్స్ మరో పెద్ద సక్సెస్ షరూ చేయటం ఖాయం అన్నారు.

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ మాట్లాడుతూ, మిమ్మల్ని అందర్నీ చూస్తుంటే నాకు ఓ సందేహం కలుగుతోంది.. మీరంతా మా అభిమానులారు లేక మేము మీ అభిమానులమారు అని, ఇక నా కెరీర్‌లో మొట్టమొదటి బ్లాక్‌బస్టర్ అందించిన రాజమౌళిగారి చేతులమీదుగా ఈసినిమా పోస్టర్‌ను లాంచ్ చేయటం సంతోషంగా ఉందన్నారు.. అందకు ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు అన్నారు.

గతనెల రోజులుగా నాన్నగారి పుట్టినరోజు సందర్భంగా అమెరికాలో 51 సెంటర్లలో 2వేల మంది ప్రజలు, ఏపి , తెలంగాణ ఇతర దేశాల్లో మొత్తం కలిపి 42000 వేల మంది బ్లడ్ డొనేట్ చేశారంటే నిజంగా మీ అందిరకీ హ్యాట్సాఫ్.. మీరు మెగా అభిమానులు కాదు.. మెగా బ్లడ్ బ్రదర్స అని నాన్నగారు ఎందుకన్నారో ఇపుడు తెలుస్తోందని అన్నారు. నాన్నగారికి దీనికి మించి బర్త్‌డే గిఫ్ట్ మరొకటి లేదని అన్నారు. సినిమాలు వస్తుంటాయి,, పోతుంటాయి.. కానీ ఈ రిలేషన్‌షిప్ మాత్రం ఎప్పటికీ చెరిగపోదని అన్నారు.. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు. సినిమాల విషయానికొస్తే.. గత వారం రోజులుగా అంతా చాలా టెన్షన్ పడుతున్నాం.. ఇది ఎలా ప్రజెంట్ చేయాలని రు ఎపుడు ప్రజెంట్ చేయాలనిరు రాజమౌళి గారు బాహుబలి అలాంటి సినిమా చేసి ఇండియాకు బిగ్గెస్ట్ హిట్ ఎలా ఇచ్చారు ఇప్పుడిప్పుడే అర ్థమవుతుందన్నారు.. ఆంజనేయస్వామి శక్తి వల్లే మేమడిగిన వెంటనే అమితాబ్, సుదీప్, విజయ్ సేతుపతి, వంటి స్టార్లులంతా మా సినిమాలో భాగమయ్యారని, వాళ్లంతా అడిగిన వెంటనే కాదనుకుండా ఒప్పుకున్నారన్నారు..

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఈ రోజు రెండు రాష్ట్రాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా చిరంజీవి అభిమానులు చేస్తున్న పండగ రోజు ఇదిని అన్నారు.. చిరంజీవిగారు సినీపరిశ్రమకు వచ్చి 40 ఏళ్లు పూర్తయింది.. అందులో నాది ఆతయనతో 37 ఏళ్ల జర్నీ, అందులో నాకు ఎంత తృప్తి ఉంటుంతో మీరు ఊహించుకోగలరు.. ఆయన కష్టంతో ఓ తారు రోడ్డు వేశారు.. అందువల్లే పవన్‌కల్యాణ్ దగ్గ నుంచి రామ్‌చరణ్ , బన్నీ, వరుణ్‌తేజ్, శిరీష్ అంతా ఆ రోడ్డులోనే నడుస్తున్నారు. మెగా ఫ్యామిలీ హీరోలకు అద్భుతమైన ఓపెనింగ్స్ వస్తున్నాయి. అదంతీ మీ అభిమానుల వల్లే సాధ్యమైందని అన్నారు. రాజమౌళిగారు చేతులమీదుగా ఈ ప్రచార చిత్రాన్ని లాంచ్ చేయటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.. ఆయన వల్లే తెలుగుసినిమా ప్రపంచ స్థాయికి చేరిందన్నారు. చిత్ర దర్శకుడు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ, సైరానరసింహారెడ్డి పేరుచెబితేనే నాకు ఒణుకు పుడుతోందని అన్నారు.. చాలా పెద్ద బాధ్యత నాపై పెట్టార. నా ఫోకస్ మొత్తం సైరా పైనే.. దాన్ని బ్లాక్‌బస్టర్ చేయటమే తన ముందున్నలక్ష్యమన్నారు..

ప్రత్యేక మీడియాతో ద్వారా చిరంజీవి మాట్లాడుతూ, ప్రత్యక్షంగా కాకపోయినా పరోక్షంగా అభిమానులను కలుసుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.. తక్కిన పుట్టినరోజులకంటే ఈరోజుప నాకు చాలా ప్రత్యేకం అన్నారు.. దానికి కారణం నావృత్తి సినిమా.,. నా ప్రవృత్తి సినిమా.. ఈ రెండు అనుభూతులను ఈ రోజు ఇక్కడ ఆవిష్కరించటం చాలా సంతోషంగా ఉందన్నారు. నా తల్లిదండ్రులు చేసిన పూజలో లేక నేను చేసుకున్న పుణ్యమో గానీ ఇంద మంది అభిమానులను నాకిచ్చారు.. ప్రపంచవ్యాప్తంగా ఇంతే ఆదరణ చూపిస్తున్నారు.. ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. అలాంటిది మీ కోసం ఏంచేయటానికైనా సిద్ధ:ంగా ఉన్నానని అన్నారు.. మీరు గర్వపడేలా సినిమాలు చేయగలనని, పది కాలాల పాటు చెప్పుకునే పాత్రలు చేయగలను.. అందుకే 151వ సినిమాగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కథను తీసుకోవటం జరిగిందన్నారు. ఫ్రీడమ్ ఫైటర్ పాత్ర చేయాలని ఎప్పటి నుంచో ఉంది.. అందులో భగత్‌సింగ్ పాత్రలోనటించాలని చాలాసార్లు అనుకున్నానని అన్నారు.. ఇన్నాళ్లకు ఉయ్యాలవాడ రూపంలో నా ఆశలను, మీ ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలిచే పాత్ర దొరికిందన్నారు.. మెగా అభిమానులుగర్వపడేలా ఈసినిమా ఉంటుందన్నారు.. ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా దర్శక బాహుబలి రాజమౌళిగారు ఈసినిమామోషన్ పోస్టర్‌ను విడుదల చేశార న్నారు.. ప్రపంచ వ్యాప్తంగా తెలుగువాళ్లు గరి ్వంచేలా ఓచరిత్ర సృష్టించిన దర్శకులు ఆశీస్సులు, అందుకోవటం నిర్మాత చరణ్‌కు ఈసినిమాకు మంచి శుభసూచికం అన్నారు. దర్శకుడు సుకుమార్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, పరుచూరివెంకటేశ్వరరావు,హీరో సాయిధరమ్‌తేజ్, వరుణ్‌తేజ్, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, జెమినీ కిరణ్ తదితరులుపాల్గొన్నారు.

చిత్రంలో నటీనటులు: అమితాబ్‌బచ్చన్, జగపతిబాబు, సుదీప్, విజయ్ సేతుపతి, నయనతార, నాజర్, రవి కిషన్, ముఖేష్‌రిషీ, రఘుబాబు, పరుచూరి వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, వి.జయప్రకాష్, రఘు కారుమంచి తదితరులు నటిస్తున్నారు. సంగీతం: ఎఆర్ రెహమాన్, చాయాగ్రాహణం: రవివర్మన్, మాటలు: సాయిమాధవ్ బుర్రా, కథ: పరుచూరి బ్రదర్స్, రచనా సహకారం:

టీజర్ టైమ్ ఫిక్స్



తారక్ నటిస్తున్న తాజా చిత్రం జై లవకుశ ముగింపు దశకు చేరు కుంది. పాటలు మినహా మిగతా షూటింగ్ మొత్తం పూర్తిచేసుకున్న చిత్రం అనుకున్న తేదీ సెప్టెంబరు 21న రిలీజ్ కానుంది. దీంతో ఒకవైపు ఎన్టీఆర్ డబ్బింగ్ పనుల్లో నిమగ్నమవగా టీమ ప్రమోషన్స్ పనిలో ఉన్నారు. ఈ ప్రమో షన్లలో భాగంగానే అందరూ ఎదుర చూస్తున్న రెండవ టీజర్‌ను సిద్ధం చేసుకున్నారు.లవ పాత్రకు సంబంధించిన ఈ టీజర్‌ను ఈ నెల 24న సాయంత్రం 5 గంటల 40 నిమిషాలకు రిలీజ్ చేయనున్నట్లు నిర్మాణ సంస్థ ఎన్టీఆర్ ఆర్ట్స్ తెలిపింది. మొదటి పాత్ర జై టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో ఈ టీజర్ ఎలా ఉంటుందో చూడలానే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. బాబీ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ సరసన నివేత థామస్, రాశిఖన్నాలు హీరోయిన్లుగా నటిస్తున్నారు.

మంచి బ్రేక్ ఇస్తుందని

చంద్రకాంత్ రాధికా మెహరోత్రాలను హీరో హీరోయిన్లుగా పరిచయం చేస్తూ థర్డ్ ఐ క్రియేషన్స్ పతాకంపై రఘురాం రొయ్యూరుతో కలిసి గోవర్ధన్.జి స్వియ దర్శకత ్వంలో నిర్మిస్తున్న రొమాంటిక్ థ్రిల్లర్ ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం.



ఈ చిత్రం షూటింగ్ అధికభాగం అమెరికాలో జరిగింది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం మోషన్ పోస్టర్‌కు విశేషమైన స్పందన వస్తోంది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిత్ర కథానాయకుడు చంద్రకాంత మీడియాతో ముచ్చటించారు.ప్రేమ ఎంత మధురం ప్రియురాలు ఎంత కఠినం వంటి ఒక బ్యూటిఫుల్ రొమాంటిక్ థ్రిల్లర్‌తో హీరోగా పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానని, ఒక మంచి టీమ్ ఎఫర్ట్స్‌తో ఈ చిత్రం రూపొందిందని దర్శకుడు గోవర్ధన్ ఈ చిత్రం కోసం ప్రాణ పెట్టి జీవం పోశారని ఈ చిత్రం తనకు మంచి బ్రేక్ ఇస్తుందని చంద్రకాంత్ అన్నారు.తాను పుట్టింది. పెరిగింది హైదరాబాద్‌లోనే అని ఇంజినీరింగ్ పూర్తిచేసి యాక్టింగ్‌ను కెరీర్‌గా తీసుకోవాలరి డిసైడ్ అయ్యాక అమెరికాలో ట్రైనింగ్ తీసుకుంటానని తెలిపారు.తనికెళ్ళభరణి, తులసి, జెమిని సురేష్, పల్లవి దొర ఇతర ముఖ్యపాత్రలు పోషించారు.

సూపర్‌స్టార్ మహేష్ హీరోగా ఠాగూర్ మధు సమర్పణలో ఎన్.వి.ఆర్.సినిమా ఎల్ఎల్‌పి, రిలయన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఎ.ఆర్.మురుగదాస్ దర్శకత్వంలో ఎన్.వి.ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చిత్ర స్పైడర్. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటోంది. సెప్టెంబరు27న దసరా కానుకగా తెలుగు, తమిళ్, మలయాళం, అరబిక్‌లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా స్పైడర్ గురించి దర్శకుడు ఎ.ఆర్.మురుగదాస్ తెలిసిన విశేషాలు ఆయన మాటల్లోనే...


సినిమా ఎక్స్‌ట్రార్డినరీగా వచ్చింది. హ్యాపీగా ఉన్నాం. స్టాలిన్ తర్వాత పదేళ్లకు నేను చేస్తున్న ట్రైయిల్ తెలుగు మూవీ. నేను విజయవాడలో ఒక్కడు సినిమా చూశాను. సినిమా విడుదలైరెండు వారాలైనా పండుగలా థియేటర్‌లో పండగలా ఉంది. క్యాజువల్‌గా మహేష్ చూపించిన పెటిల్డ్ పెర్ఫామెన్స్ నాకు బాగా నచ్చింది. అలాగే తెలుగు, తమిళంలో డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఒక సాంగ్ మినహా సినిమా పూర్తయింది. పదేళ్ల వెయిట్ చేసినందుకు తగ్గ సినిమా చేసినట్లు అనిపించింది. డెఫనెట్‌గా లుగు తమిళ ఆడియెన్స్‌ను అలరిస్తుందని చెప్పగలను. నేను చాలా మంది సూపర్‌స్టార్స్‌తో పనిచేశాను. మహేష్ వర్కింగ్ స్టైల్‌ను మరొకరితో కంపేర్ చేయలేను. అందరు దర్శకుఉ మహేష్‌తో ఒక్క సినిమా అయినా చేయాలని నేను కోరుకుంటున్నాను. ఏడాదిగా మహేష్‌తో ట్రావెల్ చేస్తున్నాను. తన లాంటి హీరోను ఇంత వరకుచూడలేదు అన్నారు. ఏడాదికొకసారైనా కలిసేవాడిని. కత్తి సమయంలో కూడా మహేష్‌ను కలిశాను. నేను ఆయన్ను కలిసేటప్పటికీ వేరే ప్రాజెక్ట్ మధ్యలో ఆయన బిజీగా ఉండేవారు. స్పైడర్ జేమ్స్‌బాండ్ తరహాలో పూర్తిస్థాయి ఫ్యూచెరిస్టిక్ మూవీకాదు. స్పై మూవీ. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా ఇంటెలిజెన్స్ వ్యవస్థ



మహేష్‌ని మినహా ఇంకెవర్నీ ఊహించలేను

మన దేశంలో ఎలా పనిచేస్తుంది. వారు దేశంలో మన కోసం ఏం చేస్తున్నారు అనేవి సినిమాలో చేపిస్తున్నాం.

సినిమా పారంభంలోనే తెలుగు, తమిళంలోనే చేయాలనుకున్నాం. హిందీలో చేయమాలనుకోలేదు. తెలుగు, తమిళంలో ఏకకాలంలో షూట్ చేయడం వల్ల నేను వేసిన ప్లానింగ్ కంటే షూటింగ్‌కు ఎక్కువ రోజుల సమయం పట్టింది. సినిమాని పూర్తిగా రెండు భాషల్లో వేర్వేరుగా రెండు భాషల్లోనూ క్లైమాక్స్ ఒకేలా ఉంటుంది. షూట్ చేశాం. నేను, మహేష్ కలిసి సినిమా చేస్తున్నామంటే ఖచ్చితంగా భారీ బడ్జెట్ సినిమాగానే ఉంటుంది. కాబట్టి సినిమాను ప్రేమించే నిర్మాతలు అవసరం. ఠాగూర్, గజినీ, కత్తి సినిమా నుంచి ఠాగూర్ మధుగారితో పదేళ్ల పరిచయం ఉంది. అలాగే తిరుపతి ప్రసాద్‌గారితో కూడా చాలా కాలంగా అనుబంధం ఉంది. ఈ సినిమా చేయాలనుకున్నప్పుడు మహేష్‌గారు ఠాగూర్ మధ, తిరుపతిప్రసాద్ గారైతే నిర్మాతలు ఎలా ఉంటుందని నన్ను అడిగారు. వారితో నాకు చాలా కాలంగా ఉన్న మంచి అనుబంధంతో నేను ఎస్ చెప్పాను. సినిమాను రెండు భాషల్లో ఏకకాలంలో తీయాలనుకున్నప్పుడు రెండు భాషలు తెలిసిన హీరోయిన్ కావాలనిపించింది. విలన్ అంటే ఆరడుగులు, ఆరు పలకల దేహం ఉండాల్సిన అవసరం లేదు. మా కథకు తగినట్లుగా బుద్ధిబలం ఎక్కువగా ఉండే విలనిజం కనిపించాలి. ప్రజలు నిద్ర లేచినప్పటి నుంచి ఏదో మెసేజ్ తీసుకుంటూనే ఉంటారు. ఓ రకంగా చెప్పాలంటే ప్రజలకు మెసేజ్‌లంటే విరక్తివచ్చింది. అందుకే ఇంతకు ముందు చెప్పినట్లే స్పైడర్‌లో ఇన్‌డైరెక్ట్‌గా మెసేజ్ ఉంటుంది. తెలుగు, తమిళం, మలయాళంతో గల్ఫ్ కంట్రీస్‌లో అరబిక్‌లో కూడా సినిమా ను సెప్టెంబరు 27నే విడుదల చేయడానికి ప్లాన్స్ చేస్తున్నారు నిర్మాతలు. తదుపరిగా నేను తమిళంలో ఓ సినిమా చేయబోతున్నాను. చర్చలు నడుస్తున్నాయి. ఇకపై నేను బాలీవుడ్‌లో చేసిన స్ట్రయిట్ మూవీనే చేయడాలనుకుంటున్నాను. సల్మాన్‌ఖాన్ గారిని కలిసి బేసిక్ ఐడియా, క్యారెక్టర్, ఇంటర్వెల్ బ్లాగ్ అన్ని చెప్పాను. తెలుగు, తమిళంలో చిన్న సినిమాలు చేస్తూ కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలన్నది నా లక్ష్యం.



అఖిల్ మూవీ టైటిల్.. హాలో

అఖిల్ అక్కినేని హీరోగా అన్నపూర్ణ స్టూడియోస్, మనం ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో విక్రమ్ కె.కుమార్ దర్శకత్వంలో అక్కినేని నాగార్జున నిర్మిస్తున్న లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి హాలో అనే టైటిల్‌ని కన్‌ఫర్మ్ చేశారు. సోమవారం హాలో చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను కింగ్ నాగార్జున ట్విట్టర్‌లో విడుదల చేశారు. దీనికిపాటు సినీ ప్రముఖులు హాలో అంటూ చిత్ర యూనిట్‌ని విష్ చేసిన వీడియోను కూడా విడుదల చేశారు. ఈ వీడియోలో యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో మొదలైన హాలో అనే పలకరింపును కాజల్, ప్రభాస్, శ్రుతిహాసన్, రామ్‌చరణ్, నాగచైతన్య, వరున్‌తేజ్, సమంత, సూర్య, నాని, వెంకటేష్, రాజమౌళి, రకుల్ ప్రీత్‌సింగ్, రానా కొనసాగించదా చివరలో అక్కినేని నాగార్జున ఆర్‌యూరెడీ నాన్న మీరే చెప్పండి అనగానే నటసామ్రాజ్ అక్కినేని నాగరేశ్వరరావు హాలో ...హాలో అంటూ రావడంతో అఖిల్ అక్కినేని కొత్త సినిమా హాలో ఫస్ట్ లుక్ విడుదలైంది.కింగ్ నాగార్జునకు డిసెంబరు సెంటిమెంట్‌గా బాగా కలిసొచ్చిన నెల. అందువల్ల హాలో చిత్రాన్ని కూడా డిసెంబరు 22న విడుదల చేయాడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ చిత్రానికి సంగీతం: అనూప్ రూబెన్స్, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.వినోద్, రచన, దర్శకత్వం: విక్రమ్ కె.కుమార్.

అర్జున్‌రెడ్డి..గీతాలు

విజయ్ దేవరకొండ, షాలిని హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం అర్జున్‌రెడ్డి. సందీప్‌రెడ్డి వంగా దర్శకుడు. ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాత. ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో బిగ్ సిడి, ఆడియో సిడిలను విడుదల చేశారు. ఈ సందర్భంగా....నందినీ రెడ్డి మాట్లాడుతూ సినిమా రిలీజ్‌కు ముందే కల్ట్ మూవీ అయ్యింది. సినిమా తప్పకుండా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నాను.క్రాంతి మాధవ్ మాట్లాడుతూ దర్శకుడు సందీప్ నాకు మంచి మిత్రుడు. సినిమా ట్రైలర్‌ను చూస్తుంటే కొత్త దర్శకుడు చేసినట్లు అనిపించలేదు. నేను సినిమా చూశాను. సినిమా చాలా అద్భుతంగా ఉంది అన్నారు.స్వప్నదీత్ మాట్లాడుతూ విజయ్ దేవరకొండ మా హీరో. సందీప్ స్టోరీ చెప్పినప్పుడు నాకు నచి ్చంది. నాకు సినిమాను నిర్మించేంత ధైర్యం లేకపోయినా, సినిమా డెఫనెట్‌గా హిట్ అవుతుందనే నమ్మకం కలిగింది. నాకెంతో గర్వంగా ది. యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అన్నారు.తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ సినిమాలో చాలా ఒరిజినాలిటీ కనపడుతుంది. ఫస్ట్‌డే షో సినిమాను చూస్తాను అన్నారు.శివ నిర్వాణ



మాట్లాడుతూ నేను, సందీప్ ఇద్దరం అసిస్టెంట్ డైరెక్టర్స్‌గా కెరీర్‌ను స్టార్ట్ చేశాం. ఇద్దరం ఒకే ఏడాదిలో దర్శకులయ్యాం. తన ఇంటెన్సిటీ, నిజాయితీ ట్రైలర్‌లో కనపడుతుంది అన్నారు.విజయ్ దేవరకొండ మాట్లాడుతూ నేను థియేట్రకల్ ట్రైలర విడుదల రోజు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని, అందుకు నేను బెట్ కట్టడానికి కూడా రెడీగా ఉన్నానని మాట్లాడాను. ఆ వాఖ్యలు కొంతమందిని బాధించాయి. అయితే నేను చెప్పేదొక్కడే ఓ యాక్టర్‌కి తన సినిమాపై నమ్మకం లేకుంటే అది వేస్ట్. నాకే నమ్మకం లేనప్పుఉ ఇంకేవరికి ఉంటుంది. నా సినిమాపై నమ్మకం లేని రోజు కూడా తప్పకుండా వస్తుంది. అయితే అది ఈ రోజుకాదని నేను నమ్మకంగా చెప్పగలను. అయితే నన్ను మ్యూజ్ చేశారు కానీ, ప్రేక్షకులను మ్యూజ్ చేయలేరు. కాబట్టి ప్రేక్షకులే థియేటర్‌లో నాకు డబి ్బంగ్ చెప్పాలి. ఇక హీరోయిన్ షాలిని అద్భుతమైన నటి. తనని ఈ క్యారెక్టర్‌లో చూసిన తర్వాత మరెవరూ చేయలేరని అనిపించింది అన్నారు.సందీప్ రెడ్డి వంగా మాట్లాడుతూ ఈ సినిమా మూడు గంటల ఒక నిమిషం 47 సెకండ్ల నిడివితో ఉంటుంది. ఈ సినిమాలో హెవీ ఎమోషనల్ కల్ట్ రొమాంటిక్ మూవీ. ప్రేక్షకులు సినిమాను ఎలాగైతే ఊహించుకున్నారో దాన్ని ఈ సినిమాతో రీచ్ అవుతాం. ఏడాదికి పైగా నా టీంతో ట్రావెల్ చేశాను. కచ్చితంగా సినిమా అందరికీ నచ్చే సినిమా అవుతుంది అన్నారు.ప్రణయ్ రెడ్డి వంగా మాట్లాడుతూ సినిమాలో విజయ , షాలిని అద్భుతంగా చేశారు. వీరిద్దరూ లేకుంటే సినిమా ఇంత బాగా వచ్చుండేది కాదు అన్నారు.శర్వానంద్ మాట్లాడుతూ టీంను చూస్తుంటే అందరూ నా సినిమా అని రక్తం పెట్టి పనిచేసినట్లు కనపడుతుంది. నాతో సందీప్ నెక్ట్ ్స సినిమా చేయడాలనుకుంటున్నాను. 25న విడుదలయ్యే సినిమా క్రేజీగా ఉంటుంది అన్నారు.-

జియోని ఎక్స్1 కొత్త స్మార్ట్‌ఫోన్

హైదరాబాద్, ఆగస్టు 22: చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీ జియోని ఎక్స్1 కొత్త స్మార్ట్‌ఫోన్‌ను కేవలం రూ.8999ల ధరకే విడుదలచేసింది. 3000 ఎంఎహెచ్ బ్యాటరీతో పనిచేస్తుంది. ఈ కొత్త ఫోన్ ఎస్‌డి కార్డుసాయంతో 256 జిబివరకూ విస్తరించుకునే అవకాశం ఉంది. జియోని డైరెక్టర్ అలోక్‌శ్రీవాస్తవ మాట్లాడుతూ జియోని ఎక్స్‌వన్ 8.0ఎంపి బముందుకెమేరా, నాలుగోవంతు సెన్సార్‌తో వస్తోంది. ముందు ఫ్లాష్ సెల్ఫీలకు ఊతం ఇచ్చే విధంగా కేమేరాను ఏర్పాటు చేసారు. 16జిబి అంతర్గత మెమరీ రెండు ఎస్‌డికార్డుల స్లాట్‌తో వస్తోంది. జియోని ఎక్స్‌వన్ యువతరం అవసరాలకు ఖచ్చితంగా సరిపోతుందని అన్నారు. ఆండ్రాయిడ్ 7.0వ్యవస్థతోపాటు అమిగో నౌగట్ వ్యవస్థలు రెండూ కూడా మంచి పనితీరును చూపిస్తాయనిఅలోక్ వెల్లడించారు.



ఎయిర్‌టెల్ పరంగా 10జిబి డేటా నెలకు అదనంగా ఇస్తుంది. ఆరు రీఛార్జిలవరకూ ఈ ఆఫర్ ఇస్తుంది. రెండు పేటిఎం క్యాష్‌బ్యాక్ వోచయర్లు రూ.250ల చొప్పున ఐఎన్‌ఆర్ రూ.350చొప్పున పేటిఎంమాల్‌లోఅందిస్తుంది. 2జి,3జి, 4జి, వోల్టే సేవలు కూడా అందుబాటులో ఉంటాయి.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డాక్టర్‌రెడ్డీస్	1984.85	2.67
విప్రో	290.25	0.66
లూపిన్	944.25	2.32
బాటాఇండియా	682.55	2.03
ఇన్ఫోసిస్	877.15	0.42
కోల్‌ఇండియా	240.05	0.42
భెల్	125.40	0.40
గ్రాసిమ్	1111.35	0.38
హెచ్‌డిఎఫ్‌సిబ్యాంకు	1750.40	0.35
ఐటిసి	283.05	0.32
గ్లెన్‌మార్క్	601.40	0.96

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

కోరమండల్	421.75	-3.49
హాత్‌వే	32.10	-3.02
అపోలోటైర్స్	259.90	-3.00
డిఎల్‌ఎఫ్	175.30	-2.91
ఇక్రా	3829.25	-1.45
ఎన్‌టిపిసి	167.45	-2.56
జిడిఎల్	228.50	-3.44
బ్యాంక్ ఆఫ్ బరోడా	139.40	-1.80
సన్‌టివి	698.15	-2.96
మదర్‌సనసుమి	310.95	-2.89
హీరోమోటోకార్ప్	3885.30	-2.07

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	86
డ్రెస్స్‌డ్	(Dressed)	101
విత్ స్కిన్	(with skin)	141
స్కిన్‌లెస్	(Skinless)	167

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (23 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	393	Kolkata
బెంగళూరు	380	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	22 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29450	29460
22 క్యారెట్లు (10గ్రా)99.5	27570	27580
వెండి .999 (కేజీ)	41915	41895
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29440	28430
22 క్యారెట్లు (10గ్రా)99.5	27560	27550
వెండి .999 (కేజీ)	41905	41886
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29460	29000
22 క్యారెట్లు	27580	27120
వెండి బార్ (కేజీ)	41933	41912
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29490	29490
22 క్యారెట్లు (10గ్రా)	27610	27620
వెండి (కేజీ)	41952	41933
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29460	29470
22 క్యారెట్లు (10గ్రా)99.5	27580	27590
వెండి .999 (కేజీ)	41915	41895
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29460	29470
22 క్యారెట్లు	27580	27590
వెండి బార్ (కేజీ)	41915	41895

200 కంపెనీలను తొలగించిన బిఎస్ఇ

డొల్లకంపెనీలపై వేటు ప్రభావం

ముంబయి,ఆగస్టు 22: భారత్‌లోని అగ్రగామి స్టాక్ ఎక్ఛేంజి బిఎస్ఇ తమ వద్ద జాబితా అయిన కంపెనీల్లో 200 సంస్థలను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఆ కంపెనీల ప్రమోటర్లను దశాబ్ద కాలంపాటు ట్రేడింగ్ నుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు వెల్లడించింది. గడచిన పదేళ్లుగా ఈసంస్థల్లో ఎలాంటి లావాదేవీలు జరక్కపోవడమేనని తేలింది. స్వతంత్రంగా మదింపుచేసిన మదింపుదారుల అంచనాలప్రకారం మాత్రమే షేర్లు కొనుగోలుచేస్తారు. 23 ఆగస్టు నుంచి ఈ 200 కంపెనీల షేర్లను తొలగిస్తారు. డొల్ల కంపెనీలపై చర్యలు తీసుకునేందుకు అధికారయంత్రాంగం భారీ ఎత్తున కార్యాచరణ ప్రారంభించినప్పటి నుంచి ఇదే విధానం అనుసరిస్తోంది. నల్లధనాన్ని చెలామణిలోకి తెచ్చేందుకుగాను డొల్లకంపెనీలను సాయంగా చేసుకుంటునట్లు వెల్లడించింది. 117 కంపెనీల స్టాక్స్ పదేళ్లకుపైబడి సస్పెండ్‌చేసినట్లు ప్రకటించింది. ఎక్ఛేంజి ప్లాట్‌ఫారాల నుంచి వీటిని తొలగించింది. వీటితోపాటు మరో 28 కంపెనీల షేర్లు పద్లేకుపైబడి సస్పెండ్‌చేస్తున్నట్లు వెల్లడించింది. వీటితోపాటు 55 కంపెనీలను ఎక్ఛేంజి ప్లాట్‌ఫాంలనుంచి తొలగించినట్లు 23వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది. దివాలాపరిధిలోకి వస్తున్నట్లు అంచనావేసింది. అలాగే పదేళ్లకుపైబడి సస్పెండ్‌చేసింది. సెబి డీలిస్టింగ్ కమిటీ నివేదికలను అనుసరించి ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. యూఫార్మా లేబ్స్, అథెనా ఫైనాన్షియల్ సేవలు, మాగ్నస్ రబ్బర్ ఇండస్ట్రీస్, రాజస్థాన్ పోలిస్టర్స్, ట్రాన్స్‌పవర్ ఇంజినీరింగ్, డ్యాపాంట్ స్పోర్ట్స్‌వేర్, డైనావాక్స్ ఇండస్ట్రీస్‌జిడిఆర్ మీడియా వంటివి కూడా ఈ రద్దయిన కంపెనీల్లో ఉన్నాయి. ఒకసారి బిఎస్ఇ జాబితానుంచి తొలగించిన తర్వాత పూర్తికాలపు డైరెక్టర్లు, ప్రమోటర్లు సెక్యూరిటీ మార్కెట్లకు పదేళ్లపాటు అందుబాటులోకి రారు. డీలిస్టింగ్ తేదీనుంచి అమలులోకి వస్తుంది. కంపెనీలు పబ్లిక్ షేర్‌హోల్డర్లనుంచి ఇండిపెండెంట్ మదింపుదారు నిర్ణయించిన ధరకు షేర్లు కొనుగోలుచేసుకోవాల్సి ఉంటుంది. కంపెనీలు సెబి మార్గదర్శకాల ప్రకారం చూస్తే సంబంధిత ఎక్ఛేంజి పరిధిలోని డిస్సెమినేషన్ బోర్డుకు వెళతాయి. మార్కెట్ల నియంత్రణ సంస్థసెబి 331 డొల్ల కంపెనీలను వాటి షేర్లనుట్రేడింగ్ నుంచి బహిష్కరించిన తర్వాతఒక్కొక్కటిగా నిఘా పెరిగింది. ట్రేడెడ్ సర్వైలెన్స్ విధానం కింద ఈ చర్యలు చేపట్టింది. ఈ కంపెనీల ట్రేడింగ్ నెలలో ఒక్కసారి మాత్రమే అనుమతిస్తారు. మొదటిసారిగా సస్పెండ్‌చేసిన 331 జాబితా కంపెనీలన్నీ కూడా డొల్ల కంపెనీలుగానిర్ధారించిందని సెబి చెపుతోంది. 162 కంపెనీలు బిఎస్ఇలో క్రియాశీలకంగా ట్రేడ్ అవుతున్నాయి. 48 కంపెనీలుఎన్‌ఎస్ఇలోట్రేడ్ అవుతున్నాయి. మిగిలిన కంపెనీలను ఆయా ఎక్ఛేంజిలు నిబంధనల ఉల్లంఘన కింద ఇప్పటికే సస్పెండ్‌చేశాయి.



మార్కెట్‌కు హుండైమోటార్స్ వెర్నా

న్యూఢిల్లీ, ఆగస్టు 22: దేశంలోని రెండో అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ హుండై మోటార్ ఇండియా మంగళవారం తన 5జి వెర్షన్ వెర్నాను విడుదలచేసింది. ఢిల్లీ ఎక్స్‌షోరూంధరలుగా రూ.8 లక్షలు రూ.12.62లక్షలుగా ప్రకటించింది. అయితే ఈధరలు కేవలం ప్రవేశకాలపుధరలు అంటేప్రారంభ దరలుగానేప్రకటించింది. మొదట వచ్చే 20వేల మంది కస్టమర్లకు ఈ ధరలను వర్తింపచేస్తుంది. పెట్రోలు వెర్షన్ 1.6 లీటర్ విటివిటి, డీజిల్ 1.6లీటర్ల యు2 సిఆర్‌డిఐ ఇంజన్‌ఆప్షన్స్‌లో ఉన్నాయి. మొత్తం రెండుమోడళ్లలో ఆరు వేరియంట్లు ఉన్నాయి.



మాన్యువల్, ఆటోమేటిక్‌ట్రాన్స్ మిషన్లతో వచ్చాయి పెట్రోలు వెర్షన్ 17.70 కిలోమీటర్ల మైలేజిఇస్తుంది. ఆటోమేటిక్ అయితే 15.92 కిలోమీటర్లు మైలేజిఇస్తుంది. ఇక డీజిల్ పరంగాచూస్తే 24.75కిలోమీటర్లు మాన్యువల్ వర్షెన్, 21.02 కిలోమీటర్లు ఆటోమేటిక్ వెర్షన్లలో వస్తుంది. భావితరం వెర్నా అత్యాధునిక డిజైన్లతో తీర్చిదిద్దారు. నెక్స్‌జెన్ వెర్నా సూపర్‌బాడీ స్ట్రక్చర్ ఫ్రేమ్ బిల్ట్ 50శాతం అడ్వాన్స్‌డ్ హైస్ట్రెంత్ స్టీల్‌ను వినియోగించినట్లు తేలింది. వెర్నా బ్రాండ్ ఇప్పటికే హుండైకు ప్రతిష్టాత్మక బ్రాండ్‌గా నిలిచింది. నెక్స్‌జెన్ వెర్నా కీలకప్రాంతాల్లో పనితీరు, టెక్నాలజీ, భద్రత వంటి వాటిపై కీలకంగా పనిచేస్తుందని ఎండి సిఇఒ వైకె లోల్ వెల్లడించారు. కొత్త వెర్నా ఆల్‌రౌండర్ కార్‌గా నిలిచింది.

అపెక్స్‌ఫుడ్స్ రూ.43.58 కోట్ల సమీకరణ

ముంబయి,ఆగస్టు 22: అపెక్స్‌ఫ్రోజెన్ ఫుడ్స్ 24,90 లక్షల ఈక్విటీ వాటాలనురూ.175 ధర కింద యాంకర్ ఇన్వెస్టర్లకు కేటాయించింది. ప్రీమియం 165 రూపాయలుగా ఉన్నట్లు ప్రకటించింది. మంగళవారం సంస్థ ఐపిఒ ప్రారంభించింది. దేశీయంగా ఉన్న యాంకర్ ఇన్వెస్టర్లనుంచి ముందు 43.58 కోట్ల రూపాయల పెట్టుబడులు సమీకరించింది. ఇన్వెస్టర్లలో రిలయన్స్‌మూచువల్‌ఫండ్, హెచ్‌ఎస్‌బిసి మ్యూచువల్‌ఫండ్, ఇన్వెస్కో మ్యూచువల్‌ఫండ్ సంస్థలు నిలిచాయి. యాంకర్ ఇన్వెస్టర్లకు రూ.175 చొప్పున 24.90 లక్షల వాటాలనుకేటాయించింది. ఇష్యూ మంగళవారం ప్రారంభించింది. మొత్తం 87 లక్షల ఈక్విటీ వాటాలను పది రూపాయల ముఖవిలువ ఉన్నవాటిని ప్రీమియం ధరలు రూ.171-175 ధరల శ్రేణిలో ఇష్యూజారీచేస్తోంది. 148.77 కోట్లనుంచి 152.25 కోట్ల రూపాయలు సమీకరించే లక్ష్యంతోఉంది. ఆఫర్‌ఫర్ సేల్‌రూటులో 72,50,000 వాటాలు, ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ సభ్యుల కోసం 14,50,000 వాటాలను కేటాయించింది. 24వ తేదీ ఇష్యూను ముగిస్తుంది. కంపెనీ ఏకీకృత ఆర్థిక నివేదికలను చూస్తే మొత్తం రాబడులు 255.48కోట్లనుంచి 709.68కోట్లకు పెరిగాయి. సంఘటిత వృద్ధి 29.10శాతంగా ఉంది. బాంబేస్టాక్‌ఎక్ఛేంజి,నేషనల్ స్టాక్ ఎక్ఛేంజిల్లో కంపెనీ షేర్లను జాబితా చేస్తోంది.

ఇన్నొవేటివ్‌ఫుడ్స్ నుంచి 'సుమేరు' బ్రాండ్

హైదరాబాద్, ఆగస్టు 22: ఇన్నోవేటివ్‌ఫుడ్స్ సంస్థ కొత్తగాతన ఫ్రోజెన్‌ఫుడ్‌శ్రేణిని విస్తరిస్తోంది. సుమేరుబ్రాండ్ కింద క్లాసిక్ పరాఠాలను సంస్థ ఆవిష్కరించింది. సుమేరుకు సుప్రసిద్ధ చెఫ్ అజయ్ చోప్రాను ప్రచారకర్తగా నియమించుకుంది. ఫ్రోజెన్ పరాఠాలతో వేగంగా హోమ్‌మేడ్ మీల్స్‌ను సృష్టించుకోవాలని ఆరాటపడే ప్రతి ఒక్కరికి కొన్ని సూచనలు సలహాలు కూడా ఆయన ఇచ్చారు. సంస్థ ఉపాధ్యక్షుడు సౌరభ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఫ్రాజెన్ ఫుడ్‌ను ఎక్కువమంది అంగీకరిస్తున్నారన్నారు. రెస్టారెంట్ తరహా భోజనాలను ఇంటిలోనే తయారు చేసుకునేందుకు ప్రజలు ఎక్కువ



ఇష్టపడుతున్నారని అందువల్ల సుమేరు బ్రాండ్‌తో ఇందుకు వేదిక ఏర్పాటుచేసామని అన్నారు. సంస్థ జిఎం సూరజ్ శర్మ మాట్లాడుతూ కొత్త ఉత్పత్తులను మార్కెట్‌లో విడుదల చేయడానికి ముందు ఎంతో పరిశోధనచేసామని, మల్టీగ్రెయిన్ వేరియంట్ లేదంటే జీరాతో బీట్రూట్, అజ్వైన్, పసుపు లేదంటే స్పినాచ్,మేథి వంటి కాంబినేషన్స్ అన్నీ కూడా రుచితోపాటు ఆరోగ్యాన్ని అందించే రీతిలో అభివృద్ధి చేసామన్నారు. కొత్తగా వచ్చిన పరాఠాల్లో బీట్రూట్, జీరా పరాఠా, టర్మరిక్ అజ్వైన్ పరాఠా, మేథీ, స్పినాచ్ పరాఠా,మల్టీగ్రెయిన్ పరాఠాలు ఉన్నాయన్నారు. ఐదుపరాఠాలను ప్రస్తుతం రూ.80-100 ధరలో విక్రయిస్తున్నట్లు దగ్గరలోని అన్ని కిరాణా షాపుల్లో ఇవి లభిస్తాయని వెల్లడించారు.

ట్రేడింగ్ ఆసాంతం ఒడిదుడుకులే

స్వల్పలాభాలతో గట్టెక్కిన మార్కెట్లు

ముబయి, ఆగస్టు 22: రోజు మొత్తం ఒడిదుడుకుల మధ్యనే సాగినట్రేడింగ్‌లో దేశీయ స్టాక్ మార్కెట్లు చివరికి స్వల్పలాభాలతో సరిపెట్టుకున్నాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 33 పాయింట్లు బలపడి 31,292 పాయింట్లవద్ద నిలిస్తే నిఫ్టీ 11 పాయింట్లు పెరిగి 9765 వద్ద స్థిరపడింది. తద్వారా సాంకేతికంగా కీలకమైన 9800 పాయింట్ల దిగువనే స్థిరపడింది. సానుకూల విదేశీ సంకేతాలు మార్కెట్లకు తొలుత మంచి లాభాలనిచ్చాయి. సెన్సెక్స్ సుమారు 200 పాయింట్లు పెరిగి 31,484 వరకూ ఎగిసాయి. ఆపై అమ్మకాలు ఊపందుకుని 31,241 వద్దకనిష్టాన్ని సైతం చవిచూసింది ఇదే బాటలో నిఫ్టీ కూడా 9828-9753 పాయింట్ల మధ్యలోనే ఊగిసలాడింది. ఎన్‌ఎస్ఇలో ఫార్మారంగం ఒకటిశాతం లాభపడటం ద్వారామార్కెట్లకు అండగా నిలవగా రియాల్టీ, ఆటో అదేస్థాయిలో నష్టపోయాయి. ప్రభుత్వరంగ సంస్థల బ్యాంకింగ్ సూచీ 0.4శాతం బలహీనపడింది. నిఫ్టీ దిగ్గజాల్లో బిపిసిఎల్, ఐఒసి, సన్‌ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, హిందాల్కోన లూపిన్, టెక్ మహీంద్ర, గెయిల్; జీ, ఒఎన్‌జిసి 1.5 నుంచి 3శాతం మధ్య పుంజుకున్నాయి. మరోపక్క ఎన్‌టిపిసి, హీరోమోటో బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐబి హౌసింగ్, ఐషర్, బజాజ్ ఆటో, టిసిఎస్ 1-3శాతం మధ్య క్షీణించాయి. పునరేకీకరణ బాటలో సాగిన మార్కెట్లలో చిన్నషేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. బిఎస్ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు 0.4శాతం చొప్పున నష్టపోయాయి. ట్రేడ్ అయిన మొత్తం షేర్లలో 1638 వెనుకంజవేస్తే 938 మాత్రమే బలపడ్డాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు సోమవారం మరోసారి రూ.1983 కోట్ల పెట్టుబడులు వెనక్కి తీసుకున్నారు. ఇదే బాటలో గత వారం నగదు విభాగంలో సుమారు రూ.7700 కోట్లు విలువైన స్టాక్స్ విక్రయించారు మరోవైపు ఎఫ్‌పిఐలకు ధీటుగా గత వారం రూ.6300 కోట్లను ఇన్వెస్ట్‌చేసిన దేశీఫండ్స్ సోమవారం కూడా రూ.475 కోట్ల విలువైన షేర్లు కొనుగోలుచేశాయి. సెన్సెక్స్‌లో టాప్ లాభాలు పొందిన ఐదు సంస్థల్లో డా.రెడ్డీస్ 2.67శాతం, లూపిన్ 2.32శాతం, సన్‌ఫార్మా 2.24శాతం, ఒఎన్‌జిసి 1.11శాతం, యాక్సిస్‌బ్యాంకు 1.01శాతం, లాభపడితే ఎన్‌టిపిసి 2.56శాతం, హీరోమోటోకార్ప్ 2.07శాతం, బజాజ్ ఆటో 1.09శాతం, టిసిఎస్ 0.85శాతం, ఎల్‌అండ్‌టి 0.64శాతం చొప్పున నష్టపోయాయి., ఇన్ఫోసిస్ షేర్లు వరుసగా మూడోరోజు కూడా నష్టాల్లోనే ముగిసాయి. 1.53శాతం దిగజారాయి. కంపెనీ స్టాక్ 14.4శాతం దిగజారాయి. హెచ్‌సిఎల్ ఇన్ఫోసిస్టమ్స్ 18.1శాతం పెరిగాయి. యాపిల్ ఇండియా సంస్థతో ఐఫోన్లు, ఇతర యాపిల్ ఉత్పత్తుల పంపిణీ నెట్‌వర్క్‌నకు ఒప్పందం చేసుకోవడమే ఇందుకుకీలకం. ఇండియన్ ఆయిల్ కంపెనీ షేర్లు 2.42శాతంపరిగాయి. యూరోపియన్ మార్కెట్లు మూడురోజుల నష్టాల నుంచి గట్టెక్కాయి. భారీ మైనింగ్ సంస్థల షేర్లుయూరోపియన్ మార్కెట్లకు మద్దతునిచ్చాయి. కమోడిటీ ఉత్పత్తులధరలు స్థిరపడటంతో ఆసియా మార్కెట్లు కూడా బలోపేతం అయ్యాయి. లండన్ రాగి మార్కెట్ మూడేళ్ల గరిష్టానికి చేరింది. జింక్ మార్కెట్ దశాబ్దంలోనే గరిష్టస్థాయికి చేరింది. మొత్తంమీద దేశీయ మార్కెట్లు ఆసాంతం ఒడిదుడుకుల మధ్యనే ముగిసాయి.



ఐసిఐసిఐ స్కిల్ అకాడమీలో ఉపాధికి శిక్షణ

హైదరాబాద్, ఆగస్టు 22: ఐసిఐసిఐ నైపుణ్య అకాడమి పరంగా ఇప్పటివరకూ 7300 మంది నిరుపేద యువతకు శిక్షణ అందించింది. వీరిలో 50శాతం మహిళలే ఉండగా శిక్షణ పొందినప్రతి ఒక్కరికి ఉపాధిని అందించినట్లు ఐసిఐసిఐ అకాడమి వెల్లడించింది. ప్రతి ఏటా 50 బ్యాచ్‌లకు శిక్షణ అందిస్తామని, అమ్మకం నైపుణ్యం, రిటైల్ సేల్స్, ఆఫీస్ పరిపాలన విభాగాల్లో ఈశిక్షణ ఉంటుందని ఐసిఐసిఐబ్యాంకు సిఇఒఎండి చందా కొచ్చర్ వెల్లడించారు. 2013లో ప్రారంభించిన అకాడమిని ఉచితంగా ఉపాధి ఆధారిత కోర్సులను అందించడంతోపాటు నిరుపేద యువత శిక్షణ పూర్తిచేసుకున్న తర్వాత ఉపాధిని అందించేందుకు మద్దతిస్తున్నట్లు ఆమె వెల్లడించారు నైపుణ్య అకాడమీలద్వారా మొత్తం ఏడు సాంకేతిక రంగంలోను, నాలుగు ఆఫీస్ నెట్‌వర్క్ సౌజన్యంతోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. 24 స్కిల్ అకాడమిలు దేశవ్యాప్తంగా ఉన్నాయన్నారు. ఆర్‌సెటి ద్వారా ఇప్పటివరకూ 1.56 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని, ఈ ఏడాదిలోనే ఐసిఐసిఐ ఫౌండేషన్‌ద్వారా 1.2లక్షల మంది యువతకు శిక్షణ ఇవ్వగలమన్న లక్ష్యంతో ఉన్నట్లు చందాకొచ్చర్ వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రం ద్వారా 7300 మందికి శిక్షణ అందించామని, వీరిలో 50శాతం మంది మహిళలున్నారన్నారు.

జిఎంఆర్‌గ్రూప్ ఢిల్లీ ఎయిర్‌పోర్టు విస్తరణ

హైదరాబాద్, ఆగస్టు 22: మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్టును విస్తరించేందుకు జిఎంఆర్ గ్రూప్ నిర్ణయించింది. జిఎంఆర్ ఆధ్వర్యంలోనే ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. టి1డి, టి1సి రెండింటిని కూడా ఒకే టెర్మినల్‌గా విలీనంచేయాలని చూస్తోంది. ఒకటవ నంబరు టెర్మినల్‌లో కార్యకలాపాలు కొన్నింటిని తాత్కాలికంగా టెర్మినల్-2కి బదలాయించాలని నిర్ణయించింది. ఎయిర్‌సైడ్ సామర్ధ్యం పెంచేందుకువీలుగా తూర్పుప్రాంతంలో టాక్సీ వేస్‌ను విస్తరిస్తోంది. 11/29 రన్‌వేకు ప్రత్యామ్నాయంగా కొత్త రన్‌వేను నిర్మించేందుకు ప్రణాళికలు వేసింది. 2016 మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా ఈ విస్తరణప్రణాళిక ఉంటుందని, దశలవారీగా ఈ ప్రణాళికఅమలు చేస్తుందని వెల్లడించింది. అంతర్జాతీయస్థాయి వసతులతో కూడిన ప్రణాళిక అమలుకు నిర్ణయించినట్లు జిఎంఆర్ దయల్ వెల్లడించింది. మొదటిదశను 2018-21మధ్యలోను, రెండోదశ 3బిని 2021-25 సంవత్సరాల మధ్యకాలంలోను, నాలుగోదశ 2026 తర్వాత నుంచి అమలుచేయాలని నిర్ణయించింది. టెర్మినళ్ల విలీనంద్వారా సాలీనా 40 మిలియన్లప్రయాణీకులను చేరవేసేందుకు వీలు కలుగుతుందని వెల్లడించింది. ఇందుకోసం విమానాశ్రయంలోని యాప్రాన్‌ను ఆధునీకరిస్తోంది. బ్రిడ్జ్ ఆధారిత యంత్ర సామగ్రిని అమరుస్తోంది. విజువల్ డాకింగ్ గైడెన్స వ్యవస్థను ఏర్పాటుచేస్తోంది. టి-1లో కూడా ఏరో బ్రిడ్జిని ఏర్పాటుచేస్తూ మొత్తం 22 ఏరోబ్రిడ్జిలను ఏర్పాటుచేయాలని నిర్ణయించింది. దయల్ సిఇఒ ఐ ప్రభాకరరావుమాట్లాడుతూ ప్యాసింజర్ల మౌలికవసతులే తమకు కీలకమని అన్నారు ప్రస్తుతం ఉన్న 20 మిలియన్ల ప్రయాణీకుల సామర్ధ్యంను 40 మిలియన్లకు పెంచుతామని, టెర్మినల్ 3నుంచి 34 మిలియన్లనుంచి 45 మిలియన్లకు పెంచుతామని అన్నారు. ప్రస్తుతం ఉన్న 60వేల చదరపు కిలోమీటర్ల వైశాల్యాన్ని 40 మిలియన్‌ప్రయాణీకుల సామర్ధ్యం కోసం 1.69 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యానికి పెంచుతున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఉన్న 8గేట్ల స్థానంలో 13గేట్లను ఏర్పాటుచేస్తామని, 26సిఐఎస్ఎఫ్ దళాలు పనిచేస్తాయని ప్రభావకరరావు వివరించారు. ప్రస్తుతం ఉన్న హ్యాండ్‌బ్యాగేజి లిమిట్ 160నుంచి 180 బ్యాగ్స్ గంటకు పరిశీలిస్తే ఆపై గంటకు 350 నుంచి 400 బ్యాగ్‌లను పరిశీలించవచ్చని ఆయన అన్నారు. కోడ్‌సి కార్యకలాపాలకు గాను కొత్త ఎయిర్‌పోర్టులో 82 కోడ్‌షేర్ కాంట్రాక్టులు అమలు చేసుకోవచ్చు.

మాక్స్‌క్యూర్‌లో పోలండ్‌సంస్థ రూ.100 కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, ఆగస్టు 22: పోలండ్ కేంద్రంగా పనిచేస్తే ఆరోగ్యసేవల సంస్థ మెడికవర్‌ఎబి నగరానికి చెందినమాక్స్‌క్యూర్‌గ్రూప్ ఆసుపత్రుల్లో 22శాతం వాటాలను కొనుగోలుచేసింది. ఈ వాటాల కొనుగోలు విలువ రూ.100 కోట్లుగా ఉంటుందని అంచనా. మెడికోవర్ పెట్టుబడులు మాక్స్‌క్యూర్‌లో రూ.320 కోట్లవరకూ ఉంటాయని, రాను రాను 51శాతం వాటాకు మెడికోవర్ చేరుతుందని నిర్వాహకులు చెప్పారు. మాక్స్‌క్యూర్ ఎండి అనిల్‌కృష్ణ మాట్లాడుతూ మెడిక్యూర్‌తో భాగస్వామ్యంతో కార్యకలాపాలను దేశవ్యాప్తంగాను, విదేశాల్లో కూడా విస్తరించేందుకు దోహదంచేస్తున్నదని అన్నారు. ఇప్పటికిప్పుడు చెన్నై, బెంగళూరు, పుణె నగరాల్లో విస్తరణ ప్రణాళిక అమలుచేస్తున్నట్లు వివరించారు. పాశ్చాత్యదేశాలకు చెందిన హెల్త్‌కేర్ సేవల సంస్థ తెలంగాణ ఆసుపత్రుల్లో పెట్టుబడులు పెట్టడం ఇదే మొదటిసారి అని కృష్ణ అన్నారు. 2015లో 200 పడకలతో ఏర్పాటుచేసిన సహృదయ హెల్తకేర్‌గ్రూప్ కింద ఏర్పాటుచేసిన తర్వాత మెడిసిటి ఆసుపత్రులను టేకోవర్‌చేసింది. మాక్స్‌క్యూర్ ఇప్పటికిప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ఆసుపత్రులుఏర్పాటుచేసింది. గతఏడాది రూ.350 కోట్లు సాధించింది. కంపెనీ ఈ ఏడాది రూ.500 కోట్ల టర్నోవర్‌కు చేరుతుందని అంచనావేసింది. మాక్స్‌క్యూర్‌లో ఇప్పటివరకూ రూ.500 కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు అనిల్‌కృష్ణ వెల్లడించారు. మెడికోవర్‌సంస్థ ఛైర్మన్‌ఫ్రెడ్రిక్ స్టెన్‌మో మాట్లాడుతూ భారత్‌లో వైద్యసేవలపరంగా శరవేగంగా వృద్ధిచెందుతున్న మార్కెట్ అని పేర్కొన్నారు. దీర్ఘకాలిక ఫోకస్‌తో కుటుంబ సంక్షేమం ఆరోగ్యోసేవల గ్రూప్‌తో భాగస్వామ్యం తీసుకోవడం హర్షణీయమన్నారు. గతఏడాది మెడికోర్ రాబడులు 600 మిలియన్ డాలర్లవరకూ ఉన్నట్లు ఛైర్మన్ వెల్లడించారు.



టాటామోటార్స్ రూ.4వేల కోట్ల పెట్టుబడులు

ముంబయి,ఆగస్టు 22: దేశీయంగా ఆటోమొబైల్‌రంగంలో దిగ్గజంగా వెలుగొందుతునన టాటామోటార్స్ ఇటీవలి నష్టాలనుంచి రికవరీ అయ్యేందుకు పెట్టుబడులను పెంచుతోంది. కంపెనీ రికవరీప్రణాళికను ప్రకటించి వృధాను తగ్గించడం, కొత్త ఉత్పత్తులు, సరఫరా చెయిన్‌లో సామర్థ్యం పెంపు వంటివి చేపడుతోంది. కంపెనీ ఇందుకోసం రు.4వేల కోట్లు పెట్టుబడులు పెడుతోంది. ఈమొత్తంలో రూ.2500 కోట్లు ప్యాసింజర్ వాహన వ్యాపారానికి కేటాయించింది. వాణిజ్యవాహనాలు కంపెనీకి వెన్నెముకగా భావిస్తోంది. ఈ విభాగంలో ర.1500 కోట్లు వచ్చే ఐదేళ్ల పాటు దశలవారీగా పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. కంపెనీ ఎండి గ్యూంటర్ బటషెక్ మాట్లాడుతూ దీనివల్ల పోటీసంస్థలను అధిగమించి మార్కెట్ వాటాను పెంచుకోగలుగుతామనివెల్లడించారు. టాటామోటార్స్ ఇప్పటికీ అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థగా నిలిచింది. కొన్ని విభాగాల్లో మార్కెట్ వాటా ఇటీవల ఇతర సంస్థలకు చేజార్చింది. కంపెనీ ఐదుశాతం మార్కెట్ వాటాను వాణిజ్యవాహన బిజినెస్‌లో సాధించాలని చూస్తోంది. కొత్త వాహనాలను తయారుచేయడంతోపాటు మారుమూల నగరాలకుసైతం మార్కెట్ విస్తరించాలని యోచిస్తోంది. కంపెనీ మధ్యతరహా, భారీవాణిజ్యవాహనరంగంలో 47.5 శాతం మార్కెట్ వాటాతో ఉంది. తేలికపాటి వాణిజ్యవాహన రంగంలో 38శాతం మార్కెట్ వాటాతో ఉందని టాటామోటార్స్ సిఎఫ్ఒ సిఆర్ రామకృష్ణన్ వెల్లడించారు. కంపెనీ ఇప్పటికే రూ.1500 కోట్లు క్షేత్రస్థాయినుంచి మెరుగుపరిచేందుకు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించింది. కంపెనీ తన 72వ వార్షిక సర్వసభ్యసమావేశంలో మాట్లాడుతూ ఎండి బట్‌షెక్ కంపెనీ సత్వరమే రికవరీదిశగా ఉంటుందని అన్నారు. కంపెనీ లాభదాయకత ఎక్కువ ఉనన విలాసవంతమైన కార్ల వ్యాపారం జెఎల్‌ఆర్‌పై మరింత దృష్టిపెడుతున్నారు. కంపెనీ ఏకీకృత బిజినెస్ రూ.2480 కోట్లనష్టం వచ్చినట్లు అంచనా. కంపెనీ స్టాక్ కూడా 52వారాల కనిష్టస్థాయికి చేరి రూ.358కి చేరింది. సోమవారం రూ.374.55కిచేరింది. టాటామోటార్స్‌తమ ఉత్పత్తిరంగ విధివిధానాలను పూర్తిస్థాయిలోప్రక్షాళన చేసి ఆధునీకరించనున్నట్లు వెల్లడించింది. టాటా కొత్తగా విడుదలచేస్తున్న హెక్సా ఎస్‌యువి కొంత పోటీ ఎదురవుతున్నా పర్వాలేదనిపిస్తోంది. అంతేకాకుండాటాటామోటార్స్ రానున్నకాలంలో పదిఉత్పత్తులను విడుదల చేయాలని నిర్ణయించింది. బట్‌షెక్ మాటల్లోనే టియాగో చిన్న కారుపరంగా విజయవంతం అయిందని, హెక్సా ఎస్‌యువి క్రమేపీ పెరుగుతున్నట్లు తెలిపారు. రూ.2500 కోట్ల పెట్టుబడులతో ప్యాసింజర్ వాహన మార్కెట్ కూడా పెరుగుతుందని అంచనా. జర్మనీకి చెందిన వోక్స్‌వ్యాగన్‌తో ఒప్పందం చేసుకోవాలనుకున్నా ఇటీవలే ఆ డీల్ రద్దయింది. అలాగే కంపెనీ పాలనపరంగా కూడా 14స్థాయిల్లో ఉన్న రిపోర్టింగ్‌ను ఐదుస్థాయిలకు కుదించింది. కొత్త బ్రాండ్ గుర్తింపును కూడా తెచ్చింది. కొత్త బ్రాండ్‌తో టాటామోటార్స్ మార్కెట్ వాటాను మరింత పెంచుకోగలదన్న ధీమా వ్యక్తం అవుతోంది.



ఇన్ఫోసిస్ వాటాలపై సెబి నిఘా

రెండురోజుల్లోనే రూ.35వేల కోట్లు ఆవిరి

బెంగళూరు, ఆగస్టు 22: భారత్ ఐటిసేవల రంగంలో రెండో అతిపెద్ద కంపెనీ అయిన ఇన్ఫోసిస్ సిఇఒగా విశాల్‌సిక్కా రాజీనామా చేసిన తర్వాత షేర్లు ఒక్కసారిగా కుప్పకూలాయి. రెండురోజుల్లోనే 35 వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద నష్టం వాటిల్లిందని తదనంతర పరిణామాలపై మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి నిఘా పెంచిందని సమాచారం. సెబిఛైర్మన్ అజయ్‌త్యాగి స్వయమంగా ఈ అంశాన్ని వెల్లడించారు. సుమారు 15శాతం రెండు సెషన్లలో నష్టం వాటిల్లిందని దీనివల్ల ఇన్వెస్టర్ల సంపదకు భారీ నష్టం వాటిల్లిందని చెపుతున్నారు. సిక్కా నిష్క్రమణంతో కంపెనీ తిరిగి కోలుకుంటుందని, నోమురా వంటి రేటింగ్ సంస్థలు ఇన్ఫోసిస్ షేర్లనుడౌన్‌గ్రేడ్ చేశాయి. ఇన్ఫోసిస్ రూ.13వేల కోట్ల షేర్‌బైబాక్ గడచిన శనివారం విడుదలచేసింది. ఇన్వెస్టర్లకు ఈ బైబాక్ ఏమాత్రం రుచించలేదు. కొత్త సిఇఒ నియామకంపై అనిశ్చితి నెలకొనడమే ఇందుకుకీలకం. గ్లోబల్ బ్రోకరేజి సంస్థనోమురా కొత్త సిఇఒ నియామకం కొంత సమయం పడుతుందని అంచనావేసింది. ఇన్ఫోసిస్ క్లయింట్లను అప్రమత్తంగా కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందని, పోటీ సంస్థలు మరింత దూకుడుగా ఉన్నందున ఇన్ఫోసిస్ అప్రమత్తంగా వ్యవహరించాలని బ్రోకరేజి సంస్థ సూచించింది. నోమురా ఇన్ఫోసిస్ సంస్థ రేటింగ్స్‌ను తగ్గింపు నుంచి తటస్థస్థాయికి చేర్చింది. అలాగే లక్ష్యధర కూడా రూ.1000నుంచి రూ.875కు కుదించింది. వీటికితోడు అమెరికా లాసంస్థలు ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్లకు జరిగిన నష్టంపై విచారణ ప్రారంభించాయి. ఐటి మేజర్‌సంస్థ తన అధికారులు, డైరెక్టర్లు కూడా ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించాయని లాసంస్థలు వాదిస్తున్నాయి. అమెరికా లాసంస్థల్లో ఒకటైన రోసెన్ లాసంస్థ సెక్యూరిటీ క్లెయిమ్స్‌ను పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. ఇన్ఫోసిస్ వాటాదారుల తరపున ఈ విచారణ చేపట్టింది. సంస్థ పెట్టుబడులపరంగా ప్రజలను ఇన్వెస్టర్లను తప్పుదోవ పట్టిస్తున్నదన్న ఆరోపణలు అభియోగాలున్నట్లు రోసెన్ లాసంస్థ వెల్లడించింది. ఇన్ఫోసిస్ షేర్లు భారత్‌లో బిఎస్ఇ, ఎన్‌ఎస్ఇల్లో జాబితా అయ్యాయి. అమెరికన్ డిపాజిటరీ రిసీప్ట్స్ వంటివి న్యూయార్క్ స్టాక్‌ఎక్ఛేంజిలో జాబితా చేసింది. మంగళవారం ఇన్ఫోసిస్ షేర్లుస్వల్పంగా పెరిగాయి. 0.27 శాతం పెరిగి రూ.875 వద్ద స్థిరపడ్డాయి.

భారతీయ సంతతి మాజీ సిఇఒకు భారీ జరిమానా

ముంబయి,ఆగస్టు 22: భారతీయసంసతతికి చెందిన ఒక స్టాక్‌కంపెనీ మాజీ సిఇఒ తప్పుడు క్లెయిమ్స్ చూపించి ట్రేడింగ్‌లో అవకతకలకు పాల్పడుతున్నట్లు విచారణలో రుజువు కావడంతో 2.94 లక్షల డాలర్లు చెల్లించాలని ఆదేశించింది. సిస్టమ్స్ అమెరికా సంస్థకు అదేశ్‌కుమార్ త్యాగి కంపెనీ పూర్తికాలపు డైరెక్టర్‌గాను, మెజార్టీ వాటాదారుగాను వ్యవహరిస్తున్నారు. ఆ కంపెనీ తదనంతరం క్లౌడీవాగా నామకరణం చేశారు. అమెరికాకు చెందిన సెక్యూరిటీస్ ఎక్ఛేంజి కమిషన్ విచారణజరిపిన తర్వాత పూర్తిస్థాయి తీర్పును రాబట్టి త్యాగి ఇందుకు బాధ్యుడని తేల్చింది. ట్రేడింగ్‌లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించింది. కంపెనీ తుది విడత తీర్పులో కాలిఫోర్నియాలోని అమెరికా జిల్లాకోర్టు త్యాగి ఫెడరల్ సెక్యూరిటీ చట్టాలను ఉల్లంఘించినందున శాశ్వతంగా నిషేధం ప్రకటించింది. తీర్పు ఉత్తర్వులతో పాటు త్యాగి సుమారు 2.94 లక్షల డాలర్లను వడ్డీతో సహా చెల్లించాలని ఆదేశించింది.

అనర్హతపై దృష్టి సారించండి

ఐదేళ్ల పైబడి జైలు శిక్ష పడిన వారి పోటీకి నో
శిక్ష ప్రకారం నిర్దిష్టకాల అనర్హత వేటు వేయాలి
ఇసికి సుప్రీం ధర్మాసనం పలు సూచనలు

న్యూఢిల్లీ , ఆగస్టు 22 : ఎన్నికల సంస్కరణలు వేగవంతం చేసే క్రమంలో పోటీలో ఉండే అభ్యర్థుల అర్హతలు, అనర్హతలపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టు సూచించింది. పార్లమెంటరీ స్థాయి సంఘానికి ఈ వ్యవహారాన్ని అప్పగిస్తే అధికార పార్టీకి చెందిన వారు దుర్వినియోగం చేయగలరని హెచ్చరించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి అధికార పక్షానికి చెందిన వారైతే అనర్హత ప్రక్రియని నిలపివేసేందుకు ప్రయత్నించే అవకాశాలున్నాయని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.

అభ్యర్థి ఒక కోర్టులో దోషిగా తేలితే నిర్దిష్టకాలం ఎన్నికలలో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలని, ఇప్పటికే ఈ విషయంలో 2013 జూలైలో ఇచ్చిన తీర్పును ఆధారం చేసుకోవాలని సూచించింది. ఐదు లేదా అంతకంటె ఎకుకవ సంవత్సరాలు జైలుశిక్ష పడిన వ్యక్తులు నేరారో పణలు ప్రక్కకు పెట్టి ఎన్నికలల్లో పోటీ చేస్తుం డటం సరికాదని, ఈ తరహా రాజకీయ నాయ కులు ఎన్నికలలో పోటీచేయకుడా నిషేధం విధించాలని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఆగస్టు మొదటి వారంలో పేర్కొన్న విషయం తెలిసిందే. ఆరేళ్లకు పైబడి జైలు శిక్ష పడిన వారిని రాజకీయ నేరస్తులుగా ప్రకటించాలని, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో



నిబంధనలు పరిగణలోనికి తీసుకుంటూ అవసరమైన మేరకు రాజ్యాంగంలో నిబంధనలు మార్పు చేసుకోవాలని ప్రభుత్వానికి సుప్రీం సూచనలు చేసింది. కోర్టులో నిరూపితమైన కేసులలో రాజకీయ మినహాయింపులు కోరే నేతల విషయంలో ఎన్నికల కమిషన్ స్పష్టమైన నిర్ణయాన్ని తీసుకోవాలని ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు నిరంతరం అందుబాటులో ఉంచక పోవటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేసింది సుప్రీం ధర్మాసనం.

బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌తో సహా అనేకమంది రాజకీయ నాయకులకు శిక్షలు పడుతున్నా ఇంక ఎన్నికలలో పోటీచేస్తున్న వ్యవహారాలపై, రాజకీయనాయకుల అవినీతి కట్టడికి పోటీ నుంచి విరామమే సరైనదంటూ సుప్రీం దాఖలైన పలు ప్రజా ప్రయోజన వాజ్యాలపై విచారణ జరిగిన సంగతి తెలిసిందే.

1993 ముంబై పేలుళ్ల కుట్ర కేసు
తీర్పు సెప్టెంబర్ 7న : టాడా కోర్టు

అబూ సలేం సహా ఐదుగురికి శిక్ష ఖరారు
నిర్దోషిగా విడుదల కానున్న అబ్దుల్ ఖయూం అన్సారీ

ముంబాయి, ఆగస్టు 22 : 1993 ముంబై బాంబుపేలుళ్ల కేసులో తుది తీర్పును సెప్టెంబర్ 7న వెలువరించనున్నట్లు ఈ కేసుపై విచారణ జరిపిన ప్రత్యేక టడా కోర్టు తెలిపింది. జూన్ 16న జరిగిన తుది విచారణలతో భారత ప్రభుత్వం అందించిన ఆధారాలతో ముంబై పేలుళ్లకు నిందితులకు సంబంధం ఉన్నట్లు స్పష్టమవుతోందని, అబుసలేంతో సహా ఐదుగురు నిందితులను దోషులుగా నిర్ధారించిన విషయం తెలిసిందే. ఈ కేసులో అబూ సలేంతో పాటు ముస్తాఫా దోసా, కరీముల్లా ఖాన్, ఫిరోజ్ రషీద్ ఖాన్, రియాజ్ సిద్ధిఖి, తహిర్ మర్చాంత్‌లు నిందితులు కాగా వీరిలో గత కొంత కాలంగా హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ముస్తాఫా 2017 జూన్ 28న మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ముస్తాఫా దోస కీలక కుట్రదారని, పేలుళ్ల జరపటానికి ముందు అనేక ఆయుధాలు, మందు గుండు సామగ్రి, పేలుడు పదార్థాల దిగుమతిలో చురుకైన పాత్ర పోషించడంతో పాటు పేలుళ్లలో పాలుపంచుకునేవారితో ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఈ కేసులో అబ్దుల్ ఖయౌం అన్సారీకి సంబంధించి సాక్ష్యాలు లేకపోవటంతో ఆతన్ని నిర్దోషిగా ప్రకటించింది. కాగా 1993 మార్చి 12వ తేదీన జరిగిన ముంబై పేలుళ్లలో 257



మంది మరణించగా, 700 మందికిపైగా క్షతగాత్రులయ్యారు. ఇందుకు ప్రధాన బాధ్యుడిగా అండర్‌వరల్డ్ డాన్ దావుద్ ఇబ్రహిం అనుచరగణం అని స్పష్టం కావటంతో ఆ కోసంలో దర్యాప్తు జరగగా, అబూసలేం, సినీ నటి మోనికా బేడీ తదితరులు అరెస్టు అయిన విషయం విదితమే. దావుద్ ఇబ్రహీంని మోస్ట్ వాంటెడ్ జాబితాలో చేర్చి అమెరికా, ఇంటర్పోల్‌లకు ప్రభుత్వం అందించింది. అయితే పాకిస్థాన్‌లో స్థిర నివాసం ఏర్పరచుకున్న దావూద్‌ని భారత్ రప్పించేందుకు చేస్తున్న ప్రయత్నాలు కలసి రావటం లేదు. ఐతే రెండో ప్రపంచ యుద్ధం తరువాత ప్రపంచంలోనూ భారీ స్థాయిలో ఆర్డీఎక్స్ వినియోగించి చేసిన తొలి తీవ్రవాద దాడి ముంబైలోనే జరగటం విశేషం.

దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ ఒప్పందాలు ఇక సులువు

నూతన విధానానికి శ్రీకారం
ఎస్ఆర్‌పిసిలో కూలంకష చర్చ
విధివిధానాలపై కసరత్తు..త్వరలో ఆమోదం

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: దక్షిణాది రాష్ట్రాల మధ్య విద్యుత్ ఇచ్చిపుచ్చుకునేందుకు సరికొత్త విధానం అనుసరించే విషయంలో భాగస్వామ్య రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. దక్షిణ భారతదేశంలో ఏరాష్ట్రానికి విద్యుత్ అవసరం ఉన్నా, వెంటనే పక్క రాష్ట్రాల నుంచి పొందే విధంగా కొత్త విధానానికి రూపకల్పన చేశారు. ఈ విధానం అమలులోకి వస్తే పవర్ ఎక్చైజ్ అవసరం లేకుండా, ఎలాంటి జాప్యానికి అవకాశం లేకుండా విద్యుత్ ఇచ్చిపుచ్చుకునే వెసులు బాటు కలుగుతుంది. త్వరలో దీనికి సంబంధించిన విద్యుత్ సంస్థలు ఒప్పందం కుదుర్చుకోనున్నాయి. మంగళవారం దక్షిణాది రాష్ట్రాల విద్యుత్ కమిటీ(ఎస్ఆర్‌పిసి) అధ్యక్షుడు, తెలంగాణ ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు అధ్యక్షతన కేరళలోని తిరువనంతపురంలో కమిటీ సమావేశం జరిగింది. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో దక్షిణాది రాష్ట్రాల మధ్య ప్రాథమిక చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా సభ్యకార్యదర్శి భట్ నేతృత్వంలో కమిటీ నియమించగా ఈ కమిటీ ముసాయిదాను తయారు చేసి కేరళ సమావేశంలో ప్రవేశపెట్టారు. దీనిపై రెండు రోజుల పాటు కూలంకశంగా చర్చ జరిగింది. త్వరలో ఈ విధానం అమలు చేసేందుకు విధి విధానాలు రూపొందించుకోవాలని, ఒప్పందం కుదుర్చుకోవాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. నూతన విధానం అమలులోకి వస్తే దక్షిణాది రా ష్ట్రాలు ఎప్పుడు కావాలంటే అప్పుడు కేవలం గంట వ్యవధిలోనే పక్క రాష్ట్రం నుంచి విద్యుత్ పొందవచ్చు. క్రయ విక్రయాలకు సంబంధించి ప్రతి సారి ఒప్పందం కుదుర్చుకోవాల్సి న అవసరం ఉండదు. దీని వల్ల మిగులు విద్యుత్ రాష్ట్రాలకు, ఇటు లోటు విద్యుత్ రాష్ట్రాలకు మేలు కలుగుతుంది.

ప్రభుత్వ టెండర్ల పేరిట ఘరానా మోసం

తెలంగాణ సర్కారుకు రూ.5.44 లక్షల టోకరా - సిసిఎస్‌కు చిక్కిన ఢిల్లీ చీటర్

హైదరాబాద్, ఆగస్టు 22. ప్రభాతవార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల టెండర్ల పేరిట పలు సర్కారీ సంస్థలను నిండా ముంచిన ఢిల్లీ చీటర్‌ను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ చీటర్ బారినపడి తెలంగాణ ప్రభుత్వ విభాగం ఒకటి ఏకంగా ఐదు లక్షల 44 వేల రూపాయలను నష్టపోయింది. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి అవినాష్ మొహంతి మంగళవారం మీడియాకు వెల్లడించారు. ఢిల్లీలోని జాంగ్‌పురాకు చెందిన అంజద్ సోహైల్ అహ్మద్ (44) ఓ చిరు వ్యాపారి. తన వ్యాపారంలో పెద్దగా లాభాలు రాకపోవడంతో అతను తెలివిగా వ్యవహరించి ఏకంగా సర్కారీ సంస్థలకు టోకరా వేయసాగాడు. ఈ క్రమంలోనే అతను టెండర్ 247 డాట్ కం పేరిట ఓ సంస్థను ప్రారంభించి దీనిని పలు వెబ్‌సైట్‌లలో వుంచి బాగా ప్రచారం చేశాడు. తన సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని మానవవనరులశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్నదని, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వసంస్థల టెండర్లు తన సంస్థ ఆధ్వర్యంలో మీడియాకు వస్తుందని, దీనికి సంబంధించిన లావాదేవీలన్నీ తానే చూస్తానని ప్రకటనల్లో



సిసిఎస్‌కు చిక్కిన నేరగాడు అంజద్ సోహైల్ అహ్మద్

తెలిపేవాడు. ఇతని మాటలను నమ్మిన పలు రాష్ట్రాల విభాగాలు, ఇంకొన్ని కేంద్ర విభాగాలు ఇతగాడు చెప్పినట్లుగావిని అతనికి డబ్బులు చెల్లించి నిండా మునిగాయి. ఇదే క్రమంలో తెలంగాణ ప్రొటక్టవిటీ కౌన్సిల్ అనే సర్కారీ సంస్థ అంజద్ మాటలు నమ్మి రెండు విడతలుగా ఓ టెండర్ కోసమని ఐదు లక్షల 44 వేల రూపాయలను చెల్లించింది. ఇతని మాటలు నమ్మిన తెలంగాణ ప్రొడక్టవిటీ కౌన్సిల్ మొదట లక్ష రూపాయలు చెల్లించగా రెండవ విడతగా మరో నాలుగులక్షల 44 వేలరూపాయలు చెల్లించింది. మూడు నెలలక్రితం జరిగిన ఈ లావాదేవీలన్నీ బ్యాంకుల ద్వారానే జరిగాయి. అయితే తాను సూచించిన బ్యాంకుల్లో డబ్బులు చేరక అంజాద్ పత్తా లేకుండా పోయాడు. దీంతో తెలంగాణ ప్రొడక్టవిటీ కౌన్సిల్ తాను మోసపోయినట్లు గ్రహించింది. దీని తరువాత ఈ సంస్థ అధికారి శ్రీనివాస రఘు గత జులై 15వ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సిసిఎస్ పోలీసులు అంజాద్ గురించి ఆరాతీయగా అతను ఓ బడా చీటర్ అని తేలింది. దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో అతనిపై కేసులున్నట్లు తేలింది. గుజరాత్‌లో ఓ కేసుకు సంబంధించి అతన్ని అక్కడి పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని తెలుసుకుని ఇక్కడి కేసు విచారణ నిమిత్తం పిటివారంట్‌పై హైదరాబాద్‌కు మంగళవారం తీసుకువచ్చి రిమాండుకు తరలించారు. ఇతని నేరాలపై ఆరా తీస్తున్నారు.

తమిళనాట 'నీట్' తప్పనిసరి

మినహాయింపు అవసరం లేదన్న సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : కేంద్ర ప్రభుత్వం వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం తీసుకువచ్చిన నీట్ పరీక్షా విధానం నుంచి తమిళనాడుకు మినహాయింపు అవసరంలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం సుప్రీం ధర్మాసనం తన తీర్పు వ్యవహరిస్తూ, నీట్ పరీక్షా విధానాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు తమిళనాడు సైతం అమలు చేయాల్సిందేనని తేల్చిచెప్పింది. దేశ వ్యాప్తంగా ఒకే పరీక్షను నిర్వహించడం వల్ల కేవలం సిబిఎస్ విభాగంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు మాత్రమే ప్రయోజనాలందుతాయంటూ తమిళనాడు ప్రభుత్వం ఈ విధానాన్ని వ్యతిరేకించింది. తమ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వ సిలబస్‌తో విద్యార్జన చేస్తారని, వీరు సిబిఎస్



సిలబస్ వారితో పోటీ పడలేక వైద్య విద్యను చదివే అవకాశాలు కోల్పోతున్నందున కనీసం ఏడాది పాటు నీట్ నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలంటూ కేంద్రాన్ని కోరుతునే, సుప్రీం కోర్టులో అప్పీలు దాఖలు చేసింది. ఈ అప్పీలు విచారణకు స్వీకరించిన సుప్రీం కోర్టు నీట్ నిబంధనలు, తమిళనాడుకు మినహాయింపు ఇచ్చే అవకాశాలపై నివేదిక అందివ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది అయితే నీట్ పరీక్ష విధానం నుంచి తమిళనాడు రాష్ట్రానికి మినహాయింపు ఇవ్వలేమని, అన్ని రాష్ట్రాలతో సమానంగానే అక్కడి విద్యార్థులకు అవకాశాలుంటాయని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పడంతో నీట్ పరీక్ష విధానాన్ని తమిళనాడులోను ఖచ్చితంగా అమలు చేసి తీరాల్సిందేనని సుప్రీం ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

హైకోర్టును ఆశ్రయించిన రజనీ కుమార్తె ఐశ్వర్య



చెన్నై, ఆగస్టు 22, ప్రభాతవార్త : సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్య ధనుష్ మద్రాసు హైకోర్టులో దావా వేశారు. రజనీ సతీమణి లతా రజనీకాంత్ నేతృత్వంలో ఆశ్రమ్ మెట్రిక్యు లేషన్ పాఠశాల చెన్నైలో నడుస్తోన్న సంగతి తెలిసిందే. అయితే చెన్నై, గిండీలోని పాఠశాలను కొన్ని రోజుల క్రితం మూసివేశారు. ఆ పాఠశాలలోని దాదాపు 300మంది విద్యార్థుల్ని వెలచ్చేరి బ్రాంచ్‌కు తరలించారు.

భవనానికి అద్దె చెల్లించకపోవడంతోనే పాఠశాలనుమూసివేశారంటూ ఆరోపణలు వచ్చాయి. అయితే అద్దె చెల్లించని కారణంగా పాఠశాల మూసివేయలేదంటూ లతారజనీకాంత్ న్యాయవాది పేర్కొన్నారు. ఆశ్రమ్ పాఠశాలను నడుపుతున్న శ్రీరాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీకార్యదర్శిగా పనిచేస్తున్న ఐశ్వర్య ధనుష్‌భవనం యజమానిపై దావా వేశారు. నష్టపరిహారంగా రూ.5 కోట్లు అద్దె చెల్లించలేదంటూ తప్పుడు ఆరోపణలు చేయడంతో రాఘవేంద్ర ఎడ్యుకేషనల్ సొసైటీ పేరు దెబ్బతిన్నం దున రూ.1 కోటి చెల్లించాలని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె మద్రాసు హైకోర్టులో దావా వేశారు.

మణికంటుడి చేరువలోనే నా మనసు

శబరిమలలో కె జె ఏసుదాసు దంపతులు
అయ్యప్ప నెయ్యాభిషేకం, 'హరిహరాసనం'లో ప్రత్యేక గీతాలాపనలు



శబరిమల, ఆగస్టు 22 : మణికాంతుడికి తన మనసు ఎప్పుడూ దగ్గరగా ఉంటుందన్నారు ప్రముఖ నేపథ్యగాయకుడు కె.జె ఏసుదాసు. అయ్యప్ప భక్తుల ఆచారబద్దమైన 41 రోజుల దీక్ష అనంతరం తన భార్య ప్రభతో కలిసి ఆయన శబరిమల వచ్చేసారు. శబరిమల దారి పొడవునా భక్తులతో కల్సి నడుస్తు తనదైన పాటలతో వారిని హుషారెత్తిస్తూ, కొండవైపు సాగారాయన. ఇరుముడులను సమర్పించిన అనంతరం నెయ్యాభిషేక వేడుకని తిలకించిన జేసుదాసుకు ఆలయ కమిటీ ప్రసాదాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతాలకు చోటివ్వకుండా శబరిమలలో ప్రతి భక్తుడు సమాన ఆదరణ పొందుతున్నట్లు చెప్పారు. మణికంటుడిని దర్శించుకోవటంతోనే తన ఆత్మకరిగి ఆ దేవునిలో లీనమైపోయినంత భావన నాకు కలుగుతుంది. అంతకు మించి ఆ దేవుడితో తనకున్న అనుబంధాన్ని వ్యక్తీకరించలేనని వ్యాఖ్యానించారు. ఇలాంటి అద్భుత తత్వాన్ని వేరెవ్వరూ ఎక్కడా కనుగొనలేరని స్పష్టం చేసారాయన. అనంతరం జేసుదాసు, శ్రీమతి ప్రభలు హరిహరాసం పాడారు. ఇది పూర్తికాగానే ఆలయ మేలంది (ప్రధాన పూజారి) గర్భగుడిని మూసివేసారు.

ఇక ఆన్‌లైన్‌లోనే పాస్‌పోర్టు వెరిఫికేషన్

చెన్నై, ఆగస్టు 22, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్టు వెరిఫికేషన్ ఆలస్యాన్ని తగ్గించేందుకు కొత్త విధానాన్ని కొత్త విధానాన్ని తీసుకు వస్తోంది. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్ (సీసీటీఎన్ఎస్) సహాయంతో వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతం చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. పాస్‌పోర్టు సర్వీసుతో సీసీటీఎన్ఎస్‌ను అనుసంధానం చేసి ఆన్‌లైన్‌లో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ విషయాన్ని కేంద్ర హోం శాఖ కార్యదర్శి రాజీవ్ మెహ్రిషి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నూతన విధానంలో పోలీసు అధికారులకు ట్యాబ్‌లను అందిస్తారు. వీటిని తీసుకుని పాస్‌పోర్టు దరఖాస్తుదారుల



ఇళ్లకు వెళ్లి వారి వివరాలను అక్కడే నమోదు చేసి అప్‌లోడ్ చేస్తారు. తద్వారా డాక్యుమెంట్లు, ఇతర కాలయాపన లేకుండా పరిశీలన ప్రక్రియ వేగవంతం అవుతుందని మెహ్రిషి తెలిపారు. ప్రభుత్వం తదనుగుణంగా క్రిమినల్ కేసులకు సంబంధించిన వివరాలు, నేరస్తుల వేలిముద్రలు, జైళ్లశాఖ, జువైనల్ హోం వివరాలను సీసీటీఎన్ఎస్‌తో అనుసంధానం చేయనుందని ఆయన తెలిపారు. సీసీటీఎన్ఎస్ అనేది నేరవిభాగ వివరాలు నమోదుచేసుకునే సంస్థ. దీనిని 2009లో ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న 15,398 పోలీస్ స్టేషన్లలో 14,284 పోలీస్ స్టేషన్లు సీసీటీఎన్ఎస్‌తో అనుసంధా నించి ఉన్నాయి. ఇప్పటివరకు 2.5 కోట్ల ఎఫ్.ఐ.ఆర్. వివరాలు ఇక్కడ నిక్షిప్తం చేశారు.

ఆర్జేడి నేత షాబుద్దీన్‌పై సిబిఐ మరో చార్జిషీట్

జర్నలిస్టు రాజీదేవ్ రంజన్ హత్యకేసులో కీలక ఆధారాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 22 : ప్రముఖ పాత్రికేయుడు రాజీదేవ్ రంజన్ హత్యకేసులో ఆర్జేడి నాయకుడు షాబాబుద్దీన్‌పై సిబిఐ చార్జిషీటు దాఖలు చేసింది. ఇప్పటికే గత ఏడాది డిశంబర్‌లో ముజఫర్పూర స్పెషల్ కోర్డులో ఓ చార్జిషీట్ దాఖలు చేసిన సిబిఐ తాజా ఆధారాలతో మరో కేసుకు సంబం ధించి అనుబంధ చార్జిషీట్‌ని దాఖలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఆరుగురిని పోలీసులు అరెస్టు చేసారు. 45కు పైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్న షహాబుద్దీన్ హిందూ ఆంగ్ల దినపత్రిక పాత్రికే యుడైన రంజన్‌పై నాలుగు పర్యాయాలు హత్యా యత్నాలు చేయించి,



చివరికి చంపేసినట్లు ఆరో పణలున్నాయి. ఈ హత్య జరిగినప్పుడు అక్కడే ఉన్న షాబాబుద్దీన్ భార్య హత్యకు సంబంధించిన ఆధారాలను మాయం చేసినట్లు తెలియటంతో ఆమెనూ ఓ ముద్దాయిగా చేయాలని నిర్ణయిం చారని సమాచారం. నేరపూరిత కుట్ర, హత్యలు ఆయుధాల చట్టం, ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్ల క్రింద కేసులు నమోదుకాగా ఫిబ్రవరిలో షాబా బుద్దీన్‌ని అరెస్టుచేసి జైలుకు తరలించిన విషయం తెలిసిందే. ఈ కేసులోనే సిబిఐ తనకు అందిన మరిన్ని ఆధారాలను సమర్పిస్తూ చార్జిషీట్ తెరచింది. కాగా తాజాగా స్థానిక చంద్రశేఖర్ ప్రసాద్ అనే న్యాయవాది తన కుమారులు ముగ్గురు వేర్వేరు ఘటనల్లో హత్యకావించబడ్డారని, వీటి వెనుక షాబుబుద్దీన్ హస్తం ఉన్నట్లు ఆరోపిస్తూ, కేసు దాఖలు చేసారు.

మానవ బాంబులుగా చిన్నారులు

గత ఏడాదికన్నా నాలుగురెట్లు పెరిగిన పిల్లలు
మరణానికి సిద్ధమైన ప్రతి ముగ్గురిలో ఇద్దరు బాలికలు



జెనీవా , ఆగస్టు 22 : గత కొంత కాలంగా నైజీరియాతో సహా పలు దేశాలలో ఉగ్రవాద సంస్థలు తమ లక్ష్యాలను సాధించేందుకు చిన్నారులను మానవ బాంబులుగా వాడుకుంటున్నట్లు యునిసెఫ్‌ఆందోళన వ్యక్తం చేసింది. మంగళవారం సంస్థ అధికార ప్రతినిధి మారిక్సీ మెర్కాడో ఓ ప్రకటన మీడియాకు వెలువరిస్తూ, గత కొన్నేళ్లకు మించి నైజీరియాలోని ఉగ్రవాద సంస్థ బొకోహారామ్ చిన్న పిల్లలను పైశాచికంగా మానవ బాంబులుగా తయారు చేసి వినియోగించిందని చెప్పారు. ఈ ఉగ్రవాద సంస్థ బీదరికాన్ని ఆలంబన చేసుకుని, తల్లిదండ్రులకు ఎరచూపి చిన్నారులను తరలిస్తోందని, అలాగే మరికొన్ని ప్రాంతాలలో చిన్నారులను అపహరించి మానవబాంబులుగా మార్చేందుకు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఈ ఉగ్రసంస్థ వద్ద శిక్షణ పొందుతున్న చిన్నారులలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు బాలికలు ఉన్నట్లు చెప్పారు. 2016లో నైజీరియాలో 19 మంది చిన్నారులను మానవ బాంబులుగా తయారు కాగా ఇది ఈ ఏడాది 84 మందిని మానవబాంబులుగా మార్చి వినియోగించరని ఆరోపించారు మెర్కాడో.


జాన్సన్ అండ్ జాన్సన్‌కు భారీ జరిమానా!



న్యూఢిల్లీ, ఆగస్టు 22: అమెరికాకు చెందిన బహుళజాతి కంపెనీ జాన్సన్ అండ్ జాన్సన్‌కు భారీ జరిమానా విధిస్తూ లాస్‌ఏంజె ల్స్‌కోర్టు సంచలన తీర్పునిచ్చింది. ఈ సంస్థకు చెందిన బేబీ టాల్కమ్ పౌడర్ వాడటం వల్లనే ఈవా ఎచివెరియా అనేమహిళకు అండాశయ కేన్సర్ సోకిందని కోర్టు నిర్ధారణకు వచ్చింది. ఈ నేపథ్యంలో బాధితురాలు ఎచివెరియాకు 417 మిలియన్‌డాలర్లు చెల్లించాలని, అదే మన కరెన్సీలో రూ.2700 కోట్లు పరిహారంగాఇవ్వాలని జ్యూరీ ఆదేశించింది. టాల్కమ్ పౌడర్‌వాడటం వల్లతలెత్తే కేన్సర్ ఇబ్బందుల నుంచి సదరుసంస్థ తమ ఉత్పత్తులపై హెచ్చరికలు జారీచేయలేదని బాధితురాలు ఆరోపించింది.చాలా ఏళ్ల పాటు ఈ పౌడర్‌ను తాను వినియోగించానని, 2007లో తనకు అండాశయ కేన్సర్ వచ్చినట్లు వైద్యులు గుర్తించారని ఎచివెరియా తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ పౌడర్ వాడటంవల్లే తన క్లయింట్ ఈ వ్యాధి బారిన పడిందని, ఇటువంటి నష్టం మరికొరికి జరగకూడదనే ఉద్దేశ్యంతోనే కోర్టుకెళ్లామని ఎచివెరియా తరపు న్యాయవాది మార్క్ రాబిన్‌సన్ చెప్పారు. నష్టంకింద 68 మిలియన్ డాలర్లు, శిక్ష పరిహారంకింద 340 మిలియన్ డాలర్లు చెల్లించాలని కంపెనీని కోర్టు ఆదేశించిందన్నారు. ఇదే విషయమైకంపెనీ ప్రతినిధి కరోల్ గూడ్రిచ్ స్పందిస్తూ జ్యూరీ నిర్ణయంపై అప్పీల్‌చేస్తామని వెల్లడించారు. ఈ ఆరోపణలకు శాస్త్రీయ ఆధారాలు లేవని అన్నారు.

ఆర్‌జియోకు దీటుగా ఎయిర్‌టెల్ 4జిఫోన్

న్యూఢిల్లీ, ఆగస్టు 22: జియోఫోన్ రూ.1500 రీఫండ్ ధరావత్తుకే అందిస్తామని ప్రకటించి సంచలనం సృష్టించిన ముకేష్ అంబాని ఆర్‌జియో పోటీని తట్టుకునేందుకువీలుగా ఎయిర్‌టెల్ రూ.2500కే 4జి స్మార్ట్‌ఫోన్ తీసుకువస్తోంది తాజాగా దీపావళికి ముందుగానే ఈ ఫోన్‌ను మార్కెట్‌లోనికి తీసుకురావాలని ఇందుకు



సంబంధించి అన్ని మొబైల్ తయారీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తేలింది మంచి తెరతోపాటు కెమేరా, ఫీచర్ ఫోన్ కంటే ఎక్కువ బ్యాటరీ సామర్థ్యంతో ఈఫోన్‌ను తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. సెప్టెంబరు చివరిలో లేదా అక్టోబరుమొదటి వారంలో ఫోన్‌ను మార్కెట్‌లోనికి విడుదలచేసే అవకాశాలున్నట్లు తెలిపారు. లావా, కార్బన్ మొబైల్ సంస్థలతో ఎయిర్‌టెల్ చర్చలు జరుపుతున్నట్లు మార్కెట్ వర్గాల సమాచారం. అయితే దీనిపై అటు లావాకానీ, ఇటుకార్బన్ కానీ స్పందించలేదు. మరోవైపు ఇలాంటి పుకార్లపై స్పందించబోమని ఎయిర్‌టెల్ బుకాయిస్తోంది. ఇటీవలే రిలయన్స్ జియో 4జి ఫీచర్ ఫోన్‌ను విడు దలచేస్తున్న సంగతి తెలిసిందే. 24వతేదీనుంచి బుకింగ్స్ ప్రారంభించింది. సెక్యూరిటీ బాండ్‌కింద రూ.1500 చెల్లించాలని,మూడేళ్ల తర్వాత తిరిగి వాపసు ఇస్తామని, ఫోన్ దుర్వినియోగం కాకుండా ఉండేదుకే ఈచర్యలు తీసుకున్నట్లు స్వయంగా ముకేష్ అంబానీ వెల్లడించారు.

6,347 మంది క్షేమంగా మక్కా చేరిన యాత్రికులు

హైదరాబాద్,ఆగస్టు 22 ప్రభాతవార్త: హజ్ కాంప్ 2017కు చెందిన యాత్రికుల బృందం క్షేమంగా మక్కా చేరుకుంది.ఈనెల 21 రాత్రి ఈ బృందం విమానంలో అక్కడికి చేరుకున్నారు.సాధారణ తెలుపు దుస్తులు ధరించిన వీరు అందరూ సమానమనే భావనను కనబరిచే విధంగా యాత్రలో పాల్గొన్నట్లు తెలంగాణ స్టేట్ హజ్ కమిటీ స్పెషల్ ఆఫీసర్ ఎస్ఎ సుకూర్ పేర్కొన్నారు.ఈ సంవత్సరం హజ్ యాత్రకు వెళ్లిన 6,347 మందిలో 3445 గురు తెలంగాణ నుంచి,2096 మంది ఆంధ్రప్రదేశ్ నుంచి, 806 మంది కర్ణాటక నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.కాగా జిల్లాల వారిగా తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ నుంచి 92, హైదరబాద్ నుంచి 2165,కరీంనగర్ 137,ఖమ్మం 40, మహబూబ్‌నగర్ 198,మెదక్ 142,నల్లగొండ 123,నిజామాబాద్ 246,రంగారెడ్డి 207,వరంగల్ 96 మంది హజ్‌యాత్రకు వెళ్లారు.28 డిపార్ట్‌మెంట్లకు చెందిన సిబ్బంది యాత్రీకులకు సహకరించారు. అహ్మద్ పాషా ఖాద్రి జెండా ఊపి యాత్రికులకు వీడ్కోలు పలికారు.

పాలమూరు అంచనాలు పైపైకి

తాజా ధరలతో అంచనా ప్రతిపాదనలు రూ.35,200కోట్ల నుంచి రూ.49,595కోట్లకు చేరిక

హైదరాబాద్ ఆగస్టు 22, ప్రభాతవార్త: పాలమూరు – రంగారెడ్డి పథకం అంచనాలు అనూహ్యంగా పెరిగాయి. రోజులు గడుస్తున్నా కొద్ది పైపైకి చేరుతున్నాయి. తాజాగా పెరిగిన ధరలు, పనుల్లో రీడిజైన్‌ల వంటి కారణంగా మళ్లీ ఈ పథకం పనులకు రెక్కలు వచ్చాయి. కేవలం భూసేకరణ, పునరావాసం మినహా మిగిలిన అన్ని పనుల అంచనాలు పెరిగాయి. దీంతో రూ.35,200 కోట్లతో తొలుత రూపుదిద్దుకుని ఆమోదం పొందిన పాలమూరు అంచనాలు ప్రస్తుతం రూ.49,595 కోట్లకు పెరిగింది. పెరిగిన ధరల కనుగుణంగా తాజా అంచనాలు సిద్ధం చేసి ఇరిగేషన్‌శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఇందులో విశేషమేమిటంటే భూసేకరణ, పునరావాసానికి పెరగక పోగా రూ.405కోట్లు తగ్గడం గమనార్హం. వస్తువుల ధరలు పెరగడంతో పాటు కాలువలు, సొరంగమార్గాల సామర్థ్యాల పెంపులు జరిగాయి. దీంతో ఈ సామర్థ్యం మేరకు మోటార్లు, పంపులు నిర్మించాల్సి రావడంతో నిర్మాణ వ్యయం పెరిగింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో 12.3లక్షల ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించే లక్ష్యంతో ఈ పథకం నిర్మిస్తున్నారు. తొలుత దీని కోసం రూ.35,200కోట్లతో అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. దీనికి ప్రభుత్వం ఆమోదం తెలుపడంతో పాటు రూ.18 ప్యాకేజీ పనులకు రూ.29,339కోట్లతో పనులకు ఒప్పందాలు కూడా జరిగాయి. కొన్ని పనులు టెండర్లు పిలవకుండానే మిగిలిపోయాయి. దీంతో ఈ పనులకు 2016–17 ధరలతో తిరిగి అంచనాలు తయారుచేశారు. పెరిగిన అంచనాల తీరును ఓసారి పరిశీలిస్తే... లిఫ్టుల వద్దకు400కెవి విద్యుత్ సరఫరా లైన్లు, 400కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణం తొలి అంచనాలో లేదు. దీనిని సవరించిన పనుల్లో జోడించారు. దీంతో దీనికి అయ్యే వ్యయం రూ.3300.52కోట్లు సవరించిన అంచనాల్లో అదనంగా వచ్చి చేరింది. అలాగే పెరిగిన ధరలకు సంబంధించిన వ్యయం మొదటి అంచనాల్లో లేదు. ఇలా ధరలు పెరగడం వల్ల పెరిగిన వ్యయం రూ.1292.34కోట్లను సవరించిన అంచనాల్లో పొందుపరిచారు. మొదట ప్రతిపాదించిన డిపిఆర్ ప్రకారం కాలువ పొడువు 39.15కిలోమీటర్లు. దీనిని మార్చి 50.165 కిలోమీటర్లకు పెంచారు. అలాగే సొరంగమార్గం తొలి ప్రతిపాదనల్లో 54.475 కిలోమీటర్లు కాగా దీనిని 62.216కిలోమీటర్లకు పెంచారు. దీని వల్ల కాలువల, సొరంగ మార్గాల వ్యయం పెరిగింది. మొదటి దాని ప్రకారం వీటి వ్యయం రూ.3894.41కోట్లు కాగా సవరించిన వాటి ప్రకారం వీటి వ్యయం రూ.5522.56కోట్లకు పెరిగింది. తొలుత ఈ ప్రాజెక్టుకు మొదట 3445మెగావాట్ల సామర్థ్యం గల 26పంపులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం మారిన లెక్కల ప్రకారం 4720మెగావాట్ల సామర్థ్యంతో పంపులు ఏర్పాటు చేయాల్సి ఉంది. అంటే 1275మెగావాట్ల సామర్థ్యం అదనంగా పెరిగింది. దీంతో వీటి కోసం అయ్యే వ్యయం రూ.3638.86కోట్లు అదనంగా పెరిగింది. భూసేకరణ కోసం మొదట రూ.2565కోట్లు అవుతుందని అంచనా వేశారు. తాజాగా భూసేకరణ కోసం రూ.2446కోట్లు అవుతుందని అంచనా వేశారు. అంటే భూసేకరణకు వ్యయం తగ్గి దాదాపు రూ.117కోట్లు ఆదా అవుతోంది. ఇక పునరావాసానికి తొలుత రూ. 598కోట్లు అవుతుందని అంచనాలు వేయగా ఇది ప్రస్తుతం రూ.300కోట్లు అవుతుందని తేల్చారు. అంటే పునరావాసానికి అయ్యే ఖర్చు మొదటి దానికి ఇప్పటి దానికి దాదాపు సగం(రూ.298కోట్లు) తగ్గింది. మొత్తం మీద పరిశీలిస్తే నిర్వాసితులకు వెచ్చించాల్సింది గణనీయంగా తగ్గగా గుత్తే దారులకు ఇవ్వాల్సింది మాత్రం అమాంతంగా పెరిగింది.



మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన హరితహారం కార్యక్రమంలో పాల్గొన్న సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ తదితరులు

సిఐడి ఆధ్వర్యంలో హరితహారం

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో మంగళవారం సిఐడి ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిఐడి చీఫ్ గోవింద్‌సింగ్ స్వయంగా మొక్కలు నాటారు. ఆయనతో పాటు సిఐడి ఐజిలు శిఖా గోయల్, భీమానాయక్ ఇతర ఉన్నతాధికారులు కూడా మొక్కలు నాటారు. అనంతరం ఆ ప్రాంతంలో సిఐడి విభాగానికి చెందిన ఇతర సిబ్బంది కూడా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గోవింద్ సింగ్ మాట్లాడుతూ సర్కారు ప్రతిష్టాత్మంగా చేబట్టిన హరిత హారం కార్యక్రమాన్ని అన్ని వర్గాల వారు విజయవంతం చేయాలని కోరారు. పోలీసు శాఖ తన వంతుగా హరిత హారం కార్యక్రమాన్ని ఇప్పటికే విజయవంతం చేసిందని ఆయన అన్నారు. చెట్లను పెంచడంవల్ల ప్రకృతికి ఎంతో మేలు జరుగుతుందని, భవిష్య త్ తరాలకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. శాంతినగర్‌లో నాటిన అన్ని మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యతను తాము తీసుకుంటా మని గోవింద్‌సింగ్ చెప్పారు.



మంగళవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్

త్రిపుల్ తలాక్‌కు ఒవైసీ మద్దతు తెలుపడం విడ్డూరం

సుప్రీంకోర్టు తీర్పును బిజెపి స్వాగతిస్తోంది: బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా. కె. లక్ష్మణ్

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ఇస్లాం దేశాల్లో కూడా అమలులో లేని త్రిపుల్ తలాక్‌కు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మద్ద్ తు పలకడం చాలా విడ్డూరంగా ఉందని, దీనికి కూడా మతం రంగు పులమడం మంచిదికాదని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్ విమర్శించారు. దీంతోపాటుగా..టాస్క్‌ఫోర్సు కారాల్యలయంపై మానవ బాంబు దాడి విషయంలో కూడా ఒవైసీ మాటలు బాధ్యతారాహిత్యమని ఆయన మండిపడ్డారు. ఎంపీగా ఉన్న వ్యక్తి రాజ్యాంగబద్ధంగా ఉండాలని హితవు పలికారు. మంగవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడతూ త్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పౌరహక్కులను కాపాడేలా ఉందని..అందరూ అంగీకరించాలన్నారు. ఈ తీర్పు ముస్లిం మహిళల ఆత్మగౌరవం, స్వావలంబనకు సంబంధించిందిన ఆయన పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అందరూ స్వాగతిస్తున్నారని, ఇప్పటికైనా పేద ముస్లిం మహిళలకు అన్ని పార్టీలు అండగా ఉంటాలనీ..ఈతీర్పును ప్రచారం చేయాలని లక్ష్మణ్ పిలువునిచ్చారు.

త్రిపుల్ తలాక్‌పై సుప్రీంకోర్టు తీర్పును రాష్ట్ర బిజెపి స్వాగతిస్తోందని..ఇది ఎవరి విజయమో..అపజయమో కాదని.. లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. ఇది ముస్లిం మహిళల ఆత్మగౌరవానికి, స్వావలంభనకు దోహదం చేస్తుందన్నారు. త్రిపుల్ తలాక్ బాధిత మహిళలకు పెద్ద ఊరట అని ఆయన పేర్కొన్నారు. అనేక సంవ్సరాలుగా నుండి దీనిపై ముస్లిం మహిళలు పోరాటాలు చేస్తున్నారనీ..మోడీ ప్రభుత్వం బాధిత మహిళల పక్షాన నిలబడినందుకు వారికి ధన్యవాదాలన్నారు. ఇప్పటికైనా సంస్థలు, పార్టీలు ముస్లిం మహిళలకు అండగా నిలబడాలని, తీర్పును ప్రచారం చేయాలని కోరారు. పౌరుల హక్కును కాపాడే తీర్పు ఇదని..అందరూ శిరసావహించాలని లక్ష్మన్ విజ్ఞప్తి చేశారు.

ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలు నాటాలి

త్వరలో ఛీప్ సెక్రటరీతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు:

అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి రజత్ కుమార్

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రతి గ్రామంలో 40 వేల మొక్కలు నాటాలని అటవీ శాఖ ముఖ్య కార్యాదర్శి రజత్‌కుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో మంగళవారం వివిధ జిల్లాల కలెక్టర్లు,అధికారులతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మూడవ విడత హరితహారం పురుగతిపై మాట్లాడుతూ హరిత హారం కార్యాక్రమాన్ని రోటీన్ పథకంగా చూడవద్దని భవిష్యత్ ప్రజా జీవితంతో ముడిపడి ఉన్న ప్రభుత్వ పథకంగా దీనిని అమలు చేయాలన్నారు.హరిత హారంలో పనితీరు ఆధారంగానే అధికారుల పనితీరు అంచనా ఉంటుందన్నారు.జిల్లాల వారిగా కలెక్టర్లు,అధికారుల పనితీరుకు ప్రభుత్వం ర్యాంకింగ్ ఇస్తుందన్నారు.ఇక పట్టణ ప్రాంతాల్లో అందమైన అర్బన్ పార్కులకు ప్రాదాన్యతనివ్వాలన్నారు.వర్షాలను సద్వినియోగం చేసుకుని హరిత హారం విజయవంతం చేయాలని ఆయన విజప్తి చేశారు.వర్షాటకు అంతరాయం వల్ల హరితహారం కార్యాక్రమానికి కొంత విరామం వచ్చినా ప్రస్తుతం కురుస్తున్న వానలను ఉపయోగించుకుని హరిత హారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.జిల్లాల వారిగా వర్షపాతం నాటిని మొక్కలు జియో ట్యాగింగ్ గ్రీన్ బ్రిగేడ్ల ఏర్పాటు పండ్ల మొక్కల పంపిణీ ఉపాధి హామీ కూలీల లభ్యత వివరాలపై సమావేశంలో చర్చించారు. కేంద్రం నుంచి నిధులు విడుదలైనందున ఉపాధి హామీ కూలీల బకాయిల చెల్లింపు వీలున్నంత త్వరలోన జరుగుతుందని ఆయన వెల్లడించారు.వ్యవసాయ సీజన్‌లో కూడా ఉపాధి హామీ కూలీలను వీలైనంతగా హరితహారం కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.మొక్కలు నాటడంలో టార్గెట్ పరంగా వెనుకబడిన జిల్లాలు ఇప్పటికైనా వేగం పెంచాలని అదే సమయంలో రక్షణ చర్యలతో సహా జియో ట్యాగింగ్‌ను పూర్తి చేయాలని పేర్కొన్నారు.శాఖల వారిగా నాటిన మొక్కల విషయంలో రాష్ట్ర స్థాయిలో,జిల్లా స్థాయిలో సమన్వయ లోపం కనిపిసు_ందని,కొన్ని శాఖలు అనుకున్న స్థాయిలో హరితహారాన్ని పూరి_ చేయడం లేదని ఆయన నిరుత్సాహం వ్యక్తం చేశారు.ఇందుకోసం త్వరలోనే చీఫ సెక్రటరీ సమక్షంలో అన్ని శాఖల ప్రత్యేక కార్యదర్శులు,ముఖ్య కార్యదర్శలతో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు రజత్ కుమార్ వెల్లడించారు.గ్రామ సభలు నిర్వహించడం,సంబందిత అధికారులు పాల్గొని హరితహారం ప్రాదాన్యతను ప్రజలకు తెలియజేయాలన్నారు.గత రెండు సంవత్సరాల ఫలితాలను వారికి చూపించడం ద్వారా ప్రజా భాగస్వామ్యాన్ని మరింత పెంచే చర్యలు తీసుకోవాలన్నారు.జిహెచ్ఎంసి,హెచ్ఎండిఎతో సహా పట్టణ ప్రాంతాల్లో హరితహారం పట్ల ముఖ్యమంత్రి,అటవీ శాఖ మంత్రి జోగు రామన్నలు అసంతృప్తిగా ఉన్నారన్నారు. హరితహారం కార్యక్రమంలో ముందంజలో ఉన్న జగిత్యాల కలెక్టర్ శరత్‌ను, పట్టణ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తున్న వరంగల్ కలెక్టర్ ఆమ్రపాలిని ఉన్నతాదికారులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అటవీ సంరక్షణ అధికారి పీకే ఝూ, అదనపు అటవీ సంరక్షణ అధికారి ఆర్ఎం డోబ్రియల్‌లతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నంద్యాలలో నేడే పోలింగ్ 'సమరం'

టిడిపి, వైఎస్సార్సీ, కాంగ్రెస్ అభ్యర్థుల భవిత్యాన్ని తేల్చనున్న ఓటర్లు

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

కర్నూలు, ఆగస్టు 22, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని ప్రజల చూపంతా కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గపు ఉప ఎన్నికపై ఉంది. గత ఆరు మాసాల క్రితం అప్పటి ఎంఎలఎ సీనియర్ నేత భూమా నాగిరెడ్డి అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నియోజకవర్గ ఎన్నిక బుధ వారం అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనుంది. బరిలో టిడిపి, వైకాపలకు చెందిన భూమా, శిల్పా కుటుంబాలు ఉండటంతో పోటీ ఆసక్తిగా నెలకొంది. వారి విజయం కోసం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, వైకాప నేత వైఎస్ జగన్‌తో పాటు ఆయా పార్టీల నేతలు 20రోజులుగ విస్తృత ప్రచారం చేశారు. పోలింగ్ గురువారం ఉదయం 7గంటలకు ప్రారంభంమై సాయంకాలం 6గంటలకు ముగి యనుంది. ఇందుకు సంబందించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి సత్యనారాయణ నంద్యాల ఎన్నికల రిటర్నింగ్ అధికారి జెసి ప్రసన్న వెంకటేష్ ఆధ్వర్యంలో యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నంద్యాల పట్టణం, గోస్పాడు, నంద్యాల రూరల్ మండలాలతో కూడిన నియోజకవర్గంలో మొత్తం ఓటరు సంఖ్య 1.80లక్షలు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి 255 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర పోలీసు బలగాలు కూడా ఎన్నికల విధుల్లో పాలుపంచుకుంటున్నాయి. సుమారు 3వేల మంది రాష్ట్ర, కేంద్ర పోలీసు అధికారులు, సిబ్బంది ఎన్నికల విదుల్లో పాల్గొంటున్నారు. కర్నూలు పోలీసు రెంజ్ డిఐజి శ్రీనివాస్, రాయలసీమ ఐజి ఇక్బాల్, ఎస్పి గోపినాథ్ జెట్టి పర్యవేక్షణల్లో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రతి పోలింగ్ కేంద్రానికి ఎస్ఐతో పాటు పలువురు కానిసేబుల్స్‌ను నియమించారు. ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా భూమా బ్రహ్మానందరెడ్డి,వైకాప అభ్యర్థిగా మాజీ మంత్రి సీనియర్ నేత శిల్పా మోహన్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా అబ్దుల్ ఖాదర్, రాయ లసీమ పరిరక్షణ సమితి అభ్యర్థి బనవాసి పుల్లయ్యతో మరో 15మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. రంగంలో పలువురు అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధానమైన పోటీ టిడిపి, వైకాప అభ్యర్థులు భూమా బ్రహ్మానంద రెడ్డి, శిల్పామోహన్ రెడ్డి మధ్యనే జరగుతుంది. బరిలో నిలిచిన టిడిపి, వైకాప అభ్యర్థుల అనుచరులు ఓటర్లకు డబ్బు మద్యంతో పాటు, మహిళ ఓటర్లకు ముక్కు పుడకలు,చీరలు పంపిణీ చేశారు. ఈ ఎన్నిక ప్రతి ఒక్కరిలో ఆసక్తిని రేపుతోంది. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుని బరిలో నిలిచిన టిడిపి, వైకాప, కాంగ్రెస్ అభ్యర్థుల తలరాతను మార్చనున్నారు. అయితే ఈ ఎన్నికల్లో ఓటర్లు ఎవరికి పట్టం కడతారన్న విషయంపై బరిలో నిలిచిన టిడిపి, వైకాప, కాంగ్రెస్ అభ్యర్థితో పాటు వారి అనుచరుల్లో ఉత్కంఠ నెలకొంది.

గడువు దాటినా నంద్యాలలోనే మంత్రులు ఉన్నారు

ఎన్నికల ప్రధానాధికారి బన్వర్‌లాల్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్సీ నేతలు

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: ఎన్నికల గడువు ముగిసినా మంత్రులు, టిడిపి నాయకులు నంద్యాలలోనే ఉన్నారని, వైఎస్సార్సీ నాయకులు మంగళవారం ఎన్నికల సంఘానికి పిర్యాదు చేశారు. ఎంఎల్ఏలు గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కె.శివకుమార్, చల్లా మధుసూధన్‌రెడ్డి, ఎన్నికల ప్రధానాధికారి భన్వర్‌లాల్‌ను కలిసి ఈ మేరకు విజ ్రపన పత్రం అందించారు. అదేవిధంగా ఎన్నికల నిబంధనలను సైతం ఉల్లంఘించారంటూ ఓ మీడియా చానల్‌పై ఫిర్యాదు చేశారు. అదేవిధంగా అధికార పార్టీ నిర్వహించే మీడియా సమావేశాలపైన కూడా దృష్టిసారించాలని కోరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రచారం గడువు ముగిసేనా మంత్రులు, స్థానికేతర టిడిపి నాయకుల ఇంకా నంద్యాలలో తిష్టవేశారని ఆరోపించారు. స్థానికేతర నేతలను తక్షణమే అక్కడి నుంచి పంపించాలని ఎన్నికల అధికారిని కోరినట్లు తెలిపారు. ముక్కుపుడకలు, చీరలు, మద్యం కూడా విచ్చలవిడిగా పంచుతున్నారని వెల్లడించారు. ఈసి ఆదేశాలను పట్టించుకోకుండా సర్వే వివరాలను ప్రచారం చేసిన ఛానల్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. నంద్యాలలో టిడిపి నేతలకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే కేబినెట్ అంతా అక్కడా మకాం వేసిందని ఆరోపిచంఆరు. అన్ని వర్గాల ప్రజలు తమను ఆదరిస్తుండడంతో తప్పుడు ప్రచారం చేస్తున్నాని పేర్కొన్నారు. ఓటర్లకు డబ్బులు పంచుతూ దొరికిపోయినా టిడిపి ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణపై వెంటనే చర్యలు తీసుకోవాలని భన్వర్‌లాల్‌కు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎవరికి ఓటు వేశారో తమకు తెలుస్తుందని, ఓటర్లను టిడిపి నాయకులు బెదిరిస్తున్నారని తెలిపారు. ఎన్నికల సంఘం జోక్యం చేసుకుని నంద్యాలలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని శ్రీకాంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సిఎం చంద్రబాబు మీడియా సమావేశాలు కర్నూలు జిల్లాలో ప్రసారం కానివ్వబోమని భన్వర్‌లాల్ తమకు హామి ఇచ్చారని తెలిపారు.

డాక్ సమ్మెతో నిలిచిన తపాల సేవలు

నల్లగొండ,ఆగస్టు 22 ప్రభాతవార్త ప్రతినిధి గ్రామీణ డాక్ సేవకుల సమ్మె 7వ రోజుకు చేరింది. దీంతో గ్రామాల్లో ఆసరా పింఛన్ల పంపిణీకి ఆటంకం ఏర్పడుతోంది. బుధవారం గ్రామీణ పోస్టల్ ఉదో ్యగులకు రెగ్యూలర్ ఉదో ్యగులు కూడా మద్దతు ఇచ్చి ఒక రోజు సమ్మెలో పాల్గొననున్నారు. అతి తక్కువ వేతనంతో ఎక్కువ పనిగంటలు చేస్తున్న ఉద్యోగులు డిమాండ్ల సాధన కోసం ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూనే ఉన్నారు. వారి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. దీంతో ఆలిండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్‌లోని 2.70 లక్షల మంది సభ్యులు సమ్మెలో పాల్గొనడంతో దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలు నిల్చిపోయాయి. తెలంగాణలో 4,975 బ్రాంచ్ పోస్టాఫీసులలో 9,772 మంది ఉద్యోగులు సమ్మెలో ఉన్నారు. బిపిఎంలను 54 రకాల విధులను నిర్వహిస్తున్నారు. వేతనం మాత్రం రూ.5300ల నుంచి రూ.8 వేలు దాటడం లేదు. విధి నిర్వహనలో చనిపోతే వారి వారసులకు ఉద్యోగాలు, వీఆర్ఎస్ వంటి సౌకర్యాలు లేవు. గత ప్రభుత్వాల హయాంలో ఆరు సార్లు కమిటీలు వేసిన ప్రయోజనం శూన్యం. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఉద్యోగులు సమ్మెకు దిగారు.

బ్యాండ్ కళాకారులపై వేధింపులు ఆపాలి

హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 22ప్రభాతవార్త: బ్యాండ్ వాయిద్య కళాకారులపై పోలీసుల వేదింపులను ఆపాలని ఎస్‌వికె ట్రస్ట్ కార్యదర్శి, ఎస్.వినయ్‌కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బ్యాంక్ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ వినోదం కోసం వాయిద్య కళాకారులను ఉపయోగించుకుంటున్నారే తప్ప వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. శబ్ద కాలుష్యం నుంచి బ్యాంక్ వాయిద్య కళాకారులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాయిద్యకళాకారుల సంఘం జాతీయ నాయకులు ఎల్‌వి.చెన్నారావు మాట్లాడుతూ వాయిద్యకళాకారులను శబ్ద కాలుష్యం పేరుతో రాత్రి 9 గంటలకు పోలీసులు వాయిద్య కళాకారుల పరికరాలను తీసుకోవడంతో పాటు వారిని అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి కళాకారులకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మురళీ, కార్యదర్శి పి.నాగేశ్, నగర కమిటీ అధ్యక్షుడు ఎ.హనుమంతు, కార్యదర్శి పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాము కరిచిందా...ప్రాణాలు వారీ

- పిహెచ్‌సిల్లో యాంటీ స్నేక్ వీనమ్ కొరత
- ప్రతీ ఏటా పెరుగుతున్న మృతుల సంఖ్య
- మందులు సిద్ధంగా ఉంచాం : ఎపిడమిక్స్ జేడీ

హైదరాబాద్, ఆగస్టు 22, ప్రభాతవార్త : రాష్ట్రంలో పాము కాటు మృతుల సంఖ్య అంత కంత కూ పెరుగుతోంది. ఆసుప త్రులలో మందులు అందుబా టులో ఉండకపోవడంతో ప్రాణా లు గాల్లో కలుస్తున్నాయి. పల్లెలతో పాటు రాజధానిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. హైదరాబాద్‌లోని పలు ఆసుపత్రులలో పాము కాటుకు గురై 30 మంది మృత్యువాత పడటమే ఇందుకు నిదర్శనం. వర్షాల కారణంగా బయటికి వచ్చే ప్రమాదకరమైన కట్లపాము, నాగుపాము, తాచుపాము కాటేస్తే విషం నేరుగా కేంద్ర నాడీ మండలం, ఊపిరితిత్తులపై పని చేసే హృదయ స్పందన ఆగి మరణం సంభవిస్తుంది. రక్త పింజర కరిస్తే రక్త నాళాల్లో ప్రసరణ ఆగి వెంటనే మరణిస్తాడు. తాచుపాము, కట్లపాము, రక్త పింజర కాటేస్తే రెండు గాట్లు పడతాయి. అంతకంటే ఎక్కువ గాట్లు పడితే అది సాధారణ పాముగా గుర్తించవచ్చు. విష సర్పం కాటేస్తే సూదితో గుచ్చితే చుక ్కగా రక్తం వచ్చినట్లుగా, రెండు చోట్ల మాత్రమే కోరల కాట్లుతో పాటు రక్తపు చుక్కలు కనిపిస్తాయి. పాము కరచినట్లు గుర్తించిన వెంటనే అప్రమత్తమవ్వాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. విషం రక్తంలో కలిసి గుండెకు చేరితే ప్రమాదానికి దారితీస్తుంది. గతంలో నాటు వైద్యం పేరుతో చెట్ల పసరు మందులు మూలికలు, రసాలను పాము కరచిన చోట వేస్తే అది వెంటనే నయమయ్యేది. అయితే, పాము కరచిన వ్యక్తికి యాంటీ స్నేక్ వీనమ్ ఇంజక్షన్ ఇవ్వాల్సి ఉండగా, రాష్ట్రంలోని చాలా వరకు ఆసుపత్రులలో ఇది అందుబాటులో లేకపోవడంతో ప్రాణాలు కోల్పోవాల్సి వస్తు న్నది. పాము కాటు సంభవించిన సమయంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకునే పద్ధతులు తెలవడం కూడా అవసరమే. కాటు వేసిన పై భాగంలో కట్టు కట్టి కరచిన భాగంలో కొత్త బ్లేడ్‌తో కత్తిరించి విషపు రక్తాన్ని పిండివేయాలి. అలా చేసిన పక్షంలో శరీరంలోకి చేరిన పాము విషం రక్తంలో కలసి గుండెకు చేరకుండా నిరోధించడం ద్వారా ఆ మనిషి ప్రాణాలు కోల్పోకుండా కాపాడవచ్చని వైద్యులు పేర్కొంటున్నారు. గత మూడేళ్లలో పాము కాటుకు గురై తెలంగాణలోని ఉమ్మడి జిల్లాల్లో జరిగిన మరణాల సంఖ్యను పరిశీలిస్తే 2014లో 8663 మంది, 2015లో 7501 మంది, 2016లో 5014 ఉన్నట్లు అధికారుల లెక్కలు చెబుతున్నాయి. ఇక 2017లో ఆగస్టు వరకు రాష్ట్రవ్యాప్తంగా పాము కాటుకు గురై దాదాపు 4 వేల మంది మృతి చెందినట్లు అనధికారిక లెక్కలు చెబుతున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణ

పోలీసుల భారీ బందోబస్తు మధ్య కొనసాగిన ప్రజాభిప్రాయ సేకరణ

భువనగిరి, ఆగస్టు 22 ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టుపై యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్మిస్తున్న గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్ల ప్రజాభిప్రాయ సేకరణ మండలంలోని రాయగిరి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, బిజెపి, కాంగ్రెస్ నాయకులు ముంపు భాధితులకు అండగా నిలిస్తు భూమికి భూమి, ఇల్లుకు ఇల్లు ఇస్తు ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే బస్వాపురం రిజర్వాయరు 0.8 నుండి ఏకంగా 11టీఎంసీల నీటి నిలువ ప్రాజెక్టులను ప్రతిపాదన చేయడం వలన 7గ్రామాలు ముంపుకు గురౌతు వేలాది ఎకరాలు నీట మునుగుతున్నాయని కొందరు అడ్డుకునే ప్రయత్నం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇది కేవలం పర్యావరణంపై ప్రజాభిప్రాయ సేకరనయే తప్ప నష్టపరిహారం కోసం కాదని తదుపరి ముంపు ప్రాంతాలలోని గ్రామాల్లో స్థానికంగా రాజకీయపార్టీల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమక్షంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తామని అన్నారు. అందరి అభిప్రాయాలను, సలహాలను క్రోడికరించి కేంద్రప్రభుత్వానికి పర్యావరణ మండలికి పంపిస్తామన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు నాయకులు మాట్లాడుతూ 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, యాదాద్రి నిర్మాణ దశలో భాధితుల వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఇంత వరకు నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు.

భారీ బందోబస్తు: ప్రజాభిప్రాయ సేకరణ సంధర్బంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఏసిపి సాదు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంచెలవారిగా పోలీసు బలగాలను మోహరించారు. అందరిని పరిశీలించి లోపలికి పంపించారు. బిజెపి ఆధ్వర్యంలో ధర్నానిర్వహించగా పోలీసుల సహాయంతో వారిని తొలగించారు. గంధమల్ల నుండి ఒక్కడు కూడ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనకపోవడం సర్వత్ర చర్చనీయ అంశం అయింది.

పాత జరిమానాలు రద్దుచేయండి: తెలంగాణ కాటన్ మిల్లర్స్ అసోసియేషన్



మంగళవారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న తెలంగాణ కాటన్ మిల్లర్స్, ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రవీందర్‌రెడ్డి

హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 22, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పత్తి మిల్లులకు గత ప్రభుత్వ హయాంలో విధించిన జరిమానాలు వెంటనే రద్దు చేయాలని తెలంగాణ కాటన్ మిల్లర్స్, ట్రేడర్స్ వెలే ్ఫర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు మంగళవారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో నిర్దేశించిన విద్యుత్ వాడకానికి ఎక్కువగా వినియోగించిన పత్తి మిల్లులపై భారీ జరిమానాలు విధించారని తెలిపారు. కానీ పరిశ్రమల యజమానులతో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ జరిమానాలను వెంటనే రద్దు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ అధికారులు నేటికీ ఆ జరిమానాలు చెల్లించాలంటూ పత్తి మిల్లుల యాజమాన్యాలపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పత్తి మిల్లుల్లో ఇప్పటికే 30శాతం మిల్లులు అనేక సమస్యలతో మూత పడ్డాయని తెలిపారు. కానీ ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు అనుకూలంగా ఉన్నందున తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలలో పత్తి సాగుబడి పెరిగే అవకాశం ఉందని ఇదే జరిగితే రైతులకు లాభం చేకూరుతుందన్నారు. కానీ ఆ పత్తిని మార్కెట్ చేసేందుకు మిల్లర్‌లు, ట్రేడర్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దేశంలోని పలు రాష్ట్రాలు పత్తి మిల్లులకు అనేక రాయితీలు సబ్సిడీలు కల్పిస్తున్నాయని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పత్తి రైతుల సంక్షేమం కోసం పాటు పడుతుందని ఈ క్రమంలో పత్తి పరిశ్రమను మరింత ప్రోత్సహించేందుకు మిల్లర్స్ సమస్యలపై కూడా దృష్టిసారించాలని ఆయన ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు. ముఖ్యంగా కోట్ల రూపాయల్లో ఉన్న విద్యుత్ జరిమానాలను పత్తి మిల్లుల యజమానులు చెల్లించలేకపోతున్నారని ఈ క్రమంలో అనేక మిల్లులు మూతపడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం పత్తి మిల్లుల పట్ల సానుకూలంగా ఉన్నప్పటికీ గతంలోని జరిమానాలు చెలి ంచాలంటూ సంబందిత అధికారులు ఒత్తిడి తేవడం వల్ల ఏం చేయాలో తోచని పరిస్థితుల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఈ అంశంపై దృష్టిపెట్టి మిల్లులకు సబ్సిడీ ఇవ్వడంతో పాటు పాత జరిమానాలను రద్దుచేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కక్కిరాల రమేష్, ఉపాధ్యక్షులు జీ.శ్రీనివాసరావు, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్.శ్రీనివాస్, బి.బాస్కర్, కోశాదికారి నందకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

కెటిఆర్ ట్విట్టర్‌పై దాసోజు బహిరంగలేఖ

హైదరాబాద్, ఆగస్టు 22 ప్రభాతవార్త: రాష్ట్ర పురపాలక, ఐటిశాఖ మంత్రి కెటిఆర్ టిట్టర్ పోస్టింగ్‌పై టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ బహిరంగలేఖ రాసారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా తన ఫామ్ హౌజ్‌లో పని చేసుకుంటున్నాడని లీడర్ అంటే అధికారదర్పం కాదు ఇతరులను ప్రభావితం చేసేలా ఉండాలంటూ ట్విట్టర్‌లో పోస్టు పెట్టడాన్ని తప్పుపడుతూ అది సిఎంగా ఉన్న నాటి ఫోటో కాదని చెబుతూనే తనపై సామాజిక మాద్యమాల ద్వారా చేస్తున్న దాడిపై తీవ్రంగా స్పందిచారు. డిజిటల్ జీతగాళ్లతో, భజన బృందాలతో పక్కదారి పట్టిస్తున్నారని నిజంగా సత్తా ఉంటే సామాజిక మాద్యమాలను వదిలి ప్రజా క్షేత్రంలో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సిఎంకు అవార్డు ప్రకటించింది ఐసిఎఫ్ఎ అనేది ప్రైవేటు సంస్థ కాదా పలు ప్రశ్నలు సందించారు.



బంగ్లాకు ఆసీస్ ఆదిలోనే షాక్

భద్రతా కారణాల దృష్ట్యా వార్మప్ మ్యాచ్‌ను రద్దు చేసిన ఆస్ట్రేలియా

ఫతుల్లా: పదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ఆరంభంలోనే ఆతిథ్య బంగ్లాదేశ్‌కు గట్టి షాకిచ్చింది. ఫతుల్లా వేదికగా బంగ్లాదేశ్‌తో మంగళవారం నుంచి ప్రారంభం కావాల్సి న రెండు రోజుల వార్మప్ మ్యాచ్‌ని రద్దు చేసుకున్నట్లు ఆస్ట్రేలియా ప్రకటించింది. గత కొన్ని రోజులుగా బంగ్లాదేశ్‌లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం కూడా ఎడతెరిపిలేకుండా వర్షం కారణంగా ఫతుల్లా మైదానం చిత్తడిగా మారింది. ఈ క్రమంలో వార్మప్ మ్యాచ్ కోసం మరో స్టేడియాన్ని సిద్ధం చేస్తామని చివరి నిమిషంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చెప్పినా భద్రతా కారణాల దృష్ట్యా ఆసీస్ జట్టు నిరాకరించింది. మ్యాచ్‌ని నిర్వహించాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసింది. కానీ వర్షం వారి ఆశల్ని వమ్ము చేసింది. ఢాకాలో ఆసీస్ జట్టు కోసం అన్ని సౌకర్యాలు కల్పించారు. కుండపోత వర్షం కారణంగా దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసి చాలా బాధేసింది. అని ఆసీస్ కోచ్ డారెన్ లీమన్ వెల్లడించారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బంగ్లాదేశ్‌లో ఇప్పటివరకు 115మంది మృతి చెందినట్లు బంగ్లాదేశ్ డిజాస్టర్ ఏజెన్సీ అధికారిక ప్రకటన చేసింది. 2006నుంచి భద్రత కారణాలతో ఆస్ట్రేలియా జట్టు బంగ్లాదేశ్‌లో పర్యటించలేదు. నిజానికి ఈ రెండు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ అక్టోబర్ 2015లో జరగాల్సి ఉంది. అప్పట్లో ఉగ్రదాడి నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా బంగ్లా పర్యటనకు ఆస్ట్రేలియా జట్టు రాలేదు. అయితే బంగ్లాదేశ్ క్రికెట్‌బోర్డు విజ్ఞప్తి మేరకు క్రికెట్ ఆస్ట్రేలియా మళ్లీ తిరిగిఇప్పుడు షెడ్యూల్ ప్రకటించింది. ఇరుజట్ల మధ్య ఆగస్టు 27నుంచి రెండు టెస్టుల సిరీస్ ఆరంభంకానుంది.

కోహ్లీ-స్మిత్ సేనల మధ్య పోరు ఆసక్తికరం: మైకేల్ హస్సీ



సిడ్నీ: భారత్-ఆసీస్ మధ్య మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తుంటారు. ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య మాటల యుద్ధం, బౌన్సర్ల దాడి మధ్య టెస్టు-వన్డే ఏదైనా ఆసక్తిగానే సాగుతోంది. త్వరలో స్మిత్ నాయక త్వంలోని ఆసీస్ జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈపర్యటనలో కంగారుల జాట్టు ఆతిథ్య ఇండియాతో ఐదు వన్డేలు, మూడు టీ20లు ఆడనుంది. ఈ నేపథ్యంలో మాజీ ఆస్ట్రేలియా ఆటగాడు మైకేల్ హస్సీ మాట్లాడుతూ మైదానంలో దూకుడు స్వభావం ఉన్న ఇద్దరి ఆటగాళ్ల మధ్య పోరు ఇది. ఈ పోరు రెండు జట్ల మధ్య కాదు. ఇద్దరు ప్రతిభావంతలైన ఆటగాళ్ల మధ్య. కోహ్లీ-స్మిత్ జట్ల మధ్య మ్యాచ్ అంటేనే అందరికీ ఆసక్తే. ఈ ఇద్దరూ తమ జట్ల విజయం కోసం శ్రమిస్తారు. ఎంతో పోటీతత్వం కలవారు అని హస్సీ తెలిపాడు. ఈ ఏడాది ఆరంభంలో టెస్టు సిరీస్ కోసం ఆసీస్ జట్టు భారత్‌లో పర్యటించింది. నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ అభిమానులకు ఎంతో మజానిచ్చింది. త్వరలో జరగనున్న వన్డే, టీ20 సిరీస్‌లు అంతకన్నా ఎక్కువ మజానిస్తాయని హస్సీ అన్నాడు. జట్టులో ఆటగాళ్ల ప్రదర్శనకన్నా స్మిత్-కోహ్లీ పైనే అందరి దృష్టిఉంటుంది. ఇద్దరూ నాయకత్వబాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో వీరి మధ్యపోరు ఆసక్తికరంగా సాగనుండటంలో ఎలాంటి అనుమానంలేదని హస్సీ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. గతంలోఏ భారతజట్టు సాధించని విజయాలను తన నాయకత్వంలో సాధించాలని కోహ్లీ భావిస్తున్నాడు. విజయాల కోసం కోహ్లీ ఎంతో ఆకలితో ఉన్నాడు. అతనిలో దూకుడు స్వభావం ఆస్ట్రేలియన్లను తలపిస్తోందని హస్సీ తెలిపాడు.

పాక్ క్రికెట్‌కి మళ్లీ మంచి రోజులొచ్చాయ్: వసీం అక్రమ్



ఇస్లామాబాద్: పాకిస్తాన్ క్రికెట్‌కి మళ్లీ మంచి రోజులొస్తున్నాయని ఆ దేశ మాజీ ఫాస్ట్ బౌలర్ వసీం అక్రమ్ అభిప్రాయపడ్డారు. దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత పాక్ గడ్డపై శ్రీలంక జట్టు టీ20 సిరీస్ ఆడేందుకు అంగీకరించడంతో అక్రమ్ స్పందించాడు. ఈ ఏడాది నవంబర్‌లోపు శ్రీలంకతో పాటు వెస్టిండీస్ జట్టు కూడా పాక్‌తో మ్యాచ్‌లు ఆడేందుకు సమ్మతించింది. 2009లో శ్రీలంక క్రికెటర్లు ప్రయాణిస్తున్న బస్సుపై టెర్రరిస్టులు తుపాకులతో దాడికి దిగిన విషయం తెలిసిందే. అప్పట్లో ఆరుగురు పాకిస్తాన్ పోలీసులతో పాటు కొంతమంది లంక క్రికెటర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం ఏ అగ్రశ్రేణి క్రికెట్ జట్టు పాక్‌లో పర్యటించేందుకు సాహసించలేదు. నేను పాకిస్తాన్ ఉజ్వల క్రికెట్‌ను చూస్తూ పెరిగాను. ఈ తరం వాళ్లకి మళ్లీ ఆ అదృష్టం లభిస్తోందని అక్రమ్ ఉద్వేగంగా సోషల్ మీడియాలో రాసుకొచ్చాడు. ఇంగ్లాండ్‌లో ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో భారత్‌ను ఓడించి పాకిస్తాన్ తొలిసారి విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ తర్వాత ఒక్క భారత్ మినహా అన్ని దేశాలు పాక్‌లో పర్యటించేందుకు ఆసక్తి చూపుతున్నాయని పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ నజాం సేతి వెల్లడించారు.

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో

సింధుకు అలవోక విజయం



గ్లాస్గో (స్కాట్లాండ్): ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత అగ్రశ్రేణి షట్లర్ పి.వి సింధు శుభారంభం చేసింది. రెండో రౌండ్‌లో కొరియాకు చెందిన క్రీడాకారిణి కిమ్ హ్యోమిన్‌ను 21-16, 21-14తో వరుస గేముల్లో ఓడిం చింది. ప్రత్యర్థి అన్‌సీడెడ్ కావడంతో సింధు అనాయాసంగా విజయం సాధించింది. తొలి గేమ్ ప్రారంభంలో వరుసగా ఎనిమిది పాయింట్లతో ప్రత్యర్థిని కోలుకోని వ్వకుండా చేసింది. చక్కని స్మాష్‌లు, నెట్‌గేమ్‌తో అలరించింది. రెండో గేమ్‌లోనూ అలాగే ఆడింది. పురుషుల సింగిల్స్‌లో బి.సాయిప్రణీత్ విజయం సాధించాడు. 21-18, 21-17 తేడాతో హాంకాంగ్ క్రీడాకారుడు వీ నాన్‌పై గెలుపొందాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో సుమీత్ రెడ్డి, అశ్విని పొన్నప్పల జోడి ఓటమి పాలైంది. చైనా ద్వయం వాంగ్ యిలియు,హాంగ్ డాంగ్ సింగ్‌ల చేతిలో 21-17, 18-21, 21-5తేడాతో ఓటమి పాలైంది.

2017 క్రీడా పురస్కారాలను ప్రకటించిన కేంద్రం

దేవేంద్ర, సర్దార్‌లకు రాజీవ్ ఖేల్‌రత్నాలు

ఆగస్టు 29న రాష్ట్రపతి భవన్‌లో అవార్డుల అందజేత

క్రిమినల్ కేసుతో పురస్కారం కోల్పోయిన సత్యనారాయణ

17మందికి అర్జున, ముగ్గురికి ధ్యాన్‌చంద్, ఏడుగురికి ద్రోణాచార్య అవార్డులు

ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: క్రీడా రంగంలో అద్భుత ప్రదర్శన కనబర్చే క్రీడాకారులకు ఏటా ఇచ్చే రాజీవ్ ఖేల్‌రత్న, అర్జున అవార్డులను కేంద్రప్రభుత్వం ప్రకటించింది. 2017 సంవత్సరానికి గాను కేంద్ర ప్రభుత్వం జాతీయ క్రీడల అవా ర్డులను దేశ అత్యున్నత క్రీడా పురస్కారం రాజీవ్ ఖేల్‌రత్న ఇద్దరికి, అర్జున పురస్కారాలను 17మందికి, ఉత్తమ శిక్షకు లకు ఇచ్చే ద్రోణాచార్యఅవార్డులను ఏడుగురికి ప్రకటించింది. వీటితో పాటు ధ్యాన్‌చంద్ అవార్డులను కూడా ప్రకటించింది. హాకీ క్రీడాకారుడు మాజీ కెప్టెన్ సర్ధార్ సింగ్, పారా అథ్లెట్ దేవేంద్ర జజారియా రాజీవ్ ఖేల్‌రత్న అవార్డు దక్కిన వారిలో ఉన్నారు. రియో పారా ఒలింపిక్‌సలో జావెలిన్ త్రోయర్ దేవేంద్ర జజారియా రెండుస్వర్ణాలు గెలుపొందిసత్తాచాటాడు. దీంతో రాజీవ్ ఖేల్‌రత్న అవార్డుల సిఫారసులో దేవేంద్రకు తొలి ప్రాధాన్యత దక్కించుకున్నాడు. అయితే 25ఏళ్లచరిత్ర ఉన్న ఖేల్‌రత్న అవార్డును ఓ పారాలింపియన్ అందుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. 2003-04లో భారత జూనియర్ టీమ్‌లో స్థానం సంపాదించిన సర్ధార్, అనతి కాలంలోనే సీనియర్ జట్టుకు ఎంపికయ్యాడు. పిన్నవయసులో హాకీ ఇండియా కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. దశాబ్ధకాలనికిపైగా భారత హాకీకి సేవలందిస్తున్న మాజీ కెప్టెన్ సర్ధార్‌సింగ్‌కు కూడా ఖేల్‌రత్న దక్కింది.

17మందికి అర్జున అవార్డులు: అర్జున అవార్డు దక్కిన వారిలో తెలుగు క్రీడాకారులు వి.జ్యోతి సురేఖ (విలువిద్య), సాకేత్ మైనేని (టెన్నిస్)లతోపాటు క్రికెటర్లు టెస్టుల్లో విశేషంగా రాణిస్తున్న ఛటేశ్వర్ పుజారా, ఇంగ్లాండ్‌లో ముగిసిన మహిళా ప్రపంచకప్‌లో మెరుపు ఇన్నింగ్స్‌తో వెలుగులోకి వచ్చిన హర్మన్ ప్రీత్ కౌర్ (మహిళా క్రికెట్), టేబుల్ టెన్నిస్ క్రీడాకారుడు అమల్ రాజస్, పారా అథ్లెల్ మరియప్పన్, కుష్బీర్ కౌర్ (అథ్లెటిక్స్), ఆరోకియా రాజీవ్ (అథ్లెటిక్స్), ప్రశాంతి సింగ్ (బాస్కెట్‌బాల్), దేవేంద్రసింగ్ (బాక్సింగ్), ఓయినమ్ బెంబెం దేవి (ఫుట్‌బాల్0, ఎస్ఎస్‌పి చౌరాసియా (గోల్ఫ్), ఎస్‌వి సునీల్ (హాకీ), జస్వీర్ సింగ్ (కబడ్డీ), పిఎన్ ప్రకాశ్ (షూటింగ్), సత్యవ్రత్ కడియన్ (కబడ్డీ),పారా అథ్లెట్ వరుణ్‌సింగ్ బాటి అర్జున అవార్డు దక్కిన వారిలో ఉన్నారు.



ముగ్గురికి ధ్యాన్‌చంద్ అవార్డులు: ముగ్గురికి ధ్యాన్‌చంద్ అవార్డులు అందిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ధ్యాన్‌చంద్ అవార్డుకు ఎంపికైన వారిలో భూపేంద్ర సింగ్ (అథ్లెటిక్స్), సయ్యద్ షాహిద్‌హకీమ్ (ఫుట్‌బాల్),సుమరాయ్ టీటీ(హాకీ)లు ఉన్నారు.

ఏడుగురికి ద్రోణాచార్య అవార్డులు: ద్రోణాచార్య అవార్డుకు ఎంపికైన వారిలో డాక్టర్ ఆర్.గాంధీ (మరణానంతరం అథ్లెటిక్స్ విభాగంలో), హీరా నంద్ కటారియా (కబడ్డీ), జిఎస్ఎస్‌వి ప్రసాద్ (బ్యాడ్మింటన్), బ్రిజ్ భూషణ్ మోహంతి (బాక్సింగ్), పిఏ.రాఫెల్ (హాకీ), సంజయ్ చక్రవర్తి (షూటింగ్), రోషన్ లాల్ (రెజ్లింగ్)లు ఉన్నారు.

ఆగస్టు 29న అవార్డుల అందజేత: క్రీడల్లో ఖేల్ రత్న, అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్ పురస్కారాలు పొందిన క్రీడాకారులకు, కోచ్‌లకు ఆగస్టు 29న రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులు అందజేస్తారు. అవార్డు గ్రహీతలకు ప్రశంసాపత్రంతో పాటు నగదు బహుమతి అందజేస్తారు. రాజీవ్ ఖేల్ రత్నాలకు రూ.7.5లక్షలు, అర్జున, ద్రోణాచార్య, ధ్యాన్‌చంద్అవార్డు గ్రహీతలకు సర్టిఫికెట్‌తో పాటు రూ.5లక్షల నగదు బహుమతిని ఇస్తారు.

పురస్కారం కోల్పోయిన సత్యనారాయణ: ఇందులో క్రీడా పురస్కారాల కమిటీ ప్రతిపాదనలకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ దాదాపు ఆమోదం తెలిపింది. దీంతో అర్జున అవార్డుకు సిఫారసు చేసిన 17మందికి ఆఅవార్డు లభించింది. అయితే ద్రోణాచార్య నామినీ నుంచి క్రిమినల్ కేసు ఎదుర్కొంటున్న పారా స్పోర్ట్స్ కోచ్ సత్యనారాయణను తప్పిం చారు. రియో పారాలింపిక్‌స ఛాంపియన్, హైజంపర్ మరి యప్పన్ తంగవేలు కోచ్ అయిన సత్యనారాయణ (కర్ణాటక) క్రిమినల్ పరువు నష్టం కేసు విచారణను ఎదుర్కొంటున్నారు. దీంతో అతని పేరును తొలుత నామినేట్ చేసిన తర్వాత తొలగించారు. అతనిపై ఒక క్రిమినల్ కేసు పెండింగ్‌లో ఉండటంతో ప్రస్తుతం సత్యనారాయణ పేరుని ఆ జాబితా నుంచి తొలగిస్తున్నామని కేంద్ర క్రీడల మంత్రి విజయ్ గోయల్ అన్నారు.

ద్రోణాచార్య అవార్డుల జాబితా నుంచి తనపేరును తొలగించడం అన్యాయమని కోచ్ సత్య నారాయణ ఆవేదన చెందాడు. ద్రోణాచార్య జాబితా నుంచి నా పేరు తొలగించడం అన్యాయం. గిట్టని వాళ్లు ఇలా తప్పుడు ఆరోపణలు చేశారు. నా పేరు తీసేయడం బాధ కలిగిస్తోంది అని అన్నాడు. సత్యనారాయణ పేరు తొలగించడంతో ఏడు గురికి మాత్రమే ద్రోణాచార్య దక్కింది.

గోల్ఫ్‌లో చరిత్ర సృష్టించిన 10ఏళ్ల బుడతడు

1266 రోజులుగా ఓటమెరుగని ఆర్యమాన్ సింగ్

న్యూఢిల్లీ: 1266 రోజులుగా ఓటమి అన్నదే లేకుండా వరుస విజయాలతో దూసుకపోతున్నాడు 10 ఏళ్ల గోల్ఫర్ ఆర్యమాన్ సింగ్. వరుసగా టోర్నీలు గెలుస్తూ జైత్రయాత్ర సాగిస్తున్నాడు. ఆ కుర్రాడి ఆటను చూసి పెద్దోళ్లంతా ముక్కున వేలేసు కుంటున్నారు. ఔరా..అని విస్మయం చెందుతున్నారు. ఇండియన్స్ గోల్ఫ్ యూనియన్ వెస్ట్ జోన్‌లో ఈ ఏడాది వరుసగా ఐదు ఈవెంట్లు గెలిచాడు. దీంతో జూనియర్స్ విభాగంలో జోనల్, నేషనల్ స్థాయిల్లో తన రికార్డుల్ని తానే అధిగమించాడు. జోనల్ స్థాఇలో గత నాలుగేళ్లుగా ఆర్యమాన్‌కు ఓటమన్నదే లేదు. తద్వారా తన విజయపరంపర రికార్డు 1266 రోజులుగా సాగుతోంది. భారత జూనియర్ గోల్ఫ్ చరిత్రలో ఇదో అద్భుతమైన రికార్డు. దీనికి సంబందించిన వివరాలను ఆర్యమాన్ సింగ్ తన ఫేస్‌బుల్ ఖాతాలో అభిమానులతో పంచుకున్నాడు. ఈ ఏడాది తాను పాల్గొన్న మొట్టమొదటి కెన్స్‌విల్లే గోల్ఫ్ కోర్స్ (అహ్మదాబాద్) ఈవెంట్‌తో ప్రారంభమైన విజయ పరంపర ఆ తర్వాత పూనా క్లబ్ గోల్ఫ్ కోర్స్, ఆక్స్‌ఫర్డ్ గోల్ఫ్ అండ్ కంట్రీక్లబ్ (పూణె), గైక్వాడ్ బరోడా గోల్ఫ్ కోర్స్ (వడోదర), గుల్ మొహర్ గ్రీన్ గోల్ఫ్ కోర్స్ (అహ్మదాబాద్) వరకు సాగింది. ఇలా వరుసగా నాలుగు సార్లు గుల్ మొహర్ గ్రీన్ గోల్ఫ్ కోర్స్‌ని సొంతం చేసుకుని చరిత్ర సృష్టించాడు. అంతేకాదు తాను పాల్గొన్న ప్రతి ఈవెంట్‌లో గెలవడమే తన ప్రత్యేకతని ఆర్యమాన్ చెప్పుకొచ్చాడు.



పసిడి కోసం శిల్పిని చెక్కుతున్న నర్సింగ్



న్యూఢిల్లీ: తాను కన్న కలను తన భార్య సాధిస్తే చూడాలని తపిస్తున్నాడు రెజ్లర్ నర్సింగ్ యాదవ్. రియో ఒలింపిక్స్‌కు ఎంపికై నాటకీయ పరిణామాల మధ్య కుస్తీ పోటీకి కొన్ని గంటల ముందు నాలుగేళ్ల నిషేధానికి గురయ్యాడు అతడు. ఒలింపిక్స్‌లో దేశానికి పతకం తేలేకపోయినా ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తన భార్య శిల్పి పసిడి కైవసం చేసుకోవాలని ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నాడు. పారిస్‌లో జరుగుతున్న ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో శిల్లి షెరాన్ 63 కిలోల విభాగంలో పోటీ పడుతోంది. నిషేదం తర్వాత కుంగిపోయిన నర్సింగ్‌ను ఈ ఏడాది మార్చిలో శిల్పి పెళ్లి చేసు కుంది. ఆత్మస్థైర్యం కోలో ్వకుండా కాపాడింది. తిరిగి రెజ్లింగ్ మ్యాట్‌పైకి మెంటార్‌గా తీసుకొచ్చింది. అతడు అద్భుతమైన కుస్తీవీరుడు కావడంతో శాయ్ కూడా అభ్యంతరం చెప్పలేదు. అతడు నేర్పే మెలుకువలతో శిల్పి మరింత మెరుగవుతుందని ఆశిస్తోంది. నర్సింగ్ అనుక్షణం ఆమెతోనే ఉంటూ ఆమెను ఆటను మెరుగులు దిద్దుతున్నాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో శిల్పి పసిడి తేగలదని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. శిల్లి మంచి కుస్తీనారి. 2012 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఐదో స్థానంలో నిలిచింది. 2016 దక్షిణాసియా క్రీడల్లో స్వర్ణం గెలిచింది. భారత్‌లో తన విభాగంలో తనే అత్యుత్తమం. ప్యారిస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కచ్చితంగా పతకం తెస్తుంది. కొన్ని నెలలుగా మేం కష్టపడుతున్నాం. ఆమె దృష్టి మళ్లించొద్దనే పా ్యరిస్‌కు వెళ్లడం లేదు. అని నర్సింగ్ యాదవ్ అన్నాడు. తన వెన్నంటే ఉంటూ తనపై కుట్ర చేసేవారు ఉంటారని హెచ్చరిస్తున్నాడు.

పూణెపై గుజరాత్ విజయం

లక్నో: ప్రోకబడ్డీ ఐదో సీజన్‌లో భాగంగా మంగళవారం గుజరాత్ పర్యాయనిజియెంట్స్-పునేరి పల్టాన్ జట్ల మధ్య జరిగిన పోరులో గుజరాత్ జట్టు, పూణేపై 35-21 తేడాతో విజయం సాధించింది. గుజరాత్ జట్టులో ఫజెల్ అట్రాచలి అత్యధికంగా 9పాయింట్లు సాధించగా, పూణె జట్టులో దీపక్ హూడా 5పాయంట్లు సాధించాడు. గుజరాత్ జట్టు 13 రైడ్ పాయింట్లు, 17 టాకిల్ పాయింట్లు, 4 ఆల్‌అవుట్ పాయింట్లు, ఒక అదనపు పాయింట్లు సాధించగా, పూణె జట్టు 11 రైడ్ పాయింట్లు, 10 టాకిల్ పాయింట్లు సాధించింది. మ్యాచ్ తొలి అర్ధభాగంలో గుజరాత్ 16 పాయింట్లు, మలి అర్ధభాగంలో 19 పాయింట్లు సాధించగా, పూణె జట్టు తొలి అర్ధభాగంలో 7 పాయింట్లు, మలి అర్ధభాగంలో 14 పాయింట్లు సాధించడతో 14పాయింట్ల తేడాతో గుజరాత్ విజయం సాధించింది.

అరుదైన ఘనతకు చేరువలో కోహ్లీ

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీ మరో అరుదైన ఘనతకు చేరువయ్యాడు. గురువారం భారత్-శ్రీలంక మధ్య జరగబోయే రెండో వన్డేలో కోహ్లీ ఈ ఘనతను సాధించే అవకాశం ఉంది. ఇంతకీ అదేంటంటే, ఒక క్యాలెండర్ ఇయర్‌లో వన్డేల్లో అత్యధిక పరుగులు సాధించడం. ఇప్పటివరకు కోహ్లీ ఈ క్యాలెండర్ ఇయర్‌లో 179 (14వన్డేలు) పరుగులు సాధించి మూడో స్థానంలో ఉన్నాడు. దక్షిణాఫ్రికా ఆటగాడు డుప్లిసెస్ (16వన్డేల్లో) పరుగులతో అగ్రస్థానంలో ఉండగా...ఇంగ్లాండ్ సారథి రూట్ 785 (14వన్డేల్లో) రెండో స్థానంలో ఉన్నాడు. డుప్లిసెక్ కంటే 45, రూట్ ఖంటే 16 పరుగుల వెనుకంజలోనే కోహ్లీ ఉన్నాడు. లంక ఆటగాళ్లపై తొలి వన్డేలో విరుచుకపడిన కోహ్లీ రెండో వన్డేలోనూ అదే ప్రదర్శణ పునరావృతం చేస్తే డుప్లిసెస్, రూట్ రికార్డులు బద్ధలవ్వడం ఖాయం. దీంతో వన్డేల్లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక పరుగులు సాధించిన ఆటగాడిగా కోహ్లీ నిలుస్తాడు. ఆ తర్వాత కూడా కోహ్లీ రికార్డు బద్దలవ్వడానికి అవకాశమే లేనట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే భారత్-శ్రీలంక మధ్య మిగతా వన్డేలు జరగాల్సి ఉంది. ఆ తర్వాత డిసెంబర్ చివరి నాటికి ఆస్ట్రేలియా, శ్రీలంకతో సుమారు 11 వన్డేలు ఆడాల్సి ఉంది. సెప్టెంబర్‌లో ఇంగ్లాండ్-వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ జరగనుంది. క్యాలెండర్ ఇయర్ ముగిసే నాటికి కోహ్లీ తన ఫామ్‌ని కొనసాగిస్తే వెయ్యి పరుగులు దాటే అవకాశం ఉంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.